

సింగూరు ప్రాజెక్టు గేట్ల ద్వారా కిందికి వస్తున్న నీరు

ఘనపూర్‌కు నీరు విడుదల

సింగూరు ప్రాజెక్టు నుంచి జిల్లాలోని ఘనపూర్ ఆనకట్టకు నీటిని విడుదల చేశారు. ఈ మేరకు యాసంగి సాగుకు 0.35 టీఎంసీలను వదిలారు. గురువారం ఉదయం ప్రాజెక్టుకు చెందిన 6, 7 క్రస్ట్‌గేట్లను 1.5 మీటర్లు పైకి ఎత్తారు. దీంతో వాటి ద్వారా 13,372 క్యూసెక్కులు, జలవిద్యుత్తు కేంద్రం ద్వారా 1,265 క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్టు డిప్యూటీ ఈఈ బాలగణేష్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తొలివిడతగా యాసంగి పంటల సాగుకు నీరు విడుదల చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

– న్యూస్‌టుడే, పుల్కల్

ఈనాడు మెదక్

శుక్రవారం 5 జనవరి 2018 | 16 పేజీలు

భవితకు భంగం..!

బాల్యం బక్క చిక్కుతోంది.. అనారోగ్యంలో బందీ అవుతోంది. ఆడుతూపాడుతూ గడపాల్సిన చిన్నారులు వ్యాధులను దరి చేర్చుకుంటున్నారు. మారుతున్న జీవనశైలితో విద్యార్థుల భవిష్యత్తు రోగాలమయంగా మారే పరిస్థితి జిల్లాలో కనిపిస్తోంది. కంటిచూపు లోపం, పంటి నొప్పులు, గుండె జబ్బులు, రక్తహీనత ఇలా ఒక్కోటిగా వారి దరి చేరుతున్నాయి. భావిభారత పౌరులుగా ఎదగాల్సిన తరుణంలో లేని సమస్యలు దిగాలు పరుస్తున్నాయి. సమతుల ఆహారం తీసుకోకపోవడం, పేదరికం ప్రధాన శాపాలుగా మారుతున్నాయని వైద్యవర్గాలు చెబుతున్నాయి.

- చిరుప్రాయం.. అనారోగ్యమయం
- విద్యార్థుల్లో కనిపిస్తున్న రుగ్మతలు
- వైద్యపరీక్షలతో వెలుగుచూస్తున్న వైనం

న్యూస్‌టుడే, పెద్దశంకరంపేట

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు ప్రయోజనం చేకూరేలా 2015 నుంచి ఆర్‌బీఎస్‌కే (రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం) వైద్య ఆరోగ్య శాఖ అమలు చేస్తోంది. అంతకుముందు జవహర్ బాల ఆరోగ్య రక్ష అనే కార్యక్రమం ద్వారా ఆయా మండలాల్లో స్థానిక వైద్యాధికారుల పర్యవేక్షణలో ఒకటి నుంచి పదోతరగతి విద్యార్థులకు వైద్యపరీక్షలు చేసి.. చికిత్సలు అందించేవారు. తరువాత ఆర్‌బీఎస్‌కే కింద ప్రత్యేకంగా వైద్యులను నియమించి.. పాఠశాలలకు వెళ్లి పరీక్షల్ని చేసేలా శిబిరాలను నిర్వహిస్తున్నారు. పాఠశాల స్థాయిలో ఐదేళ్ల విద్యార్థి నుంచి కళాశాల స్థాయి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అంచనా వేస్తున్నారు. ఇలా మెదక్ జిల్లాలో ఆరు వైద్య బృందాలను ఏర్పాటు చేశారు. ప్రత్యేక వాహనాల్లో నిత్యం విద్యార్థులను పరీక్షిస్తూ ఆరోగ్యపరంగా అవసరమైన సూచనల్ని అందిస్తున్నారు.

ఒక్కో బృందంలో ఇద్దరు వైద్యులతోపాటు, ఫార్మాసిస్ట్, ఇద్దరు ఏఎన్‌ఎంలు సేవలు చేస్తున్నారు. నిర్ణీత సమయాల్లో వీరు అంగన్‌వాడీ కేంద్రాలు సహా పాఠశాలస్థాయి విద్యార్థులందరీ క్రమం తప్పకుండా పరీక్షిస్తున్నారు. వ్యాధి తీవ్రత ఆధారంగా తదుపరి పరీక్షలకు పెద్దాసుపత్రికి తరలించి అవసరమైన చికిత్సలు అందించే తోడ్పాటు అందిస్తున్నారు.

పౌష్టికాహారం అందకపోవడంతో...

ఎదిగే వయస్సులో దరి చేరితున్న ఈ సమస్యల్ని దూరం చేయాల్సిన అవసరం ఉందని వైద్యవర్గాలు పేర్కొంటున్నాయి. ముందస్తు అవగాహన లేకపోవడం, పౌష్టికాహారం సక్రమంగా

...మిగతా 7లో



తిర్మలాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులను పరీక్షిస్తున్న వైద్యులు

68 వేల మందికి..

జిల్లాలో 2016-17 విద్యా సంవత్సరంలో మొత్తం 68,177 మందిని పరీక్షించారు. ఇందులో 3,877 మంది పలు వ్యాధులతో బాధపడుతున్నట్లు గుర్తించారు. వారిలో కంటి సమస్యలతో బాధపడేవారు 469 మంది, దంత 835, చర్మ 330, రక్తహీనత 107, చెవుడు 79, బలహీనులు 182 గ్రహణమొర్రి వంటి పలు సమస్యలు ఉన్న వారు 1875 మందిగా తేల్చారు.

ప్రస్తుతం 39 వేలు..

2017-18 సంవత్సరం డిసెంబరు చివరి నాటికి చిన్నారుల్లో అనారోగ్య సమస్యల్ని గుర్తించారు. 39,146 మందికి వైద్య పరీక్షలు జరిపారు. కంటి సమస్యలు ఉన్నవారు 310 మంది, దంత 545, చర్మ 280, రక్తహీనత 197, చెవుడు 47, గ్రహణమొర్రి, విటమిన్- ఏ లోపం, ఫిట్స్ వంటి సమస్యలు ఉన్నవారు 599 మందిని గుర్తించారు.

వ్యాధులను అరికట్టేలా తగిన చర్యలు: వెంకటేశ్వరరావు జిల్లా వైద్యాధికారి

వ్యాధులను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఆర్‌బీఎస్‌కే ద్వారా ఎప్పటికప్పుడు సమస్యల్ని గుర్తించి జాగ్రత్తలు తీసుకుంటున్నాం. మెరుగైన చికిత్సలు అందించడంతోపాటు ఉపాధ్యాయుల సహకారంతో పాఠశాల స్థాయిలోనూ అవగాహనను పెంపొందించేలా చర్యలు చేపట్టాం.

అంతకంతకూ అడుగంటి..!

- గణనీయంగా తగ్గిన భూగర్భ జలమట్టాలు
- తూప్రాన్‌లో 27.41 మీటర్ల లోతుకు..
- జిల్లాలో ప్రమాదఘంటికలు

న్యూస్‌టుడే, మెదక్, చేగుంట

జిల్లాలో భూగర్భజల మట్టాలు అంతకంతకూ పడిపోతుండటం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. పొదుపుచర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో సాగు, తాగునీటికీ తీవ్ర ఇబ్బందులు తలెత్తే పరిస్థితి కనిపిస్తోంది. గడిచిన వర్షాకాలంలో జిల్లాలో తీవ్ర వర్షాభావం నెలకొనడం ప్రస్తుత పరిస్థితికి కారణమైంది. చాలా మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదు కాకపోగా పలు మండలాల్లో లోటు నెలకొంది. పర్యవసానంగా ఆయా వనరుల్లో నీరు చేరకపోగా భూగర్భజలాలు వృద్ధి చెందలేదు. ఇదే తరుణంలో ప్రభుత్వం గతేడాది జులై నుంచి వ్యవసాయ అవసరాలకు 24 గంటల విద్యుత్తు సరఫరా చేస్తుండటంతో బోర్లు నిరంతరాయంగా నడిచాయి. ఫలితంగా భూగర్భజలాలు మరింత తగ్గిపోయాయి.

పలు మండలాల్లో...

గత నవంబరులో జిల్లాలో భూగర్భ జలమట్టం సరాసరి 13.95 మీటర్లు ఉండగా డిసెంబరు నెలాఖరుకు 14.78 మీటర్లకు చేరింది. 2016, డిసెంబరుతో పోల్చిచూస్తే -2.33 మీటర్ల లోతుకు పడిపోవటం గమనార్హం. జిల్లాలోని తూప్రాన్ మండలంలో ఇప్పటికే ప్రమాదఘంటికలు మోగుతున్నాయి. ఈ మండలంలో డిసెంబరులో 27.41 మీటర్లకు నీటిపట్టం పడిపోయింది. నవంబరు లో 24.41 మీటర్లు ఉండగా నెల వ్యవధిలో -2.47 లోతుకు దిగజారిందంటే పరిస్థితి తీవ్రత ఎలా ఉందో అవగతం అవుతుంది. తూప్రాన్ తర్వాత కొల్చారం మండలంలో పరిస్థితి దారుణంగా ఉంది. అక్కడ 24.76 మీటర్లలో ఉండగా, మనోహారాబాద్ 23.76, శివ్వంపేట

...మిగతా 7లో



చేగుంట మండలం గొల్లపల్లిలో వ్యవసాయబోరు నుంచి అరకొరగా వస్తున్న నీరు



నువ్వా నేనా..!

వివిధ క్రీడాంశాల్లో ఎంపిక పోటీలు రసవత్తరంగా సాగాయి. గురువారం సిద్దిపేటలో అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో ఎంపిక ప్రక్రియ జరిగింది. పెద్దసంఖ్యలో తరలివచ్చిన బాలబాలికలు ఆయా పోటీల్లో తలపడి సత్తా చాటారు. వివరాలు 16లో..

‘సాగు’ అప్పులు తీర్చలేక.. రైతు బలవన్మరణం 2

ప్రతిభకు ఉపకారం.. సేకరణకు సహకారం 3

'సాగు' అప్పులు తీర్చలేక.. రైతు బలవన్మరణం

వెల్దుర్తి: భూమిని నమ్ముకున్నాడు.. సాగు చేసి పంటలు పండించి కుటుంబాన్ని పోషిద్దామనుకున్నాడు.. ఆ భూమి నుంచే పంటకు నీరందలేదు.. సాగునీటి కోసం భూగర్భ జలాలు వెలికితీత కోసం అప్పులు చేశాడు.. అప్పులు తీర్చడానికి తాను నమ్ముకున్న భూమినే అమ్మేశాడు. అయినా ఆశ చావక మళ్లీ అప్పు చేసి ఉన్న కొద్ది భూమిలోనైనా పంట సాగు చేసుకుందామని మళ్లీ బోర్లు తవ్వించాడు చుక్కనీరు పడలేదు. దీంతో ధైర్యం కోల్పోయాడు, అప్పులు తీర్చడానికి తనకున్న కొద్దిపాటి పొలాన్ని సైతం అమ్మాల్సి వస్తుందేమోనని దిగులు చెందాడు. . తన చిన్నారి పిల్లల అమాయకత్వాన్ని, బాలింత అయిన భార్య పరిస్థితిని గమనించక చివరకు బలవన్మరణానికి పాల్పడి తనువు చాలించాడు. ఈ హృదయవిదారకర ఘటన బుధవారం రాత్రి వెల్దుర్తి మండల పరిధిలోని కొప్పులపల్లిలో చోటుచేసుకుంది.

వివరాలు ఇలా.. కొప్పులపల్లి గ్రామానికి చెందిన పాంబండ రాములు అలియాస్ పరశురాములు (33)కు రెండెకరాల వ్యవసాయ భూమి ఉంది. దాన్ని వర్షాకాలంలో మాత్రమే సాగు చేసుకుంటూ ఇతర సమయాల్లో కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. తన పొలంలో బోర్లు తవ్వించి వాటి ద్వారా పంటలు పండించాలని భావించిన రాములు రెండేళ్ల క్రితం అప్పులు చేసి ఒక దాని తర్వాత మరొకటిగా నాలుగు వరకు బోర్లు తవ్వించాడు. అయినా చుక్కనీరు పడలేదు. దీంతో చేసేదేమీ అప్పులు తీర్చడానికి రాములు తనకున్న ఒక ఎకరాన్ని విక్రయించాడు.



ఇటీవల తవ్వించిన బోరు ఇదే..



రోదిస్తున్న తల్లి, భార్యాపిల్లలు

నెల కిందట..

నెల రోజుల క్రితం మళ్లీ తన అదృష్టాన్ని పరీక్షించాలనుకున్నాడు. కొద్దిగానైనా భూగర్భజలాలు రాకపోతాయా అని ఆశగా అప్పు చేసి మళ్లీ రెండు బోర్లు తవ్వించాడు. ఫలితం మాత్రం దక్కలేదు. దీంతో రాములు దిగాలు చెందాడు. అప్పులు ఎలా తీర్చాలో అని మదనపడ్డాడు. ఉన్న ఎకరం భూమి కూడా విక్రయించాల్సి వస్తుందని ఆవేదనకు గురయ్యాడు. చివరికి బుధవారం రాత్రి ఇంట్లో కుటుంబ సభ్యులు అందరూ నిద్రపోగానే రాములు తన ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అర్ధరాత్రి భార్య రజిత లేచి చూడగా విగతజీవిగా రాములు కనిపించడంతో ఒక్కసారిగా భోరుమంది. మృతుడికి ఇద్దరు భార్యలు. మొదటి భార్య భాగ్యమ్మ రెండేళ్ల క్రితం మృతి చెందగా ఏడాది క్రితం రజితను పెళ్లి చేసుకున్నాడు. మొదటి భార్య పిల్లలు సౌమ్య (7), అఖిల్(5)లు ఉండగా రజిత ఇటీవలే కూతురు గౌతమి (23 రోజులు) జన్మనిచ్చింది. గురువారం వెల్దుర్తి ఠాణాలో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి మృతదేహాన్ని పంచనామా కోసం మెదక్‌లోని జిల్లా ఆసుపత్రికి తరలించామని స్థానిక ఎస్ఐ కిషన్‌నాయక్ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.



రాములు మృతదేహం

టీడబ్ల్యూటీఎఫ్ కాలమానిని ఆవిష్కరణ



ఆవిష్కరిస్తున్న డిఈవో, తదితరులు

మెదక్ అర్బన్, న్యూస్‌టుడే: తెలంగాణ మహిళా ఉపాధ్యాయ సమాఖ్య 2018 మెదక్ జిల్లా కాలమానిని గురువారం విద్యాధికారి విజయ కుమారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగ జిల్లా అధ్యక్షురాలు విజయనిర్మల మాట్లాడుతూ... భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రి బాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాయత్రి, కోశాధికారి బేబి సరోజ, కార్యదర్శులు విశ్వరూప, సుకన్య, తదితరులు ఉన్నారు.

గుడుంబా నిర్మూలనలో ఉత్తమ పనితీరు

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: గుడుంబాను పూర్తిగా నిర్మూలించినందుకు గాను జిల్లాకు చెందిన ఇద్దరు ఆబ్కారీ సిబ్బంది అవార్డులు అందుకున్నారు. గుడుంబా నిర్మూలనకు కృషి చేసినందుకు రాష్ట్రంలో వందమందిని ఎంపిక చేశారు. అందులో మెదక్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎస్సై విశ్వనాథ్, టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్ రవికుమార్‌లకు అవార్డులు లభించాయి. గురువారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో వారు ఆబ్కారీ శాఖ సంచాలకులు అకున్ సబర్వాల్ నుంచి అవార్డుతో పాటు ప్రశంసాపత్రాలు అందుకున్నారు.



ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎస్సై విశ్వనాథ్

ఒంటరితనం భరించలేక వివాహిత ఆత్మహత్య

బెజ్జంకి: బేగంపేట గ్రామానికి చెందిన అన్నాజి సువర్ణ(40) అనే వివాహిత ఒంటరితనం భరించలేక గురువారం కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై అభిలాష్ తెలిపిన వివరాల ప్రకారం సువర్ణకు సుమారు 20 సంవత్సరాల క్రితమే భర్తతో విడాకులయ్యాయి. అప్పటి నుంచి ఇంట్లో ఒంటరిగా ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ జీవించింది. ఆమెకు తల్లిదండ్రులు లేరు. ఒంటరితనాన్ని భారంగా భావించి జీవితంపై విరక్తితో గురువారం ఉదయం తన ఇంట్లో ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంది. స్థానికులు గమనించేలోపు మృతిచెందింది. గ్రామస్థులు విరాళాలు సేకరించి అంత్యక్రియలు పూర్తి చేశారు. సమీప బంధువైన తిరుపతి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

అదుపు తప్పిన లారీ

రామంచ(చిన్నకోడూరు): అతి వేగంగా ప్రయాణిస్తున్న లారీ అదుపు తప్పిన ఘటనలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. చిన్నకోడూరు మండలం రామంచ శివారులో గురువారం మధ్యాహ్నం ఈ సంఘటన జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా చేసే లారీ సిద్దిపేట నుంచి జక్కాపూర్ వైపునకు వెళుతుంది. ఈ క్రమంలోనే వేగంగా ప్రయాణిస్తున్న లారీ రామంచ శివారు వంతెన వద్దకు రాగానే అదుపు తప్పింది. డ్రైవర్‌తో పాటు పలువురు హమాలీలకు గాయాలయ్యాయి.

2016లో దొంగతనం.. ఛేదించిన పోలీసులు

'మల్లన్న' భక్తుడిగా వచ్చి.. దోచుకున్న నిందితుడి అరెస్టు



నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ, సీఐ, ఎస్సై తదితరులు

చేర్యాల, న్యూస్‌టుడే: దాదాపు 13 నెలల క్రితం కొమురవెల్లి మండలంలో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. కొమురవెల్లి మల్లన్న దర్శనానికి వచ్చిన వ్యక్తి.. తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనానికి పాల్పడినట్టు పోలీసులు తెలిపారు. గురువారం అరెస్టు చేసిన నిందితుడి వివరాలను చేర్యాల పోలీస్ స్టేషన్‌లో వెల్లడించారు. సమావేశంలో ఏసీపీ మహేందర్ మాట్లాడుతూ 2016 నవంబరు 3న కొమురవెల్లి మండలం గౌరాయపల్లిలో దొడ్ల సిద్ధయ్య ఇంట్లో చోరీ జరిగిందన్నారు. పోలీసుల ప్రత్యేక బృందం పలు ఆధారాలతో నిందితుని కోసం గాలింపు చేపట్టారు. గురువారం గౌరాయపల్లి నుంచి రాజీవ్‌రహదారి వైపు వెళ్తుండగా అనుమానాస్పదంగా తారసపడిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించారు. ఆ వ్యక్తి మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన సాయికిరణ్‌గా తేలింది. ఆయనను పట్టుకొని విచారించగా గౌరాయపల్లిలో చోరీ చేసినట్లు చెప్పాడు. కొమురవెల్లి మల్లన్న దర్శనానికి వచ్చి తిరిగి ఇంటికి వెళ్తూ, తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం చేసినట్లు చెప్పాడన్నారు. ఆయన వద్దనున్న సుమారు 7 తులాల బంగారు ఆభరణాలు, 35 తులాల వెండి పట్టీలను స్వాధీనం చేసుకొని కోర్టుకు రిమాండు చేసినట్లు ఏసీపీ చెప్పారు. చరవాణి సాంకేతికత ఆధారంగా కేసును ఛేదించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చేర్యాల సీఐ చంద్రశేఖర్, కొమురవెల్లి ఎస్సై సతీశ్, కానిస్టేబుళ్లు శ్రవణ్, సంతోష్‌లను అభినందించారు.

ట్రాక్టర్ బోల్తాపడి చోదకుడి దుర్మరణం



మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

మానేపల్లి, వెల్దుర్తి: ప్రమాదవశాత్తుగా ట్రాక్టరు బోల్తాపడటంతో వాహనాన్ని నడిపిస్తున్న చోదకుడు మృతిచెందిన ఘటన వెల్దుర్తి మండలంలోని మానేపల్లిలో గురువారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానిక హెడ్‌కానిస్టేబుల్ సూర్యానాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. మానేపల్లి గ్రామానికి చెందిన వెంకటయ్యకు స్థానిక ఊర చెరువు పరిసరాల్లో పొలం ఉంది. తన పొలంలో ఉన్న పెద్ద గుంతను చదును చేస్తే సాగు విస్తీర్ణం పెరుగుతుందని ఆశించిన వెంకటయ్య ట్రాక్టరుతో స్వయంగా చదును పనులు చేపట్టాడు. గుంత వద్ద ఉన్న గడ్డను చదును చేయడానికి వాహనాన్ని గడ్డపైకి తీసుకెళ్లగా అదుపుతప్పి గుంతలో పడిపోయింది. ఈ ఘటనలో వాహనాన్ని నడిపిస్తున్న వెంకటయ్య దానికిందే పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు భార్యలు సుగుణ, స్వరూపలు, ముగ్గురు పిల్లలు గణేష్ (11), ఐశ్వర్య (9), దుర్గపతి(7)లు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్‌లోని జిల్లా ఆసుపత్రికి తరలించామని హెడ్‌కానిస్టేబుల్ వివరించారు.

అక్రమార్కులను వెంటనే అరెస్టు చేయాలి

వెల్దుర్తి: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కారెగాంమార్తాండ్ గ్రామంలో గ్రామ రెవెన్యూ సహాయకుడు సాయిలును ట్రాక్టర్‌తో ఢీకొట్టి హత్య చేసిన ఇసుక అక్రమ రవాణాదారులను వెంటనే అరెస్టు చేయాలని వీఆర్ఏల సంఘం మెదక్ జిల్లా అధ్యక్షుడు తిక్కల పోచయ్య డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం వెల్దుర్తిలో జరిగిన సమావేశంలో పోచయ్య మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా అక్రమార్కులు తమ అక్రమాలను యథేచ్ఛగా పాల్పడుతున్నారన్నారు. అడ్డుకున్న వారిపై దాడులు చేస్తున్నారని, చివరికి హత్యలు చేస్తున్నారని వాపోయారు. వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే శాంతి భద్రతలు సవ్యంగా ఉండవన్నారు. కామారెడ్డి జిల్లాలో వీఆర్ఏను హత్య చేసిన ఇసుక అక్రమ రవాణాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఘటనకు నిరసనగా శుక్రవారం నుంచి మెదక్ జిల్లావ్యాప్తంగా మండల కార్యాలయాల వద్ద వీఆర్ఏలు ధర్నాలు చేయాలని పిలుపునిచ్చారు. అయినా ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని స్పష్టంచేశారు.

తాగి వాహనం నడిపిన నలుగురికి జైలు

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడిపిన నలుగురికి సంచార న్యాయస్థానం న్యాయమూర్తి అన్నపూర్ణశ్రీ జైలు శిక్ష విధించినట్లు పట్టణ ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు. మెదక్ పట్టణానికి చెందిన క్రాంతి కిరణ్‌కు రూ.వెయ్యి జరిమానా, నాలుగు రోజుల జైలు, కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం పర్మల్లకు చెందిన చాకలి రవికి రూ.వెయ్యి జరిమానా మూడు రోజులు జైలు, మెదక్ మండలం మల్కాపూర్ తండాకు చెందిన ధరావత్ పంతులు, హవేలి ఘనపూర్ మండలం రాజ్‌పేట తండాకు చెందిన బానోత్ పుల్యాలకు రూ.వెయ్యి జరిమానా, ఒక రోజు జైలు శిక్ష విధించారని ఎస్సై పేర్కొన్నారు.

వంతుల వారీ హాజరుపై ఫిర్యాదు

సలాబత్‌పూర్ (కౌడిపల్లి): తమ తండాలో పని చేస్తున్న ఉపాధ్యాయులు వంతులవారీగా హాజరవుతున్నారని, పాఠాలు సైతం సరిగా బోధించడం లేదని గ్రామస్థులు కౌడిపల్లి ఎంఈవోకు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా.. కౌడిపల్లి మండలం సలాబత్‌పూర్ గ్రామ పంచాయతీ పీర్ల తండా పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వర్తిస్తున్నారు. సర్పంచి మంజుల, ఎంపీటీసీ సభ్యురాలు తులసి, పాఠశాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ సికిందర్, అశోక్‌గౌడ్, శంకర్‌నాయక్, మాన్‌సింగ్‌లు పాఠశాలను గురువారం సందర్శించారు. అప్పటికే పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయుల్లో ఒకరు అజయ్‌కుమార్ మాత్రమే విధుల్లో ఉన్నారు. హెచ్ఎం సైతం గైర్హాజరయ్యారు. కొత్త సంవత్సరం ప్రారంభమై నాలుగు రోజులైనా హాజరు రిజిస్టర్ సైతం నిర్వహించకపోవడానికి గుర్తించారు. దీనికి తోడు ఉపాధ్యాయులు వంతుల వారీగా పాఠశాలకు వస్తున్నట్లు తెలుసుకున్నారు. దీంతో ఈ విషయమై చర్యలు తీసుకోవాలని కోరుతూ సర్పంచితో సహా అందరూ కౌడిపల్లిలోని మండల వనరుల కేంద్రానికి తరలివచ్చి మండల విద్యాధికారి చంద్రశేఖర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఎంఈవోను వివరణ కోరగా గ్రామస్థుల ఫిర్యాదు మేరకు పాఠశాలకు వెళ్లి విచారించి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు.

తప్పిన ప్రమాదం



ధ్వంసమైన బస్సు

మనోహరాబాద్, న్యూస్‌టుడే: ముందు వెళ్తున్న లారీని, ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో నలుగురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మనోహరాబాద్ మండల పరిధి కూచారం శివారులో జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం ఈ సంఘటన జరిగింది. ప్రత్యక్ష సాక్షుల వివరాల ప్రకారం.. ఆదిలాబాద్‌కు డిపోకు చెందిన మెట్రో డీలక్స్ బస్సు 37 మంది ప్రయాణికులతో హైదరాబాద్ నుంచి వెళ్తూ.. కూచారం సమీపంలో ముందున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ముందు కూర్చున్న నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. వారికి ప్రథమచికిత్స అనంతరం ప్రయాణికులంతా మరో బస్సులో బయల్దేరి వెళ్లారు.

ప్రతిభకు ఉపకారం.. సేకరణకు సహకారం

చిన్నారులకు ఊతమిస్తున్న తపాల శాఖ ● ఈనెల 7న రెండు జిల్లాల్లో పరీక్ష

న్యూస్‌టుడే- సిద్దిపేట అర్బన్

'తోకలేని పిట్ట'.. ఈమాట వినగానే ఠక్కున గుర్తొచ్చేది తపాలశాఖనే.! మారుతున్న కాలంతోపాటు తపాల సేవల్లోనూ విస్తృత మార్పులకు శ్రీకారం చుడుతున్న ఈ శాఖ ఇటీవల చిన్నారుల ప్రతిభకు తగిన తోడ్పాటునిచ్చేందుకు సిద్ధమవుతోంది. కేంద్రప్రభుత్వం ప్రత్యేకంగా పాఠశాలస్థాయి విద్యార్థులను ప్రోత్సహించేందుకుగాను ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. 'దీన్‌దయాళ్ స్పర్శ్ యోజన' పథకంలో భాగంగా తపాల బిళ్లల్ని సేకరించే హాబీ ఉన్న విద్యార్థులకు ప్రతినెల విద్యాప్రగతికి ఊతమిచ్చేలా ఉపకారవేతనాన్ని అందించనుంది. ఇందుకోసం ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 7వ తేదీన అర్హత పరీక్ష నిర్వహించనుంది. దేశవ్యాప్తంగా ఈ పథకం అమలులో భాగంగా 1,160 మందిని ఎంపిక చేస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక్కో తరగతి నుంచి 40 మందిని మాత్రమే ఎంపిక చేయనున్నారు. ప్రతి నెల రూ.500 చొప్పున ఏడాది పాటు ఈ ఆర్థిక సహకారాన్ని అందించనున్నారు.



సిద్దిపేటలో తపాల కార్యాలయం

162 మంది దరఖాస్తు..

సిద్దిపేట, మెదక్ జిల్లాలో తపాల బిళ్లల సేకరణలో రాణిస్తున్న ఆరు నుంచి తొమ్మిదో తరగతి చదివే విద్యార్థులు 162మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ పథకంపై ముందస్తుగా సరైన ప్రచారం లేకపోవడంతో అనుకున్న స్థాయిలో విద్యార్థుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు అందలేదు. మెదక్ జిల్లాలో 154 మంది చిన్నారులు అర్జీలు పెట్టుకోగా.. సిద్దిపేట జిల్లాలో కేవలం 8మంది మాత్రమే ఈ పరీక్ష గురించి తెలుసుకుని ఆసక్తిని చూపించారు. ప్రధానంగా సిద్దిపేట జిల్లాలో తపాలశాఖ ఆధ్వర్యంలో సరిగ్గా ప్రచారం చేయకపోవడం పాఠశాల స్థాయిగా విద్యార్థులకు ఈ తరహా పథకమున్నట్లు తెలియజెప్పకపోవడం వల్ల ఆశించిన సాయిలో స్పందన రాలేదు. గతనెల 29వ తేదీనాటికే గడువు ముగిసింది. దీంతో అప్పటిలోగా దరఖాస్తు పెట్టుకున్న వారే పరీక్షకు అర్హత సాధించారు. సిద్దిపేట జిల్లాలోని 8 మందితో పాటు మెదక్ జిల్లాలోని 154 మంది చిన్నారులకు ఈనెల7వ తేదీన అర్హత పరీక్షను మెదక్‌లో నిర్వహించనున్నారు. ఇందులో ఉత్తీర్ణులైన వారిని 1:4 నిష్పత్తి ప్రకారం రెండో విడతకు ఎంపిక చేస్తారు. రెండో దశలో 16 తపాల బిళ్లల సేకరణతోపాటు తపాలశాఖ ఇచ్చిన ఓ ప్రాజెక్టును తయారు చేసి వారికి సమర్పించాల్సి ఉంటుంది. దీంతో పాటు పాఠశాలలో విద్యార్థి ప్రతిభ తీరును కూడా పరిగణనలోకి తీసుకుని రెండు జిల్లాల నుంచి విజేతల్ని ఎంపిక చేస్తారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 7 వేల మంది ఈ పరీక్షను రాయబోతున్నట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు.

ప్రచార లోపం వల్లే..

రెండు జిల్లాల్లో 6-9వ తరగతి చదివే ప్రభుత్వ, ప్రైవేటు బడుల విద్యార్థులు సుమారుగా లక్షమంది వరకుంటారు. ఇందులో తపాల బిళ్లల సేకరణ అభిరుచి ఉన్నవారు 5శాతం మందిగా ఉన్నట్లు భావించినా 5వేల మంది వరకు ఈ ప్రతిభా పోటీ దిశగా ఆసక్తిని చూపించే వీలుంది. పక్కాగా ప్రచారం సాగించి ఉంటే కనీసం వెయ్యిమంది అర్హులు ఉండేవారని సంబంధితశాఖ అధికారులే చెబుతున్నారు. ఈ పరీక్ష కోసం ఉత్సాహాన్ని చూపించిన విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి ఫిలాటెలి డిపాజిట్‌గా రూ.200తో ఓ ఖాతాను తీశారు. దీనిద్వారా పరీక్ష రాసిన విద్యార్థులకు రూ.150 విలువ గల తపాలబిళ్లల్ని అందిస్తారు. కొత్తనమూనాలతోపాటు ఇతర ఆసక్తికరమైన తపాల బిళ్లల్ని పిల్లలకు ఇస్తారు. మెదక్ జిల్లాలో తపాలశాఖ సిబ్బంది కొన్ని పాఠశాలల్లో ప్రచారం చేయడం వల్ల అక్కడ ఎక్కువ మంది దరఖాస్తు చేసుకోగలిగారు. సిద్దిపేట జిల్లాలో ప్రోత్సాహం కొరవడటంతో అవకాశానికి దూరమయ్యారు.


మక్కరాజుపేట తపాలా కార్యాలయం వద్ద పింఛన్ల కోసం లబ్ధిదారుల పడిగాపులు

సిగ్నల్ రాక.. పింఛన్లు అందక

రెండు, మూడు నెలలుగా ఇదే పరిస్థితి

రోజూ వెనుదిరుగుతున్న వృద్ధులు, వికలాంగులు

న్యూస్‌టుడే, చేగుంట

నెల నెలా వచ్చే రూ. వెయ్యి పింఛనుకు లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కోసారి సిగ్నల్ రాక, మరోసారి సిగ్నల్ వచ్చినా డబ్బులు లేక లబ్ధిదారులకు పింఛను డబ్బు అందడం లేదు. ఈ పరిస్థితి చేగుంట మండలం మక్కరాజుపేటలో నెలకొంది. చాలా మందికి మూడు నెలలుగా పింఛను డబ్బులు రావటం లేదు. దీంతో వారు ప్రతి రోజూ తపాలా కార్యాలయం వద్దకు వచ్చి నిరాశతో వెనుదిరుగుతున్నారు. చేగుంట మండలం మక్కరాజుపేట, కర్నాల్‌పల్లితో పాటు సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లికి చెందిన వారికి మక్కరాజుపేట తపాలా కార్యాలయంలో పింఛను డబ్బు ఇస్తుంటారు. ఇక్కడ ఈ-పోస్ యంత్రానికి సిగ్నల్ అందక పోవటంతో పింఛను డబ్బు ఇవ్వడం లేదు. ఎప్పుడైనా సిగ్నల్ వస్తే నగదు నిల్వ లేదని తిప్పి పంపుతున్నారు. చాలా మందికి రెండు, మూడు నెలలుగా పింఛను డబ్బులు ఇవ్వటం లేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం చాలా మంది తపాలా కార్యాలయానికి రాగా పోస్టుమాస్టర్ మధ్యాహ్నం 12 గంటలు అయినా రాలేదు. దీంతో చాలా మంది వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, బీడీ కార్మికులు వెనుదిరిగి వెళ్లిపోయారు. బుధవారం సిగ్నల్ రాగా కొందరికి మాత్రమే పింఛన్లు ఇచ్చి తర్వాత నగదు అయిపోయిందని పంపించారని వృద్ధులు తెలిపారు.

శాలసిద్ధిలో జిల్లా ప్రథమస్థానంలో నిలవాలి

డీఈఓ విజయకుమారి

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: 'శాలసిద్ధిలో వెనకంజ' శీర్షికన బుధవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి జిల్లా విద్యాధికారిణి విజయకుమారి స్పందించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో ఆమె జిల్లాలోని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ శాలసిద్ధిలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వివరాలు నమోదు చేయడంలో జాప్యం తగదని అన్నారు. ఆన్‌లైన్‌లో వివరాల నమోదును వేగిరం చేసి, జిల్లాను ప్రథమస్థానంలో నిలపాలని సూచించారు. దీంతో పాటు ఎఫ్‌ఏ-1, ఎఫ్‌ఏ-2, ఎఫ్‌ఏ-3, ఎస్‌ఏ-1 వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్వీఎం సెక్టోరియల్ అధికారి నాగేశ్వర్ నాయక్, నోడల్ అధికారి మధుమోహన్, డీసీఈబీ కార్యదర్శి శోభ పాల్గొన్నారు.

ఈనాడు కథనానికి స్పందన

'త్రీఆర్స్' అమలు బాగు: పరిశీలకులు

సిద్దిపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభ్యసనాభివృద్ధి కార్యక్రమం 3ఆర్స్ అమలుతీరు పరిశీలించడానికి రాష్ట్ర స్థాయి బృందాలు సిద్దిపేటలో 3, 4వ తేదీల్లో పర్యటించాయి. లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బృందం ప్రతినిధులు గురువారం జిల్లాలోని సిద్దిపేట, చిన్నకోడూరు, బెజ్జంకి, మద్దూరు, దుబ్బాక, మిరుదొడ్డి, తొగుట మండలాల్లో పర్యటించారు. తర్వాత సిద్దిపేటలోని ఇందిరానగర్ ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమ అమలు తీరు బాగుందని బృందం ప్రతినిధులు కితాబిచ్చారు. జిల్లాలో దీని అమలుతీరును సెక్టోరియల్ అధికారి రమేశ్ వివరించారు. కార్యక్రమంలో డీసీఈబీ కార్యదర్శి భగవంతయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సెక్టోరియల్ అధికారి రమేశ్

సృజనాత్మకత పెంపొందించాలి

చిట్కుల్, చిలప్‌చెడ్: విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రాథమికోభ్యాసన రాష్ట్ర అధికారి కిషన్ సింగ్ పేర్కొన్నారు. గురువారం చిలప్‌చెడ్ మండలం చిట్కుల్ గ్రామంలో ఉన్న కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని ప్రాథమికోభ్యాసన రాష్ట్ర బృందం సందర్శించింది. ఈ సందర్భంగా కిషన్ సింగ్ మాట్లాడుతూ.. పాఠశాలలో గతేడాది నిర్వహించిన ప్రాథమికోభ్యాసన కార్యక్రమంలో విద్యార్థులకు బోధించిన పలు అంశాల సంబంధిత విషయాలతో పాటు సమగ్రంగా నిర్వహించిన కార్యక్రమాల వివరాలను పరిశీలించామని తెలిపారు. గణితం, సామాన్యశాస్త్రం, ఆంగ్లంలలో పలు ప్రశ్నలు అడిగి సమధానాలు రాబట్టామని చెప్పారు. పాఠశాల ప్రత్యేకాధికారి రమాదేవి, సీఆర్పీలు రాజశేఖర్, శంకర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఉద్యోగ శిక్షణకు అవకాశం

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాల భర్తీకి నిర్వహించే పోటీ పరీక్షలు రాసే దివ్యాంగ నిరుద్యోగ అభ్యర్థులకు ప్రభుత్వం ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా సంక్షేమాధికారి జ్యోతి పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. 18-54 మధ్య వయసు కలిగిన, వార్షిక ఆదాయం రూ.2 లక్షలకు మించని వారు సంబంధిత అర్హత పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన వారికి మూడునెలల శిక్షణ, అధ్యయన సామగ్రికి రూ.15 వేలు చెల్లించనున్నట్లు తెలిపారు. ఆసక్తి, అర్హత కలవారు ఈనెల 20 లోపు దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. **www.tvcc.telangana.gov.in** లేదా **www.wdsc.telangana.gov.in** వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులు నేరుగా లేదా పోస్టు ద్వారా ఈనెల 20వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు కలెక్టరేట్‌లోని జిల్లా స్త్రీ శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

హెలెన్ కెల్లర్‌కు నివాళులు


నివాళులు అర్పిస్తున్న బాధ్యులు

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: హెలెన్ కెల్లర్ 209వ జయంత్యుత్సవాలను గురువారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌పీఆర్‌డీ జిల్లా గౌరవ అధ్యక్షులు బస్వరాజ్, జిల్లా కార్యదర్శి కవిత హెలెన్ కెల్లర్ పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యజీవితంలో ఎన్నో సమస్యలు ఎదురైనా నిరాశ చెందకుండా ఆత్మవిశ్వాసంతో ఆవరోధాలను అధిగమిస్తు లక్ష్యాలను సాధించిన ధీర వనిత హెలెన్ కెల్లర్ అని కొనియాడారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని జిల్లాలో దివ్యాంగుల హక్కులకు ఉద్యమిస్తామని చెప్పారు. కార్యక్రమంలో బాధ్యులు చంద్రం, విజయ, ఎల్లమ్మ, సాయిలు, యాదమ్మ, సంగీత, బాలయ్య, నర్సమ్మ, రాజు పాల్గొన్నారు.

టోల్‌గేట్ వద్ద ఆందోళన 8న

తూప్రాన్: జిల్లాలోని 44వ జాతీయ రహదారిపై నాగులపల్లి, మాసాయిపేట చౌరస్తాల వద్ద మంజూరైన వంతెన పనులు ఈనెల 7వ తేదీ లోపు ప్రారంభించాలని తూప్రాన్ ఎంపీపీ గుమ్మడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. లేకుంటే 8వ తేదీన ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని చెప్పారు. గురువారం ఆయన తూప్రాన్, వెల్దుర్తి మండల ప్రజాప్రతినిధులు, తెరాస నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. జాతీయ రహదారిపై ప్రమాదకరంగా మారిన నాగులపల్లి చౌరస్తా, మాసాయిపేట, జప్తిశివనూర్ ప్రాంతాల్లో వంతెన నిర్మాణాలకు ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేయించారన్నారు. అయితే జీఎమ్మార్ సంస్థ నిర్వాహకులు నిర్మాణ పనులు చేపట్టడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జాతీయ రహదారుల సంస్థ అధికారులు స్పందించకుంటే జిల్లాలో ప్రధాన రహదారులపై ఉన్న ప్రజలతో కలిసి ఆందోళనలు చేస్తామని చెప్పారు. తూప్రాన్, మాసాయిపేట, ఇస్లాంపూర్ నాగులపల్లి సర్పంచిలు శివమ్మ, మధుసూదన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, శ్రీశైలం మాట్లాడుతూ.. నాగులపల్లి, మాసాయిపేట చౌరస్తాల వద్ద వంతెనలు లేకపోవడంతో ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. 7వ తేదీ లోపు ఆయా ప్రాంతాల్లో పనులు చేపట్టకపోతే టోల్ రుసుముల వసూళ్లను అడ్డుకుంటామని చెప్పారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు అశోక్, దుర్గాస్వామి, భిక్షపతిగౌడ్, తెరాస నాయకులు ఆంజనేయులు, చంద్రం పాల్గొన్నారు.

నాచగిరి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం

వర్గల్, న్యూస్‌టుడే: నాచారంగుట్ట లక్ష్మినరసింహ్మస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినవట్టు ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు కొట్టాల యాదగిరి తెలిపారు. గురువారం ఆలయ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. మార్చి 7 నుంచి 18 వరకు జరగనున్న బ్రహ్మోత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై సమావేశంలో చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, ఉత్సవాల ప్రచారం, క్షేత్రంలో అలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, నీటి సౌకర్యం తదితర అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. అలాగే 2018-19 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను సమావేశంలో ఆమోదించారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి అనుబంధ బడ్జెట్‌ను కూడా ఆమోదించారు.

మెదక్

గంగాయిపల్లిలో ముగిసిన ఉర్సు ఉత్సవాలు

గంగాయిపల్లి, శివ్వంపేట, న్యూస్‌టుడే: మండలంలోని గంగాయిపల్లిలో ఫాజిల్ నగర్ అప్పగారి దర్గాలో 36వ వార్షికోత్సవాలు (ఉర్సు) గురువారం ముగిశాయి. ప్రతి ఏటా మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఉత్సవాల్లో భాగంగా ఖురాన్ పఠనం, ఖవ్వాలీ, అన్నదానం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. సిద్దిపేట పీఠాధిపతి హకీం షరీఫ్, సిద్దిపేట ఫాజిల్ అప్పగారి ఆశ్రమం భక్తులు, వట్టిపల్లి ఖాజా ఆశ్రమం భక్తులు ఉత్సవాల్లో పాల్గొన్నారు. నిర్వాహకులు నసిరోద్దీన్, నర్సింలు, షిష్టి ఆధ్వర్యంలో ఉత్సవాలు జరిగాయి.



నీటి వృథా.. భవిష్యత్తులో వ్యథ

సమస్య: పాపన్నపేటలోని పలు వీధుల్లో ఉన్న సింగిల్ ఫేజ్ బోరు మోటార్ల నుంచి నిరంతరం నీరు వృథాగా పోతున్నాయి. విద్యుత్తు సైతం దుర్వినియోగం అవుతోంది. తగు చర్యలు చేపట్టి వనరుల వృథాను నివారించాలి. **- సాయితేజ, పాపన్నపేట**

సమాధానం: సిబ్బందికి సూచించి నీటి వృథాను నివారిస్తాం. ప్రజలు సైతం సహకరించాలి. భూగర్భ జలాలు, వనరుల సంరక్షణకు ముందుకు రావాలి.

- వేణుగోపాల్, కార్యదర్శి, పాపన్నపేట

సమస్యలపై స్పందించండి

మీ ఊరిలో తాగునీటి కాలుష్యమా...! రోడ్డుపై గుంతలా...! మురుగు కాలువలు శుభ్రం చేయడం లేదా..! అభివృద్ధి పనులు పూర్తి కాలేదా..! మీ ప్రాంతంలోని సమస్యలను 'ఈనాడు' కు వాట్సాప్ ద్వారా తెలియజేయండి. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం. సమస్యలను తెలియజేసే స్పష్టమైన ఫోటోతో పాటు మీ పేరు, ప్రాంతం వివరాలతో ఈ నెంబర్లకు వాట్సాప్ చేయండి.

వాట్సాప్ నంబర్లు

మెదక్ అర్బన్	: 9553026695
హవేలిఘనపూర్	: 9030691506
పాపన్నపేట	: 8008764002
చిన్నశంకరంపేట	: 8008573215
రామాయంపేట	: 9440231031

మురుగు కాలువలు శుభ్రం చేయించరూ..



సమస్య: గ్రామంలోని మురుగు కాలువలను శుభ్రం చేయక పోవడంతో మురుగు నిలిచి దుర్గంధం వెలువడుతోంది. సమస్య పరిష్కరించాలి

- రాజ గౌడ్, రాజ్‌పేట్

సమాధానం: పారిశుద్ధ్య సిబ్బందికి చెప్పి మురుగు కాలువలను శుభ్రం చేయిస్తాం.

- రమేష్, పంచాయతీ కార్యదర్శి, రాజ్‌పేట

నిరుపయోగంగా నీటి ట్యాంకు



సమస్య: నార్సింగ్ పంచాయతీ పరిధి నామాపూర్‌లో నిర్మించిన నీటి ట్యాంకు నిరుపయోగంగా పడి ఉంది. నీటి సరఫరా లేకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది. సమీపంలో ఉన్న బోరు మోటారు వద్ద నిరంతరం నీరు వృథాగా పోతున్నాయి. ఆ నీటితో ట్యాంకు నింపితే వినియోగంలోకి వచ్చే అవకాశం ఉంది.

- వినయ్, నామాపూర్, నార్సింగ్, పాపన్నపేట

సమాధానం: వెంటనే పరిశీలించి ట్యాంకుకు నీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటాం. సమస్యను పరిష్కరించంతో పాటు నీటి వృథాను నివారిస్తాం.

- వాణి, కార్యదర్శి, నార్సింగ్, పాపన్నపేట

వృథాను నివారించరూ..



సమస్య: గ్రామానికి తాగునీటిని సరఫరా చేసే బోరు వద్ద వాల్వ్ నుంచి నీరు వృథాగా పోతోంది. నివారించాలి **- ఆంజనేయులు, చౌట్లపల్లి**

సమాధానం: సిబ్బందికి చెప్పి తక్షణం మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరిస్తాం.

- యాదగిరి, పంచాయతీ కార్యదర్శి, చౌట్లపల్లి

నిరుపయోగంగా ఆకాశదీపం



సమస్య: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆకాశదీపం నిరుపయోగంగా పడి ఉంది. దీంతో రాత్రిపూట గ్రామంలో అంధకారం నెలకొంటోంది. దీపాలు ఏర్పాటు చేయాలి.

- శ్రీనివాస్, పాపన్నపేట

సమాధానం: పరిశీలించి దీపాలు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తాం.

- వేణుగోపాల్, కార్యదర్శి, పాపన్నపేట



ఎవరికీ పట్టని నిరంతరం వెలుగులు

సమస్య: మండల పరిధి అర్కెల పంచాయతీ తమ్మాయిపల్లి గ్రామంలో విద్యుత్తు వీధిదీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. దీంతో విలువైన వనరు వృథా అవుతుంది. తగు చర్యలు తీసుకుని వృథాను నివారించాలి. **- గణేష్, తమ్మాయిపల్లి, అర్కెల, పాపన్నపేట**

సమాధానం: సమస్యను విద్యుత్తు అధికారుల దృష్టికి తీసుకెళ్లి వీధి దీపాలు పగలు వెలగకుండా చర్యలు తీసుకుంటాం.

- వాణి, కార్యదర్శి, అర్కెల, పాపన్నపేట

24 గంటల విద్యుత్తుతో నష్టం: భాజపా



సమావేశంలో మాట్లాడుతున్న భాజపా నాయకులు

రామాయంపేట, న్యూస్‌టుడే: నిరంతర విద్యుత్తుతో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోతాయని భాజపా మండలాధ్యక్షుడు నర్సింలు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం రామాయంపేటలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. వ్యవసాయానికి 12 గంటల విద్యుత్తు సరిపోతుందన్నారు. ఇప్పటికే అడుగంటిన భూగర్భ జలాలకు 24 గంటల విద్యుత్తు సరఫరాతో మరింత నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. నియంత్రికలపై ఒత్తిడి పెరిగి అవి దెబ్బతింటాయన్నారు. 24 గంటల విద్యుత్తు సరఫరాకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి రూ.48 వేల కోట్లు నిధులు ఇచ్చిందన్నారు. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో దాదాపు 3500 గ్రామాలకు విద్యుత్తు సౌకర్యం కల్పించారన్నారు. మండల ప్రధాన కార్యదర్శి శివరాములు, ఉపాధ్యక్షులు కరుణాకర్‌రావు, మహేష్, పట్టణాధ్యక్షుడు శంకర్ గౌడ్, మైనార్టీ విభాగం మండలాధ్యక్షుడు మోబీన్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయ సంఘాల క్యాలెండర్ల ఆవిష్కరణ

రామాయంపేట, న్యూస్‌టుడే: టీపీటీఎఫ్ కాలమానిని, దైనందినిని గురువారం ఆ సంఘం నాయకులు రామాయంపేట ఎస్టీవో షాబోద్దీన్ చేతుల మీదుగా స్థానిక ఎంఈవో కార్యాలయం ఎదుట ఆవిష్కరింపజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రామచంద్రా రెడ్డి, రామాయంపేట, నిజాంపేట మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటస్వామి, రాజయ్య, రమేష్, రవీందర్, జిల్లా కౌన్సిలర్లు, మహిళా ఉపాధ్యాయులు ఉన్నారు.

- నిజాంపేట మండల ఎస్టీయూ కాలమానిని ఆ సంఘం నాయకులు గురువారం ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రణీద్ కుమార్, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వినయ్‌కుమార్, హరి ప్రసాద్, కార్యవర్గ సభ్యులు, రామాయంపేట ప్రధాన కార్యదర్శి నవీన్ రత్నాకర్‌లు ఉన్నారు.

హవేలి ఘనపూర్, న్యూస్‌టుడే: టీపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను మెదక్ ఉమ్మడి మండల విద్యాధికారి నీలకంఠం గురువారం మండల విద్యా కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్, జిల్లా కౌన్సిలర్లు పవన్, లక్ష్మీనారాయణ, మెదక్ ఉమ్మడి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కిషన్, నాగరాజు, తదితరులు ఉన్నారు.



రామాయంపేటలో కాలమాని ఆవిష్కరణ



హవేలి ఘనపూర్‌లో ఎంఈవో నీలకంఠం..

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం



మాట్లాడుతున్న పురపాలిక అధ్యక్షులు మల్లికార్జున్ గౌడ్

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయని మెదక్ పురపాలిక అధ్యక్షులు మల్లికార్జున్ గౌడ్ అన్నారు. గురువారం స్థానిక డాన్ బాస్కో పాఠశాలలో రెయిన్‌బో వారియర్ క్రీడా పోటీలను ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యతో పాటు ఆటలను ఆడించడం వల్ల విద్యార్థులు శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యంగా ఎదుగుతారని అన్నారు. క్రీడలతో పోటీతత్వం నెలకొంటుందన్నారు. మండల విద్యాధికారి నీలకంఠం మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పురపాలిక ఉపాధ్యక్షులు అశోక్, ప్రిన్సిపల్ ప్రమోద్ జాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెత్త బుట్టల పంపిణీ



బుట్టలు అందజేస్తున్న మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మధుసూదన్‌రావు

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: పట్టణంలోని 1, 9 వార్డుల్లో గురువారం ఇంటింటికి చెత్తబుట్టలు పంపిణీ చేశారు. తారకరామ నగర్‌లో జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్ అనిల్ కుమార్, 9వ వార్డులో మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మధుసూదన్‌రావు చెత్తబుట్టలు, సంచులు అందజేశారు. తడి, పొడి చెత్త సేకరణకు అందజేసిన బుట్టలు, సంచుల్లో మాత్రమే చెత్త వేయాలని వారు సూచించారు.

పేదలకు చేయూతనిద్దాం..



మానవత్వపు గోడ వద్ద దుస్తులు ఇస్తున్న సీఐ

రామాయంపేట, న్యూస్‌టుడే: మనకు పనికి రావనుకున్న వస్తువులు ఇతరులకు ఉపయోగ పడతాయని, వాటిని పారవేయకుండా ఇతరులకు అప్పగిద్దామని రామాయంపేట సీఐ వెంకట్‌రెడ్డి సూచించారు. గురువారం పట్టణ పోలీస్‌స్టేషన్ ప్రహరీ వద్ద ఇప్పటికే ఏర్పాటు చేసిన మానవత్వపు గోడపై స్నేహితుల నుంచి సేకరించిన దుస్తులను అక్కడ ఉంచి ఓ మహిళకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవత్వపు గోడ ఏర్పాటు చేసిననాటి నుంచి ఎంతో మంది పేదలకు ఇది ఉపయోగకరంగా మారిందన్నారు. ఎస్‌ఐలు నాగార్జున గౌడ్, మహేందర్ ఉన్నారు.

వసతిగృహం పనుల పరిశీలన

నర్సాపూర్: నర్సాపూర్‌లోని బీసీ బాలుర వసతిగృహంలో మరమ్మతు పనులను మండల ఏఈ స్వామిదాసు గురువారం పరిశీలించారు. రూ.2.5 లక్షలతో వసతిగృహంలో విద్యార్థుల సౌకర్యార్థం 16 శౌచాలయాల నిర్మాణం, బండలు వేయడం, తలుపులు బిగించడం, వంటగదికి రేకులు వంటి పనులు చేపడుతున్నారు. రంగులు కూడా వేస్తుండగా పలు సూచనలు చేశారు.

మెదక్

ప్రతి మండలానికి రూ.20 లక్షల నిధులు

కొల్చారం: ప్రతి మండలానికి రూ.20 లక్షల అభివృద్ధి నిధులను జడ్పీటీసీ సభ్యుల ద్వారా త్వరలో కేటా యిస్తామని జిల్లా పరిషత్తు సీఈవో రవి అన్నారు. గురు వారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి సోమ వారం నిర్వహించే ప్రజావాణి యూనిట్ పుస్తకం, ఇతర దస్త్రాలను పరిశీలించారు. లబ్ధిదారులకు ఆసరా పింఛన్ల పంపిణీపై ఎంపీడీవోను అడిగి తెలుసుకున్నారు.



ఏవీ గ్యాస్ సిలిండర్లు..!

చెట్ల కింద మధ్యాహ్న భోజనం తయారీ

● కట్టెల పొగతో విద్యార్థుల అవస్థలు ● ఇదీ పాఠశాలల్లో పరిస్థితి

న్యూస్‌టుడే, పాపన్నపేట

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయకపోవడంతో మధ్యాహ్న భోజనం తయారీకి కట్టెల పొయ్యిలే దిక్కు అవుతున్నాయి. మంట మండాలంటే కట్టెలు రాజేయడం కష్టంతో కూడుకున్న పనిగా మారింది. మండలంలో ఎనిమిది పాఠశాలలకు గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయగా చిన్నపాటి ఇబ్బందులతో వాటిని పక్కన పెట్టారు. మొత్తం 61 పాఠశాలలు ఉండగా కేవలం 19 వాటికి మాత్రమే వంట గదులు ఉన్నాయి. అందులో కొన్ని గదులు ఇరుగ్గా ఉండటంతో నిరుపయోగంగా మారాయి. అందులో వంట చేయలేక మధ్యాహ్న భోజన నిర్వాహకులు చెట్లకింద, వరండాల్లో, ఇతర భవనాలను వెతుక్కోవాల్సిన దుస్థితి నెలకొంది. వంట గది నిర్మించేశాం.. మీ తంటాలు మీరు పడండని అధికారులు చేతులు దులుపుకున్నారు. వాస్తవానికి అందులో వంట చేయడానికి వీలవుతుందా. ఉన్న కొద్ది స్థలంలో కూరగాయలు ఎక్కడ తరగాలి. నీటిని ఎక్కడ నిల్వచేసుకోవాలి. వంటపాత్రలు ఎక్కడ పెట్టుకోవాలి. వంట ఎక్కడ వండాలి. ఇరుకు గదిలో కట్టెల పొయ్యి వంట సాధ్యమయ్యే పనేనా. ఇవేవీ అధికారులకు పట్టడం లేదు. కొన్ని చోట్ల పాఠశాల వరండాల్లో కట్టెల పొయ్యిపై వంట చేస్తుండటంతో విద్యార్థులు పొగతో సతమతం అవుతున్నారు. ఒక్కోసారి గదుల నిండా పొగ చుట్టు ముడుతుండటంతో పాఠాలపై శ్రద్ధ పెట్టలేకపోతున్నారు. కళ్లమంటతో అవస్థలు పడుతున్నారు. పథకం భోజన నిర్వాహకుల పరిస్థితి మరింత దారుణంగా మారింది. పొయ్యి నుంచి వెలువడే పొగ కారణంగా వంటపై పూర్తిస్థాయిలో దృష్టి సారించలేకపోతున్నారు. విద్యార్థులు చిమిడిన అన్నం, రుచిపచీలేని కూరలు తినాల్సి వస్తోంది. సగానికి పైగా పాఠశాలల్లో నీటి వసతి ఏర్పాటు చేయలేదు. కొన్ని బడుల్లో నిర్వాహకులు ఇళ్ల వద్ద వండి తెస్తున్నారు. కట్టెల పొయ్యి నుంచి వచ్చే పొగతో క్యాన్సరు వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తున్నాయని ఇప్పటికే పలువురు నిపుణులు హెచ్చరిస్తున్నారు.


పాపన్నపేట ఉన్నత పాఠశాలలో చెట్ల కింద కట్టెల పొయ్యిపై వంట



కుర్తివాడ ఉన్నత పాఠశాలలో..

- ☛ మండలంలో మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థులు 6,591 మంది
- ☛ ప్రాథమిక పాఠశాలలు 43, వంట గది ఉన్న పాఠశాలలు 16
- ☛ ప్రాథమికోన్నత పాఠశాలలు 9 ఉండగా ఒక్క పాఠశాలకు కూడా వంట గది లేదు
- ☛ ఉన్నత పాఠశాలలు 9, వంట గది ఉన్న పాఠశాలలు 3
- ☛ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 649 మంది విద్యార్థులున్నా ఇక్కడ వంట గది నిర్మించలేదు. ప్రత్యామ్నాయం లేక భోజన నిర్వాహకులు చెట్లకింద వంట చేస్తున్నారు. వర్షాకాలంలో అయితే వారు పడే బాధ అంతా ఇంతా కాదు. కుర్తివాడ ఉన్నత పాఠశాలలో కూడా ఇదే పరిస్థితి.
- ☛ అర్కెల పంచాయతీ తమ్మాయిపల్లి, ఇత తండాల్లోని పాఠశాలలు వంట గదుల నిర్మాణానికి నోచుకోలేదు. పథకం నిర్వాహకులు ఇళ్ల వద్దే వంట చేసి పాఠశాలకు తెస్తున్నారు.
- ☛ పొడ్చన్‌పల్లి ఉన్నత పాఠశాలలో దాదాపు 350 మంది విద్యార్థులున్నా ఇక్కడ వంట గది లేకపోవడంతో వరండాలో చేస్తున్నారు. కట్టెల పొయ్యి మీద వంట చేస్తుండటంతో పొగతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

కంటి చూపు సన్నగిల్లింది

-నర్సమ్మ, కుర్తివాడ ఉన్నత పాఠశాల భోజన నిర్వాహకురాలు

రోజూ రెండు గంటల పాటు పొగలోనే గడుపుతున్నాం. కట్టెలు రాజేయడం కష్టంగా ఉంటుంది. పొగ వల్ల కళ్లు తెరవలేకపోతున్నాం. మంటలతో అల్లాడుతున్నాం. పొగతో ఇప్పుడు కంటి చూపు సన్నగిల్లింది. గత్యంతరం లేక ఈ పని చేయాల్సి వస్తోంది..


పొడ్చన్‌పల్లి ఉన్నత పాఠశాల వరండాలో ..

సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు


బాబాకు పూజలు

పాపన్నపేట, న్యూస్‌టుడే: స్థానిక సాయిబాబా మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు చేపట్టారు. ఉదయం నుంచి ఆలయ పూజారి విశ్వనాథశర్మ ఆధ్వర్యంలో పూజలు కొనసాగాయి. హారతి, క్షీరాభిషేకం నిర్వహించి బాబాకు పట్టువస్త్రాలు సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. స్థానికులతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి సాయిబాబాను దర్శించుకున్నారు. సాయంకాల హారతి అనంతరం సాయిబాబా ఉత్సవ విగ్రహానికి పల్లకి సేవ నిర్వహించారు.

బాధితులకు నిత్యావసర సరకులు అందజేత

హవేలి ఘనపూర్, న్యూస్‌టుడే: మండల పరిధి రాజ్‌పేట్ గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో ఇళ్లు కాలిపోయి నిరాశ్రయులైన ఐదు కుటుంబాలకు గురువారం లయన్స్ క్లబ్ మెదక్ మంజీరా కార్యదర్శి పిప్పిరి రవీందర్ ఆధ్వర్యంలో నిత్యావసర సరకులు, పాత్రలు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యవర్గ సభ్యులు, తదితరులు ఉన్నారు.



సరకులు ఇస్తున్న లయన్స్ క్లబ్ బాధ్యులు

చౌట్లపల్లిలో యువకుల శ్రమదానం

హవేలి ఘనపూర్, న్యూస్‌టుడే: హవేలి ఘనపూర్ పంచాయతీ పరిధి చౌట్లపల్లిలో గురువారం ముదిరాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. గ్రామ సమీపంలోని గంగమ్మ ఆలయం ముందు చెత్త చెదారాన్ని తొలగించారు. అనంతరం యువకులు అంతా కలసి సిమెంట్ బెడ్ నిర్మించారు. కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు ఆంజనేయులు, లక్ష్మణ్, నాగరాజు, గణేష్, సాయిలు తదితరులు ఉన్నారు.


సిమెంట్ బెడ్ నిర్మిస్తున్న యువకులు

వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి


మాట్లాడుతున్న ఎంపీపీ కృపావతి

చిన్నశంకరంపేట, న్యూస్‌టుడే: వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని చిన్నశంకరంపేట ఎంపీపీ కృపావతి సూచించారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక ప్రభుత్వ వైద్యురాలు శిరీష ఏర్పాటు చేసిన వైద్య అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. మండలంలోని సర్పంచులు, వైద్య సిబ్బంది, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శారద తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాల్లో వైద్య సిబ్బంది చేపట్టిన సమగ్ర ఆరోగ్య సర్వేకు ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. వైద్యురాలు శిరీష మాట్లాడుతూ వ్యాధులు దరిచేరక ముందే నివారణ చర్యలు తీసుకోవడం మంచిదన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాల, వైద్యశాల సీహెచ్‌వో మొహినొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మొలకెత్తని విత్తనం: రైతుకు నష్టం

చల్మెడ (రామాయంపేట) న్యూస్‌టుడే: రైతన్నకు అడుగడుగునా కష్టాలే.. నాసిరకం విత్తనాలతో నష్టపోతున్నా పట్టించుకునే వారు లేక ఆవేదన చెందుతున్నారు. నాసి విత్తనాలపై ప్రశ్నిస్తే మరో బస్తా విత్తనం తీసుకువెళ్లండని చేతులు దులుపుకుంటున్నారు విత్తన సంస్థ బాధ్యులు.. నిజాంపేట మండల పరిధి చల్మెడ గ్రామానికి చెందిన బురాని నారాగౌడ్ రెండెకరాల్లో పంట సాగుకు రామాయంపేట పట్టణంలోని ఓ విత్తన దుకాణంలో మొక్కజొన్న విత్తనాలను డిసెంబరు 6న కొనుగోలు చేసి నాటాడు. నెలరోజులు గడచినా విత్తనం మొలకెత్తక పోవడంతో నష్టపోయానని గుర్తించి దుకాణ యజమానిని సంప్రదించాడు. దీంతో వారు సదరు విత్తన సంస్థ ప్రతినిధులకు తెలియజేయగా వారు వచ్చి పరిశీలించి ఏమీ తేల్చలేదు. దీంతో దుకాణ యజమాని విత్తనాల స్థానంలో విత్తనాలు ఇస్తామని చెప్పి చేతులు దులుపుకున్నాడు. అంతవరకు బాగానే ఉన్నా పంట సాగుకు రైతు రూ. 15 వేలు ఖర్చు చేయగా అదికాస్తా భూమి పాలైంది. విత్తనాలు ఇస్తామని చెప్పి చేతులు దులుపుకుంటే ఆ ఖర్చులు ఎవరు ఇస్తారని బాధిత రైతు ప్రశ్నిస్తున్నాడు. ఈ విషయమై నిజాంపేట వ్యవసాయాధికారి యాదగిరిని వివరణ కోరగా క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతు విత్తన విత్తనాలను పరీక్షల నిమిత్తం ప్రయోగశాలు పంపుతామని, నాసిరకం అని తేలితే విత్తన సంస్థపై చర్యలు తీసుకుంటామన్నారు.


పొలంలో పరిశీలిస్తున్న విత్తన సంస్థ బాధ్యుడు



విద్యార్థుల బకాయిలు చెల్లించాలి: పీడీఎస్‌యూ



కలెక్టరేట్ వద్ద పీడీఎస్‌యూ నేతల నిరసన

సిద్దిపేట అర్బన్: పెండింగ్‌లో ఉన్న ఉపకారవేతనాలు, బోధన రుసుము వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ గురువారం సిద్దిపేట పాత బస్టాండు నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల ఉపకారవేతనాలు విడుదల చేయకపోవడంతో పేద విద్యార్థులు చదువులకు దూరం కావాల్సిన పరిస్థితి ఉందని పేర్కొన్నారు.

గుంత.. ప్రయాణంలో చింత

న్యూస్‌టుడే, సిద్దిపేట: జిల్లా కేంద్రమైన సిద్దిపేటలో రహదారులపై గుంతలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. కరీంనగర్, హైదరాబాద్ రహదారులపై పలు చోట్ల గుంతలు ఏర్పడ్డాయి. వాహన చోదకులు ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా, అజాగ్రత్తగా వాహనం నడిపినా ప్రమాదం జరిగే ఆస్కారం ఉంది. పలు దారులపై ప్రయాణం సంకటంగా మారింది. అంబేడ్కర్ చౌరస్తాకు సమీపంలో కరీంనగర్‌పై, బాలాజీ థియేటర్ వద్ద రహదారిపై ఏర్పడ్డ గుంతలు ప్రమాదకరంగా మారాయి.


కాలుకేం తెలుసు?: బాలాజీ థియేటర్ సమీపంలో గుంత


నోరు తెరిచి..: మైత్రివనం రహదారి పక్కన..


నడ్డి విరిగేలా: అంబేడ్కర్ చౌరస్తా వద్ద నడిరోడ్డుపై గొయ్యి

హైదరాబాద్ రహదారిపై మైత్రివనం వద్ద మిషన్‌భగీరథ పనులు చేసి మొరం పోయడంపై నిర్లక్ష్యం వహించారు. ఆ ప్రాంతంలో ప్రమాదకర ప్రయాణంగా మారింది. హైదరాబాద్ రహదారిపై పలు చోట్ల వాహన చోదకులకు గుంతలు పరీక్ష పెడుతున్నాయి. వీటిని పూడ్చి వేయాలని స్థానికులు కోరుతున్నారు. ఆర్‌అండ్‌బీ జేఈ రవి ఈ అంశంపై మాట్లాడుతూ త్వరలోనే గుంతలు పూడ్చివేస్తామన్నారు.

తూతూ మంత్రంగా సామాజిక తనిఖీ

కొల్చారం: జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా చేసిన పనులకు సంబంధించి చేపట్టిన సామాజిక తనిఖీ తూతూ మంత్రంగా కొనసాగింది. మండల కేంద్రం కొల్చారంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కార్యక్రమం నిర్వహించారు. 1-9-2016 నుంచి 30-9-2017 వరకు జరిగిన పనుల తీరును పరిశీలించారు. మొత్తం 16 గ్రామ పంచాయతీల్లో 7,525 జాబ్ కార్డులు ఉండగా 2,39,104 పనిదినాలు కల్పించినట్లు తనిఖీలో తేలింది. కూలీలకు రూ. 3,91,30,158 చెల్లించారని లెక్కలు చూపారు. సామగ్రికి రూ. 62,84,016 ఖర్చు చేసినట్లు పొందుపర్చారు. 13 నెలల కాలంలో ఈజీఎస్ కింద రూ. 4,54,14,174 ఖర్చు చేసినట్లు తేలింది. మొత్తానికి రూ. 20,865 మేర అక్రమాలు జరిగాయని, ఆ మొత్తాన్ని రికవరీ చేస్తున్నామని, రూ. 3,300 జరిమానా విధించినట్లు అధికారులు ప్రకటించారు. ఏపీడీ వసంత సుగుణ, ఎంపీడీవో వామన్‌రావు మాట్లాడారు. మండలంలో ఈజీఎస్ పనులను పకడ్బందీగా కొనసాగాయని, అయినా రూ. 3,300 జరిమానా విధించడం విచారకరమన్నారు. ఏపీడీలు దశరథ, బాలయ్య, సామాజిక తనిఖీ జిల్లా విజిలెన్స్ అధికారి సంపత్, సామాజిక తనిఖీ ఎస్‌ఆర్పీ అజయ్, ఏపీవో కృష్ణారెడ్డి పాల్గొన్నారు.


దస్త్రాలను పరిశీలిస్తున్న అధికారులు

నేటి నుంచి ఎస్జీటీ అభ్యర్థులకు ఉచిత తర్ఫీదు

సిద్దిపేట: సిద్దిపేటలోని ఎస్సీ అధ్యయన కేంద్రంలో శుక్రవారం నుంచి ఎస్జీటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఈ శాఖ జిల్లా అధికారి చరణ్‌దాస్ తెలిపారు. సిద్దిపేటలో గురువారం వారు మాట్లాడుతూ గతంలో దరఖాస్తు చేసిన వారిలో అర్హులైన 71 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు 60 రోజుల శిక్షణ ఇస్తామన్నారు. అభ్యర్థులు ఒరిజినల్, నకలు ధ్రువపత్రాలు, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో ప్రశాంతినగర్‌లోని ఎస్సీ సహాయ సంక్షేమాధికారి కార్యాలయానికి రావాలని సూచించారు.


కేకు కట్ చేస్తున్న ప్రభాకర్

ఘనంగా బ్రెయిలీ జయంతి

నర్సాపూర్: నర్సాపూర్‌లోని సాయిబాబా అంధుల పాఠశాలలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రభాకర్ కేకు కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అంధ విద్యార్థులకు తినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బ్రెయిలీ అంధుల కోసం ప్రత్యేకంగా లిపిని సృష్టించిన మహనీయుడని ప్రశంసించారు. పాఠశాలకు ప్రభుత్వ సహకారం కొరవడిందని వాపోయారు. తనకు వస్తున్న పింఛను డబ్బునే దీనికి వెచ్చిస్తున్నామని చెప్పారు. లూయిస్‌బ్రెయిలీని స్మరిస్తూ పాటలు పాడారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణకు పటిష్ఠ చర్యలు

హరితహారం ప్రాజెక్టు పర్యవేక్షణ అధికారి సత్యనారాయణ


రాయపోల్ మండలం కొత్తపల్లిలో యూనిట్ సభ్యులు

రాయపోల్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కల సంరక్షణకు పటిష్ఠ చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర హరితహారం ప్రాజెక్టు పర్యవేక్షణ అధికారి సత్యనారాయణ తెలిపారు. గురువారం హరితహారం ప్రాజెక్టు ప్రత్యేక మానిటరింగ్ బృందం రాయపోల్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఎవెన్యూ ప్లాంటేషన్‌లో నాటిన మొక్కలను పరిశీలించింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ. రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో మొక్కలు ఉమ్మడి దౌల్తాబాద్ మండలంలోనే నాటారని, వాటి సంరక్షణలో కూడా ముందంజలో ఉండాలన్నారు. జిల్లాల్లో నాటిన మొక్కల సంరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో పరిశీలించేందుకు ప్రత్యేకంగా మానిటరింగ్ బృందాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈ బృందం సిద్దిపేట జిల్లాలో రెండు రోజుల పాటు పర్యటించనుందని తెలిపారు. రాయపోల్ మండలంలో మొక్కల సంరక్షణ చర్యలు బాగున్నాయని కితాబు ఇచ్చారు. మొక్కల సంరక్షణకు తీసుకున్న చర్యలను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి స్వామి గౌడ్‌ను అడిగి తెలుసుకున్నారు. తాము పరిశీలించిన అంశాలపై సమగ్ర నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. ఈ పర్యటనలో సీజీజీ ప్రతినిధి రాజేశ్, యూనిట్ సభ్యులు శ్రీజ, ఏపీఓ మల్లారెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ సర్పంచి స్వామి, హరిత సైనికులు పాల్గొన్నారు. అనంతరం వారు అనాజీపూర్, రాయపోల్ గ్రామాల్లో నాటిన మొక్కలను పరిశీలించారు.

ఉత్తమ సేవలకు ప్రశంస


అకున్‌సబర్వాల్‌తో విష్ణువర్ధన్‌రెడ్డి, మాధవరెడ్డి, ముకుందరెడ్డి (వృత్తాల్లో ఎడమ నుంచి కుడికి)

సిద్దిపేట టౌన్: జిల్లాలో ఆబ్కారి శాఖలో ఉత్తమ సేవలు అందించిన ఎస్సై, సిబ్బందిని ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్‌సబర్వాల్ అభినందించారు. సంబంధిత వివరాలను జిల్లా ఎక్సైజ్ అధికారి విజయభాస్కర్‌రెడ్డి సిద్దిపేటలో వెల్లడించారు. 2017 సంవత్సరంలో జిల్లాలోని చేర్యాల, హుస్నాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలు, తండాల్లో విస్తృతంగా దాడులు నిర్వహించి జిల్లాను శతశాతం గుడుంబా రహితంగా మార్చేందుకు జిల్లాకు చెందిన ముగ్గురు సిబ్బంది ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ మేరకు టాస్క్‌ఫోర్స్ ఎస్సై మాధవరెడ్డి, హుస్నాబాద్ హెడ్‌కానిస్టేబుల్ ముకుందరెడ్డి, చేర్యాలకు చెందిన కానిస్టేబుల్ విష్ణువర్ధన్‌రెడ్డిని హైదరాబాద్‌లోని కార్యాలయంలో గురువారం ప్రశంసాపత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు.



ఆనందోత్సాహంలో లయోలా అకాడమీ డిగ్రీ అండ్ పీజీ కళాశాల జట్టు

విజయ్‌కాంత్ ఆల్‌రౌండ్ నైపుణ్యం

Supported by GOVERNMENT OF TELANGANA

ఈనాడు, హైదరాబాద్: విజయ్‌కాంత్ ఆల్‌రౌండ్ నైపుణ్యం కనబరచడంతో స్ప్రైట్ ఈనాడు ఛాంపియన్ క్రికెట్ (ఈసీసీ) కప్- 2017లో శ్రేయస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ మరో విజయాన్ని నమోదు చేసింది. నారాయణ విద్యా సంస్థల సహకారంతో జరుగుతున్న ఈ టోర్నీలో గురువారం ప్రసాద్ మైదానంలో మ్యాచ్‌లో శ్రేయస్ కళాశాల 14 పరుగుల ఆధిక్యంతో వేద డిగ్రీ కళాశాలపై గెలుపొందింది. టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ చేసిన శ్రేయస్ కళాశాల 10 ఓవర్లలో 102 పరుగులకు ఆలౌటైంది. విజయ్‌కాంత్ (44; 26 బంతుల్లో 5x4, 3x6), ప్రఫుల్ (27; 17 బంతుల్లో 4x4, 1x6) సత్తాచాటారు. బదులుగా వేద కళాశాల 10 ఓవర్లలో 7 వికెట్లకు 88 పరుగులే చేయగలిగింది. ఖాజా (33; 23 బంతుల్లో 2x4, 3x6), సుకుమార్ (21 నాటౌట్; 12 బంతుల్లో 3x4)ల పోరాటం వృథా అయింది. విజయ్‌కాంత్ (2/10), ప్రఫుల్ (1/13) బౌలింగ్‌లోనూ ప్రతిభ కనబరిచారు. మరో మ్యాచ్‌లో స్ఫూర్తి డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు వాకోవర్ లభించింది.

వినోద్, మాధవ్ విజృంభణ: డానియెల్ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో శ్రీచైతన్య డిగ్రీ కళాశాల 8 వికెట్ల తేడాతో హెచ్‌ఆర్‌డీ డిగ్రీ అండ్ పీజీ కళాశాలపై విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన హెచ్‌ఆర్‌డీ కళాశాల 6.4 ఓవర్లలో 13 పరుగులకే కుప్పకూలింది. శ్రీచైతన్య బౌలర్లు వినోద్ (3/0), సాయి మాధవ్ (3/2) విజృంభించారు. అనంతరం శ్రీచైతన్య కళాశాల 2.1 ఓవర్లలో 2 వికెట్లకు 16 పరుగులు చేసింది.

శ్రేయస్ కళాశాల గెలుపు ● స్ప్రైట్ ఈసీసీ కప్- 2017

★ **సీనియర్స్:** ★ స్వామి వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ: 60/7 (నిఖిల్ 13, వెంకన్న 2/6, తిలక్ 2/11), ఏవీఎన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ: 58/8 (తిలక్ 15, వైభవ్ 3/11, వంశీకృష్ణ 1/6, శ్రీనివాస్ రెడ్డి 1/10), ★ **రెయిన్‌బో ఇంటిగ్రేటెడ్ డిగ్రీ కళాశాల:** 72/4 (సందేశ్ 26 నాటౌట్, మనీష్ 2/7, నిరంజన్ 1/12, మెల్విన్ 1/24), **అరోరా టెక్నలాజికల్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్:** 54/7 (జ్ఞానేశ్వర్ 15, సాయికృష్ణ 13, మహీందర్ 2/6, సందేశ్ 1/6, బంగారునాయుడు 1/5), ★ **విజ్ఞాన భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ:** 106/4 (రూపేశ్ 36 నాటౌట్, రోహన్‌యాదవ్ 23, చైతన్య 20, సాయి తేజ 2/26, దుర్గేష్ 1/14, వంశీ 1/20), **అరోరా డిగ్రీ కళాశాల:** 103/4 (సందీప్‌గౌడ్ 49, అర్జున్ 11, మాధవన్ 11, సాకేత్ సాయిరాం 1/14, రోహన్‌యాదవ్ 1/20, శ్రవణ్ 2/10), ★ **హెచ్‌ఆర్‌డీ డిగ్రీ అండ్ పీజీ కళాశాల:** 13 (వినోద్ 3/0, సాయి మాధవ్ 3/2, ఉస్మాన్ 1/2), **శ్రీచైతన్య డిగ్రీ కళాశాల:** 16/2 (ముస్తఫా 1/11, అఖిల్ 1/5), ★ **సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ:** 75/4 (సాయిచందు 29, నవీన్ 19, ఆమిర్ 1/10, అన్వర్ 1/11), **లయోలా అకాడమీ డిగ్రీ అండ్ పీజీ కళాశాల:** 76/3 (కార్తిక్ 29, మైకెల్ 22, రవిచంద్ర 1/3, సాయిచందు 1/3, నవీన్ 1/14), ★ **శ్రీనిధి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ:** 105/2 (రాంప్రసాద్ 45, జశ్వంత్ 34, వినీత్ 1/24), **జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్:** 60/9 (వినయ్ 14, వినీత్ 13, జయంత్ 2/9, శ్రీచంద్రకర్ 2/20, జశ్వంత్ 1/8), ★ **అవంతి కళాశాల:** 61 (పాండు 18, పృథ్వీ 17, సందీప్ 3/8, సాయికుమార్ 2/13, మౌనిక్ 1/2), **శ్రీదత్త ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్:** 64/6 (సతీశ్ 11 నాటౌట్, సందీప్ 10, సాయి పవన్ 2/4, శివ 2/15, పాండు 1/4), ★ **ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్:** 72/8 (యశ్వంత్ 25, సాయి 14, సంజయ్ సింహ 2/10, భరత్‌తేజ 2/17, సయ్యద్ అబ్రార్ 1/1), **ప్రభుత్వ సిటీ కళాశాల:** 76/2 (అజహర్ 22, అంబదాస్ 20, అరవింద్ 1/19), ★ **అరోరా ఎస్‌టీఆర్‌ఏ:** 91/5 (అభిలాష్ 30, సాయి ప్రకాశ్ 15, శ్రీకాంత్ 1/11), **వెస్లీ పీజీ కళాశాల:** 61 (అమన్ 25, రవీందర్ 2/15, శశికుమార్ 2/16, సాయి ప్రకాశ్ 1/4), ★ **శ్రేయస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ:** 102 (విజయ్‌కాంత్ 44, ప్రఫుల్ 27, రోహిత్ 3/4, విశాల్ 2/18, అంజి 2/30), **వేద డిగ్రీ కళాశాల:** 88/7 (ఖాజా 33, సుకుమార్ 21 నాటౌట్, విజయ్‌కాంత్ 2/10, ప్రఫుల్ 1/13), ★ **భారత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ:** 73/5 (నవీన్ 14, గోపి 13, పవన్ 1/6, సాయిరాజు 1/13), **ఏలియన్స్ డిగ్రీ కళాశాల:** 58/7 (సాయిరాజు 17, సతీశ్ 2/7, నాగశంకర్ 2/5)

బిడ్డా.. నీ జ్ఞాపకం పదిలం!

- కుమారుడి స్మారకార్థం ఫుట్‌బాల్ కప్ పోటీలు
- రెండేళ్లుగా ఓ తండ్రి ప్రయత్నం
- నేటి నుంచి జహీరాబాద్‌లో అంతరాష్ట్ర పోటీలు



మైదానంలో దుమ్ము రేగకుండా తడుపుతున్న ఆటగాడు

న్యూస్‌టుడే, జహీరాబాద్ అర్బన్

ఆసక్తి, అభిరుచికి అనుగుణంగా బిడ్డలను క్రీడల్లో ప్రోత్సహించే తల్లిదండ్రులు ఉంటారు. ప్రత్యేక శిక్షణ, శిక్షకుల వద్ద చేర్పించేవారు మరి కొందరు. ఫుట్‌బాల్‌ను ప్రాణంగా ప్రేమిస్తూ.. ఆడే కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందితే జ్ఞాపకార్థం క్రీడోత్సవాన్ని నిర్వహిస్తూ.. క్రీడాభిమానాన్ని చాటుకుంటున్నాడు ఈ తండ్రి. రెండేళ్లుగా రూ.2 లక్షలకు పైగా ఖర్చు చేస్తూ అంతరాష్ట్ర ఫుట్‌బాల్ పగలు, రాత్రి నిర్వహించే క్రీడలు ఏర్పాటు చేస్తున్నారు. విజేత, నిష్క్రమణ జట్లకు నగదు, జ్ఞాపికలు బహుకరిస్తున్నారు. జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి క్రీడా మైదానంలో శుక్ర, శని, ఆదివారాల్లో జరగనున్న క్రీడోత్సవంపై 'న్యూస్‌టుడే' కథనం...



క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన ఫ్లడ్ లైట్లు

ఇదిగో ఇలా..

జహీరాబాద్ మండల అల్లిపూర్ గ్రామానికి చెందిన మహ్మద్ జమీలుద్దీన్ కుమారుడు మహ్మద్ విఖార్ ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతూ.. రెండేళ్ల క్రితం బీదర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఫుట్‌బాల్ ఆటపై అమితాసక్తి కనబరిచే కుమారుడి కోసం క్రీడాకారులను ప్రోత్సహించాలని సంకల్పంతో పోటీలు నిర్వహిస్తున్నారు. జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి క్రీడా మైదానంలో విఖార్ మెమోరియల్ ఛాలెంజ్ ట్రోఫీలో ఉమ్మడి మెదక్ జిల్లా, హైదరాబాద్‌తో పాటు కర్ణాటక, మహారాష్ట్రలోని బీదర్, గుల్బర్గా, ముంబయి, పర్భనీ, జాల్న, నాందేడ్ ప్రాంతాల నుంచి 16 జట్లు పాల్గొంటున్నాయి. శుక్ర, శని, ఆదివారాల్లో జరిగే ఆటలను ఉదయం 10:30 నుంచి రాత్రి 11 గంటల వరకు నిర్వహించనున్నారు. క్రీడోత్సవాల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు బస, విడిది సౌకర్యాలను నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే క్రీడా మైదానంలో ఫ్లడ్ లైట్ల బిగింపు, మైదానం చదువు చేయడం.. ఇతరాత్ర ఏర్పాట్లు పూర్తి చేశారు. విజేత జట్టుకు రూ.20 వేలు, నిష్క్రమణ జట్టుకు రూ.15 వేలు అందజేయనున్నారు.

క్రీడకు ప్రోత్సాహం..: జమీలుద్దీన్, విఖార్ తండ్రి



క్రీడలను అమితంగా ఇష్టపడే కుమారుడి జ్ఞాపకార్థం టోవర్నమెంట్ నిర్వహించడంతో బిడ్డకు నిజమైన నివాళిగా భావిస్తున్నా. యువ క్రీడాకారులను ఈ విధంగా ప్రోత్సహించే అవకాశం రావడం సంతృప్తినిస్తుంది.

'భవిత'కు భంగం..!

(మొదటిపేజీ తరువాయి) అందకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంటోందని చెబుతున్నారు. సమతుల ఆహారం తీసుకోకపోవడం వలన రక్తహీనతకు గురై , రోగనిరోధక శక్తి తగ్గిపోయి వ్యాధులకు గురవుతున్నట్లు వైద్య బృందాలు పేర్కొంటున్నాయి. కాల్షియం, విటమిన్-ఏ లోపాలు చిన్నవయస్సులోనే కనిపిస్తున్నాయని పరీక్షించిన వైద్యులు అంటున్నారు. వసతిగృహాల్లో ఉండే పిల్లలు ఎక్కువగా చర్మ, దంత వ్యాధులకు గురవుతున్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తే ఇలాంటి వ్యాధుల బారిన పడకుండా ఉండే అవకాశముందని వైద్యవర్గాలు పేర్కొంటున్నాయి. వివిధ రకాల వ్యాధుల బారిన పడుతున్న పిల్లలు చదువుపై ఆసక్తి కోల్పోయి.. దాని ప్రభావం భవిష్యత్తుపై పడే ప్రభావం ఉంది. ప్రాథమిక స్థాయిలోనే రుగ్మతలను అరికడితే చిన్నారుల ఉజ్వల భవిత ఢోకా ఉండదు. ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందుకోగలుగుతారు.

రూ.వేలల్లో విద్యుత్తు బిల్లు

ఆందోళనలో పేద కుటుంబం



వేలల్లో బిల్లు వస్తుందని చూపిస్తున్న కుటుంబం


పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: విద్యుత్తు బిల్లు వేలల్లో రావడంతో ఒక్కసారిగా ఆ బీద కుటుంబం ఉలిక్కి పడింది. పటాన్‌చెరులో ఈ ఘటన జరిగింది. బాధితుల కథనం ప్రకారం. . గౌతంనగర్ కాలనీలో అహ్మద్ కుటుంబం ఓ ఇంట్లో అద్దెకు ఉంటోంది. ఇంట్లో రెండు విద్యుత్తు దీపాలు, ఒక ఫ్యాన్ ఉంది. ప్రతినెలా రూ.200 బిల్లు వచ్చేది. అయితే ఈ నెల రూ.5,740 రావడంతో ఒక్కసారి ఉలిక్కిపడ్డారు. ఇదేమని ఆప్రాంతాన్ని పర్యవేక్షించే విద్యుత్తు లైను పర్యవేక్షకుడి దృష్టికి తీసుకెళితే ఎటువంటి పరిశీలన చేయకుండానే అంతే వస్తుందని కచ్చితంగా చెల్లించాలని లేకపోతే విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని హెచ్చరించాడని ఆ కుటుంబం బోరుమంది. తాము బీదలమని రెక్కాడితే కాని డొక్కాడని పరిస్థితిలో డబ్బులు ఎక్కడి నుంచి తెచ్చి చెల్లించాలని దంపతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై విద్యుత్తు ఏఈ అశోక్‌ను వివరణ కోరగా సమస్యను తమ దృష్టికి తీసుకువస్తే పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అంతకంతకూ అడుగంటి..!

(మొదటిపేజీ తరువాయి) మండలంలో 21.99, అల్లాదుర్గంలో 21.15, చిలప్చెడ్‌లో 19.57, టేక్మాల్‌లో 19.27, నార్సింగిలో 19.21 మీటర్ల లోతుకు చేరింది. రానున్నది వేసవికాలం కావటంతో పాటు వ్యవసాయ అవసరాలకు నిరంతర విద్యుత్తు కొనసాగుతుండటంతో జిల్లాలో భూగర్భజలాలు మరింత లోతుకు పడిపోయే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మొన్నటి వరకు ఓ మోస్తరుగా నీరందించిన వ్యవసాయ బోర్లు ఇప్పుడు ఆగి ఆగి వస్తుండటంతో సాగు విస్తీర్ణం తగ్గించుకునే ఆలోచనలో పలువురు రైతులు ఉన్నారు. అలాగే గ్రామాల్లో తాగునీటి సరఫరా పథకాలకు నీరందించే బోర్లలో మట్టం తగ్గి ఇబ్బంది ఎదురవుతుందనే ఆందోళన నెలకొంది. ఈ పరిస్థితుల్లో నీటి పొదుపుపై అధికారులు విస్తృత ప్రచారం చేసి ప్రజలు పొదుపుబాట పట్టేలా చైతన్యపరచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

నైపుణ్య ప్రాప్తిరస్తు..!

ప్రధానమంత్రి యువ యోజన



భారత్‌లో యువశక్తికి కొదవ లేదు.. వారిలో నైపుణ్యం పెరిగిగే ఎదురు ఉండదు.. ఆకాశమే హద్దుగా ముందుకు సాగాలి.. యువ యోజన పథకాన్ని అన్ని విధాలుగా వినియోగించుకోవాలి.

– నరేంద్రమోదీ, దేశ ప్రధాని

- 30 గంటల శిక్షణ
- ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగడమే లక్ష్యం

పథకం లోగో



న్యూస్‌టుడే, నర్సాపూర్

నైపుణ్యం.. నైపుణ్యం.. ప్రస్తుతం అంతటా, అందరి నోట విని పిస్తున్న మాట.. మీలో నైపుణ్యం ఉంటే చాలు కొలువు మీ దరికే చేరుతుంది.. కోరుకున్న వేతనం అందుతుంది.. అందులోనూ తాజాగా ఐటీ ఉద్యోగాల్లో వేతనాల్లో కోతలు అధికమయ్యాయి.. నిపుణులు సైతం సాంకేతికతపై పట్టు పెంచుకోవాలని, నైపుణ్యం పెంచుకుంటూ వినూత్న ఆలోచనలతో ముందుకు సాగితేనే అనుకున్న వేతనాలు అందుతాయని సూచిస్తున్నారు.. దీనికి కావాల్సిందల్లా ఒక్కటే మనలో ఉండే నైపుణ్యాన్ని పెంచుకోవడమే. ఏదో చదివామా.. ఉద్యోగం చేస్తున్నామా.. అని కాకుండా చదివిన విద్య పది మందికి ఉపయోగపడితేనే దానికి సార్థకత చేకూరుతుంది.. కేవలం కొలువు కోసమే అన్నట్లుగా చదివితే మనం సాధించేదేమీ ఉండదు.. భిన్నంగా ఆలోచనలు చేసి పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి.. మనం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలి.. అప్పుడే మన జీవితానికి ఓ గుర్తింపు లభిస్తుంది.. ఈ దిశగా అడుగులు వేసే వారే విజయాన్ని అందుకోగలుగుతున్నారు. విద్యార్థి దశలోనే మన లోపాలను గుర్తించి వాటిని సరిదిద్దుకొని నైపుణ్యాలను పెంచుకోవాల్సిన అవసరం ఉంది. విద్యా ప్రస్థానం ముగిశాక సొంత కాళ్లపై నిలబడేందుకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని పలు రంగాల నిపుణులు సూచిస్తున్నారు. దీనికి ఒక్కటే మార్గం పరిశ్రమల స్థాపనపై దృష్టిసారించాలని అంటున్నారు.

ప్రభుత్వాలు సైతం..

మన దేశంలో మానవ వనరులకు కొదవ లేదు. ఉన్న సమస్యల్లా అవగాహన లేకపోవడమే. నైపుణ్యం లోపించడమే. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రోత్సహిస్తున్నాయి. అన్ని విధాలుగా సహకారం అందిస్తున్నాయి. రుణాలు అందిస్తూ సొంతంగా పరిశ్రమలు నెలకొల్పేందుకు సహకరిస్తున్నాయి. యువత సక్రమ బాటలో నడిస్తే దేశం అభివృద్ధి చెందడం చాలా సులభం.. అందరూ నైపుణ్యం పెంచుకునే బాటలో నడవాలనే ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి యువ యోజన పథకాన్ని ప్రవేశపెట్టి అమలుచేస్తోంది. దీని ముఖ్య లక్ష్యం ఒక్కటే.. యువ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను రూపొందించడమే.

నర్సాపూర్‌లోని బీవీఆర్‌ఐటీ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం ఈ పథకాన్ని చక్కగా ఉపయోగించుకుంటోంది. ఇందులో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతూ వారు అన్ని అంశాల్లో ఆరితేరేలా శిక్షణ కల్పిస్తోంది. దానికి అనుగుణంగా శిబిరాలు ఏర్పాటుచేస్తూ తర్ఫీదు ఇస్తోంది.

ప్రత్యేక తర్ఫీదు

వారంలో ఒక రోజు ప్రత్యేకంగా ఈ తరగతులు కళాశాలలో నిర్వహిస్తారు. 30 గంటల సమయంలో కోర్సును పూర్తిచేస్తారు. ఇందులో పాల్గొన్న వారికి ధ్రువీకరణపత్రం అందిస్తారు. అంతర్జాతీయ స్థాయిలో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వ, ప్రైవేటురంగ బ్యాంకులు, సంస్థలు రుణాలు అందించే తీరు తదితర విషయాలపై అవగాహన కల్పిస్తారు. ఉద్యోగాలకు సంబంధించి ముఖాముఖి సమయంలోనూ ఈ కోర్సు ధ్రువపత్రాన్ని వినియోగించుకునే వీలుంది. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు రుణాలు పొందడంలోనూ ఉపయోగించుకోవచ్చు. ఆన్‌లైన్‌లో తరగతులు కొనసాగుతాయి.

యువ యోజన ద్వారా..

కళాశాలలో ఇంజినీరింగ్, ఫార్మసి, ఎంబీఏ విభాగాలకు చెందిన ద్వితీయ, తృతీయ, చివరి సంవత్సరం విద్యార్థులు తమ కాళ్ల మీద వారే నిలబడేందుకు అవసరమైన మేర శిక్షణకు శ్రీకారం చుట్టారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా రూపొందడానికి తగు తర్ఫీదు ఇస్తున్నారు. ఈ నెలాఖరులో ఇందుకు సంబంధించిన శిక్షణ ప్రారంభం కానుండటం గమనార్హం. ముందుగా దీనిపై తాజాగా కళాశాలలో అవగాహన సదస్సు సైతం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న పీఎం యువ యోజన నోడల్ అధికారిణి డాక్టర్ శ్వేతానారాయణ్ పలు సూచనలు చేశారు. వారంలో ఒక రోజు శిక్షణ తరగతులు కొనసాగుతాయి. ఈ కోర్సు కాలం 30 గంటలు మాత్రమే. ఎంబీఏ విభాగ అధిపతి డాక్టర్ నాగేశ్వర్‌రావు దీని నిర్వహణ బాధ్యత వహించనున్నారు. శిక్షణ తరగతులకు సంబంధించి హైదరాబాద్ నాంపల్లిలోని ఓ డిగ్రీ కళాశాలలో పీఎంవైవై జాతీయ ప్రాజెక్టు డైరెక్టర్ జగ్‌మోహన్ ఎస్ భోగల్ ఆధ్వర్యంలో నాగేశ్వర్‌రావుతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన వారికి వారం పాటు ప్రత్యేకంగా తర్ఫీదు ఇచ్చారు.

మానసికంగా సిద్ధం చేసేందుకే..

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ఆసక్తి ఉన్న వారికి ఈ కోర్సుకు ఎంపిక చేసుకొని శిక్షణ ఇస్తారు. వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు పెంచేందుకు అనుగుణంగా దీన్ని రూపొందించారు. విషయ పరిజ్ఞానం ఏ మేర అవసరం, ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఎదుటివారిని ఒప్పించగల నేర్పరితనం, ఏ కార్యక్రమం పూర్తికావాలన్న కార్యదీక్ష కావాలన్న అంశాలను ఇందులో పొందుపర్చారు. సమాచారాన్ని సేకరించగలిగే నేర్పు, దాన్ని నలుగురికి తెలియజెప్పే ఓర్పు కచ్చితంగా ఉండాలి.. భావవ్యక్తీకరణ, సమయపాలన, నిరంతర వికాసం, సమస్యలను ఎదుర్కొనే తీరు, సానుకూల దృక్పథం, జట్టుగా పనిచేయడం మేనేజ్‌మెంట్ లీడర్‌షిప్, ప్రెజంటేషన్ వంటి అంశాల్లో అవగాహన కల్పిస్తారు. ముందుండి నడిపించే వాడే నాయకుడు.. సరిగా ఇదే నినాదంతో బృందంగా పనిచేయడం, బృందాన్ని ఎలా నడిపించాలనేది ఇందులో నేర్పిస్తారు.

పరిశ్రమ స్థాపనకు..

పరిశ్రమల స్థాపనకు అవసరమైన రుణాలు ఎలా పొందాలి, ఎక్కడ లభిస్తాయి, వాటిని ఎలా పొందాలో సూచిస్తారు. పరిశ్రమ స్థాపనకు ఎలా ముందుకు వెళ్లాలి, రాయితీలు, ప్రభుత్వాల సహకారం సైతం ఎలా ఉంటుందో తెలియజేస్తారు. ఈ కోర్సును ఉపయోగించుకొని నైపుణ్యాన్ని పెంచుకుంటూ పరిశ్రమను ఇట్టే స్థాపించవచ్చు.. పదుగురికి ఉపాధి కల్పించవచ్చు.. నలుగురికి ఆదర్శంగా నిలవవచ్చు.





సమావేశంలో అవగాహన కల్పిస్తున్న డాక్టర్ శ్వేతానారాయణ్, పాల్గొన్న విద్యార్థులు

ఎన్నెన్నో ప్రయోజనాలు..: నాగేశ్వర్‌రావు, ఎంబీఏ విభాగ అధిపతి



ఈ కొత్త కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఎన్నెన్నో ప్రయోజనాలు ఉన్నాయి. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి. 30 గంటలు వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే విధంగా ఉంటుంది. ఎవరి కాళ్ల మీద వారు నిలబడేందుకు ఇది ఉపయోగపడుతుంది.

సంపద సృష్టించే వారిగా..: సుప్రీత్‌కౌర్, ఎంబీఏ విద్యార్థి



ఉద్యోగం చేయడమే కాదు.. సంపదను సృష్టించే స్థాయికి ఎదగడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్న నమ్మకం నాకుంది. పరిశ్రమ స్థాపన అంటే ఆషామాషీ కాదని తెలిసింది. ఈ కోర్సు ద్వారా ఆత్మవిశ్వాసం పెరగడమే కాదు.. మరింత ఉత్సాహంతో ముందుకు సాగడానికి పనికి వస్తుంది.

ఎంతో ఆసక్తిగా.. : తహమిన్, విద్యార్థిని



ఉద్యోగాలు సంపాదించడం కష్టమైన ఈ రోజుల్లో పరిశ్రమల స్థాపన అనేది చాలా కష్టంతో కూడుకున్నది. ఉద్యోగాల నియామకాలు తగ్గడం, నిరుద్యోగుల సంఖ్య పెరిగిపోతోంది. ఈ తరుణంలో పలు అంశాలపై అవగాహన అవసరం. చిన్న, మధ్యతరహా పరిశ్రమ స్థాపన ద్వారా పదిమందికి ఉపాధిని కల్పించాలన్నది నా ముందున్న లక్ష్యం.

పట్టుదల + కృషి = విజయం

- సర్కారు కొలువులు దక్కించుకుంటున్న కుమారస్వామి
- పోటీ పరీక్షలకు ఉపయోగపడేలా రచనలు



విద్యార్థులకు పాఠం బోధిస్తున్న ఉపాధ్యాయుడు కుమారస్వామి



కుమారస్వామి రాసిన పుస్తకాలు

న్యూస్‌టుడే, దుబ్బాక

సర్కారు కొలువు.. పేరు వింటేనే ముందుగా గుర్తుకొచ్చేది పోటీ పరీక్ష. తర్వాత జరిగే ముఖాముఖీ.. దీన్ని సాధించడం కాస్త కష్టమే.. ప్రభుత్వ ఉద్యోగం ఎంతోమంది లక్ష్యం.. ఎన్ని కష్టాలైనా ఒక్క ఉద్యోగమైనా సాధించానుకుంటారు.. ఇతడు మాత్రం ఏ పరీక్ష రాసినా అది వరిస్తోంది.. చివరకు ఉపాధ్యాయ వృత్తి చేపట్టి పోటీ పరీక్షలకు రచనలు సైతం చేస్తున్నారు దుబ్బాక నగరపంచాయతీ ధర్మాజీపేట జడ్పీ పాఠశాల సాంఘిక ఉపాధ్యాయుడు కుమారస్వామి.

దుబ్బాకకు చెందిన కుమారస్వామిది మధ్యతరగతి కుటుంబం. స్థానిక వివేకానంద విద్యాలయంలో ఏడో తరగతి వరకు, 8-10 వరకు లచ్చపేట జడ్పీ పాఠశాలలో చదువుకున్నారు. సిద్దిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెచ్‌ఈసీలో చేరి పలు కారణాలతో అనుత్తీర్ణులై తిరిగి కష్టపడి ఉత్తీర్ణత సాధించారు. సిద్దిపేటలో డిగ్రీ, నిజాం కళాశాలలో పీజీ, నీలం సంజీవరెడ్డి కళాశాలలో బీఈడీ పూర్తిచేశారు.

పోటీ పరీక్షలు రాసేవారికి..

ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కుమారస్వామి అటు విద్యార్థుల చదువుపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. వినూత్నంగా, సులభంగా అర్థమయ్యేలా పాఠాలు బోధిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు, ప్రవేశపరీక్షలకు సిద్ధమయ్యే వారికి ఉపయోగపడేలా ఈయన పలు పుస్తకాలు రాస్తున్నారు. ఉపాధ్యాయ ఉద్యోగార్థులు సాంఘిక శాస్త్ర బోధన పద్ధతులు పేరిట పుస్తకాన్ని రాశారు. దీన్ని ప్రాగ్మా పబ్లికేషన్స్ వారు ప్రచురించారు. సుమారు 30 వేల వరకు ఇవి అమ్ముడుపోయాయి. ఎంఏ (అర్థశాస్త్రం) ప్రవేశపరీక్షలకు కావాల్సిన పుస్తకాన్ని రచించారు. వీటిని ప్రాగ్మా పబ్లికేషన్స్ ప్రచురించగా 5 వేల పుస్తకాలు అమ్ముడుపోయాయి. ఎక్సైజ్ కానిస్టేబుల్, ఏపీ టెట్, ఏపీ సెట్, జనరల్‌నాలెడ్జ్‌లకు సంబంధించిన పుస్తకాలను రాశారు.

ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తూ..

కుమారస్వామి 2006లో జరిగిన డీఎస్సీలో ఎస్జీటీ కొలువును దక్కించుకున్నారు. పోస్టింగు వచ్చే సమయానికే 2007లో వసతిగృహ సంరక్షకుడిగా ఉద్యోగం వచ్చింది. ఉపాధ్యాయ వృత్తిలో చేరలేదు. 2007 నుంచి 2012 వరకు టేక్మాల్, రంగంపేట, జోగిపేట, చిన్నశంకరంపేట (ఆర్)లలోని సాంఘిక సంక్షేమ వసతిగృహాల్లో సంరక్షకుడిగా విధులు నిర్వర్తించారు. 2009-10, 2010-11 సంవత్సరాల్లో ఉమ్మడి జిల్లాలో ఉత్తమ వసతిగృహ సంరక్షకుడిగా అప్పటి జిల్లా పాలనాధికారి సురేష్‌కుమార్ నుంచి అవార్డు అందుకున్నారు. 2012లో జరిగిన డీఎస్సీ పరీక్షలో సాంఘిక విభాగంలో జిల్లాలో 8వ ర్యాంకును సాధించి ఉపాధ్యాయ ఉద్యోగాన్ని సంపాదించారు. అప్పటి నుంచి 2015 వరకు నస్కల్ జడ్పీ పాఠశాలలో బోధించి 2015లో ధర్మాజీపేట జడ్పీ పాఠశాలకు బదిలీ అయ్యారు. టీఎస్‌పీఎస్సీ ఆధ్వర్యంలో 2016లో జరిగిన గ్రూపు-2 పరీక్ష రాసి ఎంపిక య్యారు. 2017లో జరిగిన గురుకులాల పీజీటీ పరీక్షలో సైతం ప్రతిభ చాటారు. డిసెంబరు 30న వెలువడిన ఫలితాల్లో ఆరో జోన్ స్థాయిలో 12వ ర్యాంకు సాధించి ఉద్యోగాన్ని దక్కించుకున్నారు.

డీఎస్పీ కావాలన్నదే నా లక్ష్యం: కుమారస్వామి

గ్రూపు-1 పరీక్ష రాసి డీఎస్పీ కావాలన్నదే నా లక్ష్యం. ప్రతి ఒక్కరూ తమకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుని దాన్ని సాధించేందుకు ముందడుగు వేయాలి. అడ్డంకులు, ఇబ్బందులు ఎదురైనా అన్నింటిని సవాళ్లుగా గుర్తించి ఎదుర్కోవాలే తప్ప వెనకడుగు వేయకూడదు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే విజయాలు సొంతమవుతాయి.

పర్యటన.. అవగాహన

న్యూస్‌టుడే, నర్సాపూర్ రూరల్

రంగంలోకి దిగితేనే ఎన్నో విషయాలు తెలుస్తాయి.. స్వతాహాగా అన్నింటినీ నేర్చుకోవాలి.. అప్పుడే ఆయా అంశాలు సులభంగా అవగమవుతాయి.. అందుకే గదిలో నేర్చుకునే కంటే అనుభవం ద్వారా నేర్చుకుంటేనే సత్ఫలితం ఉంటుందంటారు పెద్దలు. ఇది ముమ్మాటికి నిజం. తెలుసుకున్న అంశాన్ని నలుగురికి తెలియజేస్తూ.. వారి నుంచి నాలుగు విషయాలు తెలుసుకుంటేనే విజ్ఞానం పెరుగుతుంది.. అందుకే విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలు చేసేందుకు ప్రాధాన్యం ఇస్తారు.

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పరిధిలోని రాజేంద్రనగర్‌లో కొలువైన కొండాలక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం విద్యార్థులు చదువులో భాగంగా రావెప్ (రూరల్ అవేర్‌నెస్ వర్క్ ప్రోగ్రాం)లో భాగంగా నర్సాపూర్ మండలంలోని గూడెంగడ్డ గ్రామ సందర్శనకు వచ్చారు. వారు తమ శిక్షణలో నేర్చుకున్న అంశాలపై ఇక్కడి రైతులకు అవగాహన కల్పించారు. ఆధునిక సాగు గురించి సైతం వివరించారు.

విశ్వవిద్యాలయంలో చదివే నాలుగో సంవత్సరం విద్యార్థులు రావెప్‌లో భాగంగా నాలుగు నెలల పాటు పాటు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే కూరగాయలను అధికంగా పండించే నర్సాపూర్ మండలం గూడెంగడ్డను వారు ఎంచుకున్నారు. శ్రావణి, తస్లీమ్, సాయిప్రసన్న, తనూజ, దివ్య, శర్వాణి, శ్రీలక్ష్మి, రాజీవి, ప్రియాంక, సంధ్య, అనూషలతో కూడిన 11 మంది బృందం ఇక్కడికి వచ్చారు. గ్రామంలో పర్యటించి అక్షరాస్యత శాతం, గ్రామపటం, పాఠశాల విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత, పారిశుద్ధ్యం, శుద్ధినీరు, పంటలకు వచ్చే తెగుళ్లు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామసభలో పాల్గొని రైతుల నుంచి పలు వివరాలు సైతం సేకరించారు. రైతుల పొలాలకు వెళ్లి వారు సాగు చేస్తున్న విధానాలను తెలుసుకున్నారు. కొత్తపద్ధతులపై అవగాహన కల్పించారు. పంటలకు సోకే తెగుళ్ల గురించి సైతం వివరించి నివారణ చర్యలను సైతం తెలియజేశారు. సేంద్రియ సాగుతో కలిగే ప్రయోజనాలను సైతం వివరించారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు



వివరాలు సేకరిస్తూ..

పర్యటన బాగుంది..: సాయిప్రసన్న

ముందుగా గ్రామీణ ప్రాంతానికి వెళ్లాలంటే చాల భయం అనిపించింది. అయితే ఇక్కడికి వచ్చాక చాలా నేర్చుకున్నాను. రైతులను అడిగి పలు విషయాలపై అవగాహన పెంచుకున్నాను. నాకు తెలిసిన విషయాలను రైతులకు తెలియజెప్పా. పర్యటన ఎంతో బాగుంది.

ఎన్నో తెలుసుకున్నా..: ప్రియాంక

క్షేత్రస్థాయిలో పర్యటించడం వల్ల ఎన్నో విషయాలు తెలిసి వచ్చాయి. ఇంతవరకు పుస్తకాల్లోనే చదివి తెలుసుకున్నాను. ఇక్కడకు వచ్చాక క్షేత్రస్థాయిలో సాగు విషయాలను ప్రత్యక్షంగా చూశాను. పలు విషయాలపై పట్టు సాధించాను. చదువులో బాగా ఉపయోగపడే విధంగా ఉంది.

ఇట్టే తెలిసేలా..

అంగన్‌వాడీల్లో గోడపత్రికలు ● చిన్నారులకు సులువుగా బోధన

న్యూస్‌టుడే, మెదక్ కలెక్టరేట్


చిన్నారులకు ఏ విషయం చెప్పినా కొంతమేరకే అర్థం చేసుకుంటారు. అదే దానిని కృత్యరూపంలో, బొమ్మల రూపంలో వివరిస్తే ఇట్టే గుర్తుంచుకుంటారు. గోడలపై పత్రికలను ఏర్పాటు చేసి నిత్యం చిన్నారుల చేత పునశ్చరణ చేయిస్తే ఎప్పటికీ మరిచిపోరు. ఈ విధానాన్ని జిల్లా స్త్రీశిశు సంక్షేమశాఖ అధికారులు అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలు చేస్తుండటం విశేషం. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పూర్వప్రాథమిక విద్యకు సంబంధించి, గర్భిణులు, బాలింతలు తీసుకునే ఆహారం, వాటి నియమాలను తెలియజేసే వివరాలన్నింటినీ పొందుపర్చడం వల్ల వారికి ఎంతో ఉపయోగపడుతుంది.

జిల్లాలో మెదక్, రామాయంపేట, అల్లాదుర్గం, నర్సాపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టులు ఉండగా వాటిలో ఆరేళ్లలోపు చిన్నారులు, గర్భిణులు, బాలింతలు వస్తుంటారు. చిన్నారులకు పూర్వప్రాథమిక విద్య ఇక్కడే నేర్పుతారు. కేంద్రాలకు వచ్చే మూడేళ్లలోపు చిన్నారులకు బాలామృతం, 15 గుడ్లు సైతం అందజేస్తారు. మూడు నుంచి ఆరేళ్ల లోపు వారికి నిత్యం గుడ్డు, బాలామృతం, మురుకులు, ఆరోగ్యలక్ష్మి ద్వారా గర్భిణులు, బాలింతలకు పోషకాలతో కూడిన భోజనాన్ని వడ్డిస్తుంటారు. రోజూ ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు అంగన్‌వాడీ కేంద్రాలు కొనసాగుతాయి.

జిల్లాలో ఐసీడీఎస్ ప్రాజెక్టులు
మెదక్, రామాయంపేట, నర్సాపూర్, అల్లాదుర్గం
అంగన్‌వాడీ కేంద్రాలు 1,076
ఆరేళ్ల లోపు చిన్నారులు 59,780
గర్భిణులు 6,295
బాలింతలు 6,534



కేంద్రంలో చిన్నారులు



కేంద్రంలో పథకాల వివరాలు



చిన్నారుల ఆహారవిషయాలు తెలిపే..



ఏబీసీడీ, వర్ణమాల వివరాలు

అన్ని విషయాలు తెలిసేలా..

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇటీవల గోడపత్రికలను ఏర్పాటు చేయడం గమనార్హం. ఆయా కేంద్రాల కార్యకర్తలు రూ.2 వేల వరకు వెచ్చించి ఫ్లెక్సీ గోడపత్రికలను అతికించారు. వర్ణమాల, ఆంగ్ల అక్షరాలు, అంకెలు, పండ్లు, జంతువులు, కూరగాయలు, పక్షులు, రంగుల వివరాలకు సంబంధించిన వాటిని ఏర్పాటు చేశారు. ఓవైపు చిన్నారులకు నేర్పిస్తూనే ఆయా అంశాలకు సంబంధించి ఛాయాచిత్రాలను చూపిస్తూ వాటి గురించి వివరిస్తున్నారు. వీటిని చూసి నేర్చుకోవడం వల్ల మర్చిపోకుండా ఉండటానికి దోహదపడుతుందని కార్యకర్తలు చెబుతున్నారు. మరోవైపు గర్భిణులు తీసుకోవాల్సిన సమతౌల్య ఆహారం, తల్లిపాల ప్రాధాన్యం, ఆరునెలల నుంచి ఏడాదివరకు, మూడేళ్ల లోపు చిన్నారులకు అందాల్సిన ఆహారం వివరాలు, పూర్వప్రాథమిక విద్య అమలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలవుతున్న పథకాలు, చిన్నారులకు వడ్డించే వాటి తదితర వివరాలతో కూడిన గోడపత్రికలు ఆకట్టుకుంటున్నాయి. దీంతో పాటు చిన్నారి వారి వయసుకు తగ్గట్టు ఎంత బరువు ఉండాలనే వివరాలు, అంగన్‌వాడీ కేంద్ర జనాభా వివరాల పట్టికను రూపొందించి ఏర్పాటుచేశారు. వీటి వల్ల చిన్నారులకు ఆయా విషయాలు సులభంగా అర్థమవుతున్నాయని మెదక్ సీడీపీవో స్వరూప చెబుతున్నారు. గర్భిణులు, బాలింతలు వారు తీసుకునే పౌష్టికాహార వివరాలను తెలియజేసేందుకు అన్ని కేంద్రాల్లో వీటిని ఏర్పాటు చేయించినట్లు వివరించారు.

శబరిగిరీశుడి దర్శనం సులువు

అయ్యప్ప భక్తుల కోసం ఆన్‌లైన్ సేవలు

న్యూస్‌టుడే, పెద్దశంకరంపేట

స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణ జిల్లావ్యాప్తంగా మార్మోగుతోంది.. కేవలం జిల్లాకే కాక దేశమంతటా మాల ధరించి స్వామిని వేడుకుంటూ శబరిగిరీశుడి దర్శనానికి భక్తులు తరలివస్తుంటారు. ఏటా వస్తున్న వారి సంఖ్య పది శాతం వరకు పెరుగుతోందని ఆలయ బోర్డు సైతం ఇటీవల ప్రకటించింది. ముఖ్యంగా దీక్ష చేపట్టిన భక్తులు మకర సంక్రాంతి జ్యోతి దర్శనానికి అధిక సంఖ్యలో వెళ్తుంటారు. వీరంతా యాత్ర వెళ్లేందుకు ఇప్పటి నుంచే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇక అక్కడ కిలోమీటర్ల మేర బారులు, గంటల కొద్దీ నిరీక్షణ, ఇలా ఎంతో కష్టపడితే గానీ మణికంఠుడి దర్శన భాగ్యం కలగదు. ప్రస్తుత వచ్చిన సాంకేతికత మన అవసరాలను తీరుస్తున్నాయి. మన ఇంటి నుంచి ఆన్‌లైన్‌లో టిక్కెట్ నమోదు చేసుకుంటే చాలు. కేవలం 2 నుంచి 5 గంటల్లో స్వామి దర్శనం పూర్తి చేసుకునే అవకాశం ఉంది.

ఎలా నమోదు చేసుకోవాలంటే...

www.sabarimalaq.com అనే వెబ్‌సైట్‌లో మన పేరును నమోదు చేసుకుని టిక్కెట్ పొందాలి. వెబ్‌సైట్‌లోకి వెళ్లగానే వర్చువల్ పేజీ కనిపిస్తుంది. ఇందులో ఇచ్చిన కాలమ్‌లో మీ మెయిల్ ఐడీ, పాస్‌వర్డ్‌ను నమోదు చేయగానే మెయిల్‌కు ఒక కోడ్ వస్తుంది. అది మీకు మాత్రమే తెలుస్తుంది. తర్వాత రెండో లాగిన్‌కు వెళ్లాలి. ఇందులో వారు ఇచ్చిన కోడ్ సంఖ్యను నమోదు చేయాలి. తర్వాత అవసరమైన వివరాలన్నీ నమోదు చేస్తే టిక్కెట్ పొందమని సూచిస్తుంది. పాస్‌పోర్టు ఫోటో ఒకటి, చరవాణి నెంబరు, చిరునామా, గుర్తింపు కార్డుల్లో ఆధార్, డ్రైవింగ్, పాన్‌కార్డు, ఓటరు గుర్తింపు ఇలా ఏదైనా ఒకటి స్కానింగ్‌తో నమోదు చేస్తే చాలు పేరు నమోదవుతుంది. జనవరి 19 వరకు అందుబాటులో ఉన్న టికెట్ల బుకింగ్ టేబుల్ కనిపిస్తుంది. వాటిల్లో మనకిష్టమైన తేదీని, ఏ సమయంలో క్యూలైన్‌లో ప్రవేశించాలనుకుంటున్నారో అడుగుతుంది. వాటిని క్లిక్ చేసి ఎంటర్ కొడితే మనం కోరుకున్న సమయానికి దర్శనం లభిస్తుంది.



వెబ్‌సైట్ పేజీ

ఎలా వెళ్లాలి

మీరు కోరుకున్న సమయానికి రెండు గంటల ముందుగా పంబలోని రమణమూర్తి మండపం వద్దకు చేరాలి. అక్కడ మీ టిక్కెట్‌ను కంప్యూటర్‌లో చెక్ చేసి మిమ్మల్ని ప్రత్యేక క్యూలైన్‌లోకి పంపుతారు. టిక్కెట్ తీసుకునే సమయంలో జత చేసిన ధ్రువీకరణ గుర్తింపుకార్డుల ప్రతుల్లో ఏదో ఒకటి చూపించాల్సి ఉంటుంది. పంబలో వీటినే ప్రధానంగా తనిఖీ చేస్తారు.



మహా నగరంలో.. పల్లె సుగంధం

15ఏళ్లుగా కూరగాయలు కొనని కుటుంబం ● భవనంపై పెంచిన వనం

హైదరాబాద్, న్యూస్‌టుడే

ప్రకృతి అందాలు.. పక్షుల కిలకిలరావాలు.. సహజసిద్ధంగా చెట్లపైనే పండిన పండ్లు.. ఇదంతా ఎక్కడో పల్లెటూరి ముచ్చట అనుకోకండి. కాంక్రీట్ అరణ్యంలా మారిన మన నగర నడిబొడ్డులోని విశేషాలే. పైగా ఒక్క భవనంపైన. ఇంటిపైన 15వందల గజాల స్థలాన్ని సృష్టించుకుని ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు ఆరోగ్యకరమైన పంట పండిస్తున్నారు. మీరూ మీ భవనాన్ని ప్రకృతి నిలయంగా తీర్చిదిద్దాలనుకుంటే కల్యాణ్‌నగర్-1లోని ప్రకృతి ప్రేమికుడు వి.రామరాజు ఇంటికెళ్లాల్సిందే.!

వెంగళరావునగర్ డివిజన్ కల్యాణ్‌నగర్-1 కాలనీ నివాసి రామరాజు 18 ఏళ్లగా తన ఇంటిపైన రకరకాల అలంకార మొక్కలు, కూరగాయలు, పండ్ల చెట్లు పెంచుతున్నారు. దీంతో పక్షుల రాకమొదలైంది. వాటికీ ఆశ్రయం కల్పిస్తూ.. తన ఇంటి ప్రాంగణలో జంతువులనూ పెంచుతున్నారు. ఆ ఇంటి పరిసరాల్లోకి వెళ్లగానే నిజంగా పల్లెటూరికి వచ్చామా అనే అనుభూతి కలుగుతోంది. రామరాజుకు చిన్నతనం నుంచే పక్షులన్నా, మొక్కల పెంపకమన్నా ఎంతో మక్కువ. ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న రోజుల్లో అనేక ప్రదేశాల నుంచి రకరకాల మొక్కలను సేకరించారు. రామరాజు సతీమణి స్వర్ణకుమారితో కలిసి అపురూపంగా పెంచుకుంటున్నారు. 15ఏళ్లుగా బయటి మార్కెట్లలో ఒక్క కూరగాయ కూడా కొనకుండా భవనంపై ఉన్న తోట నుంచి అవసరాలు తీర్చుకుంటున్నారు.

వందల మొక్కలు..

350 కుండీల్లో ఔషధ, పండ్ల , కూరగాయలు, ఆకు కూరల మొక్కలు పెంచుతున్నారు. ఇప్పుడు కొన్ని చెట్లుగా మారాయి. భవనంపైనే పెరిగి కాయలు కాసి. . చెట్టుపైనే పండ్లు పండుతున్నాయి. మునగ, బొప్పాయి, కరివేప, మర్రి, జువ్వి, రావి వంటివి ఓ మోస్తారు చెట్లలా మారాయి. భవనం దెబ్బతినకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఎక్కువ శాతం మొక్కలు, చెట్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కుండీల్లోనే పెట్టారు. నక్షత్రతాబేళ్లు, నత్తలు, చాపలు వీరింట్లో ఉన్నాయి. పిచుకలు, పావురాలు, రామచిలుకలు సహజంగా ఏర్పాటు చేసుకున్న గూళ్లలో దర్శనమిస్తాయి.



మీరూ చేస్తారా.. జాగ్రత్తలు ఇవి

● ఇంటిపై మొక్కలు పెంచినా స్లాబ్‌కి ఎలాంటి సమస్య ఉండదు. ● రామరాజు మొక్కలకు సాయంత్రం నీళ్లు పోస్తారు. భవనంలోకి ఇంక కుండా స్లాబ్‌ను వాటర్ ప్రూఫింగ్ చేయించారు. 17 ఏళ్ల నుంచి ఎక్కడా లీకేజి సమస్య రాలేదు. ● నివాస భవనాల పైకప్పు ఒక చదరపు అడుగుకి 200 కిలోల బరువునైనా తట్టుకునేలా రూపొందిస్తారు. మనం పెంచే మొక్కలు, వాటి మట్టి అంత బరువు తూగదు. అంతకంటే పెద్దఎత్తున కూడా నేరుగా స్లాబ్‌పైనే మట్టిపోసి సాగు చేయవచ్చు కానీ.. ఇంజినీర్ సూచనలు తీసుకోవాలి.

సారవంతమైన మట్టి

సాధారణ మట్టి వల్ల మొక్క అనుకున్నంతగా ప్రతిఫలం ఇవ్వదు. అందుకే ప్రత్యేకంగా మట్టి తయారు చేస్తారు. రామరాజు మూడు మిశ్రమాలతో తనే మట్టి తయారు చేసుకుంటారు. మామూలు మట్టిని కుండీల్లో పోస్తే గట్టిపడుతుంది. దాంతో మొక్కలు పెరగకపోగా చనిపోతాయి. అందుకని మట్టిలో వర్మికంపోస్ట్, పశువుల ఎరువు, కొబ్బరి పీచు మిశ్రమాలు సమభాగంలో కలిపుతారు. మట్టిగుళ్లగా ఉంటుంది. మొక్కల వేళ్లు సులువుగా లోపలికి వెళ్తాయి. కొబ్బరి పీచు లేకపోతే ఇసుకనైనా కలపవచ్చు.



ఇప్పటి వరకు కూరగాయలు కొనలేదు

తమ ఇంటిపై ఆకుకూరలు, కూరగాయలు పెంపకం మొదలు పెట్టిన తరువాత బయట మార్కెట్‌లో కూరగాయలు కొనటం పూర్తిగా మానేశాం. ప్లాస్టిక్, మట్టి, సిమెంట్, కవర్స్‌తో కూడిన చిన్నా, పెద్దా కుండీలున్నాయి. అన్నీ సహజసిద్ధమైన ఎరువులతోనే పండిస్తాం. పండిన కూరగాయులు తమ ఇంటి అవసరాలకు పోగా మిగిలినవి కాలనీలో స్నేహితులకు ఇస్తుంటాం. ఆసక్తి, ఓపిక ఉంటే ప్రతి ఒక్కరు తమ నివాసాల్లో ఇంటి అవసరాలకు సరిపడా కూరగాయలు, ఆకుకూరలు పండించుకోవచ్చు.

– రామరాజు, ప్రకృతి ప్రేమికుడు

రైతు సేవలో ..

ఉద్యోగ విరమణ తర్వాత రామరాజు కిసాన్ ఫోరంలో సభ్యులుగా ఉంటూ వివిధ గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. మరో సంస్థ ద్వారా సొంతూరు భీమవరం సమీప గ్రామాల్లో వ్యవసాయ అభివృద్ధికి, గ్రామాల అభివృద్ధిపై సదస్సులు నిర్వహిస్తుంటారు. ప్రస్తుతం ఇంటి వద్దే 'అక్షర వికాసం' పేరుతో పేద పిల్లలకు ఉచితంగా విద్యను బోధిస్తున్నారు. పిల్లలందరికీ ఉచితంగా నోటు పుస్తకాలు, స్టేషనరీ సామగ్రిని అందిస్తున్నారు. గతేడాది కిసాన్ దివస్ రోజున రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానశాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి నుంచి అవార్డు అందుకున్నారు.



'ఘనంగా' వద్దు.. మనంగానే బతుకుదాం

- వృథా ఖర్చులతో ఆర్థికంగా చితికిపోతున్న కుటుంబాలు
- మహిళా చైతన్యంతోనే సమస్యలకు పరిష్కారం
- పొదుపు పాఠానికి సిద్ధమైన బల్దియా

ఈనాడు, హైదరాబాద్: అప్పుల బాధలు చుట్టుముట్టేందుకు వృథా ఖర్చులే కారణం. వాటిని అదుపులో ఉంచుకుంటే అప్పు చేయాల్సిన అవసరం రాదు. అధిక వడ్డీల సమస్య ఉండదు. సంపాదించిన మొత్తాన్ని వడ్డీ వ్యాపారులకు చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడదు. ఇదే పాఠాన్ని పొదుపు సంఘాల మహిళలకు వివరించి వారు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు జీహెచ్ఎంసీ నడుం బిగించింది. గ్రేటర్‌లోని నాలుగు లక్షలకుపైగా ఉన్న డ్వాక్రా మహిళల్లో అవగాహన తీసుకొస్తామని కమిషనర్ డాక్టర్.బి.జనార్దన్‌రెడ్డి తెలిపారు. ఆర్థిక వృద్ధిలో పేదల పాత్ర పెంచేలా బల్దియా ఆధ్వర్యంలోని పట్టణ సామాజికాభివృద్ధి విభాగం పనిచేస్తుందన్నారు.

హైదరాబాద్ మహానగరపాలక సంస్థ(జీహెచ్ఎంసీ) పరిధిలోని డ్వాక్రా సంఘాలు సామాజిక కార్యక్రమాల్లో విరివిగా పాల్గొంటారు. కాలనీ అభివృద్ధి కార్యక్రమాల నుంచి పేద మహిళలకు పొదుపు సంఘాల్లో సభ్యత్వం ఇవ్వడం, బ్యాంకు రుణాలకు చేయూతనివ్వడం, బతుకమ్మ ఉత్సవాల నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ, నాలాల పరిరక్షణ తదితర కార్యక్రమాల్లో ఆయా సంఘాలు కీలంగా పనిచేస్తున్నాయి. వ్యర్థాలను తడి, పొడిగా వేరు చేయడంపై సుమారు 5 వేల మంది మహిళలు ఇంటింటికి తిరిగి గృహిణులకు అవగాహన కల్పిస్తున్నారు. బ్యాంకు రుణాలను సైతం 95శాతం మంది సమయానికి చెల్లిస్తున్నారని జీహెచ్ఎంసీ చెబుతోంది. అయినప్పటికీ ఇంకా పలు కుటుంబాలు పేదరికంతో బాధపడుతున్నాయని కమిషనర్ జనార్దన్ రెడ్డి తెలిపారు. "వివాహం, ఒడిబియ్యం, పదహారు రోజుల పండగ, శ్రీమంతం, పుట్టినరోజు, అక్షరాభ్యాసం, అన్నప్రాసన, చెవులు కుట్టడం, ఓణీల పండగ, పట్టుపంచెల పండగ" ఇలా అనేక రకాల వేడుకలతోపాటు మధ్యమధ్యలో వచ్చే పండగలకు తెలంగాణ ప్రజలు ఎక్కువ మొత్తంలో ఖర్చు చేస్తారు. ఆయా ఉత్సవాలను ఘనంగా చేయడం వారి గౌరవానికి ప్రతీకగా భావిస్తారు. డబ్బులేకపోతే అప్పు చేసి మరీ ఖర్చు చేస్తారు. తక్కువ సంపాదన ఉండి, అధిక వడ్డీతో అప్పు తీసుకొచ్చినోళ్లు ఆర్థికంగా చితికిపోతున్నారు. నెల జీతం కిస్తీలకు సరిపోవడంతో కుటుంబాన్ని పోషించుకోలేక పిల్లల్ని పనులకు పంపిస్తున్నారు. అయినా అప్పులు తీరవు. వాటిని తీర్చేందుకు మరో చోట అప్పు చేస్తారు. ఇలా అప్పులమీద, అప్పులతో కుటుంబాలు వీధినపడుతున్నాయి. పట్టణ సామాజికాభివృద్ధి విభాగం జరిపిన అనధికార సర్వేలో ఇలాంటి అనేక విషయాలు స్పష్టమయ్యాయి." అని జనార్దన్‌రెడ్డి పేదల స్థితిగతులపై 'ఈనాడు'కు వివరించారు.

యువతకు గుదిబండ కాకూడదు..: ఘనంగా వేడుకలు నిర్వహించుకోవడంకన్నా.. అప్పుల్లేకుండా కుటుంబాన్ని నడిపించడం ముఖ్యమనే సందేశాన్ని డ్వాక్రా సంఘాలకు వివరించేందుకు జీహెచ్ఎంసీ ప్రణాళిక రచించింది. టీఎల్ఎఫ్(టౌన్ లెవల్ ఫెడరేషన్), సీఎల్ఎఫ్(కమ్యూనిటీ లెవల్ ఫెడరేషన్)ల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి సమావేశాలు నిర్వహిస్తామని అధికారులు చెబుతున్నారు. అప్పులు తీర్చలేక పెద్దలు ఆత్మహత్య చేసుకుంటే.. పిల్లలు వాటిని తీర్చలేక అవస్థలు పడుతున్నారనే సందేశాన్ని నిజజీవిత ఉదాహరణలతో వివరిస్తామన్నారు. జాబ్‌మేళా, ఇతరత్రా కార్యక్రమాల్లో కొలువుల కోసం దరఖాస్తు చేసుకుంటున్న యువతలో అలాంటి వాతావరణం నుంచి వచ్చినవారు ఎక్కువగా ఉంటున్నారన్నారు. తల్లిదండ్రుల తప్పిదాలు నేటి తరానికి గుదిబండ కాకూడదని కమిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు. గుజరాత్, మహారాష్ట్రల్లోనూ ఆయా ప్రభుత్వాలు ఇదే తరహా ప్రాజెక్టును అమలు చేసి మంచి విజయాలు నమోదు చేశాయి.

అవకాశాన్ని చేజారనివ్వం!

- ఓయూ ప్రతిష్ఠ కాపాడతామంటున్న విద్యార్థులు
- 'సైన్స్ కాంగ్రెస్'పై న్యాయపోరాటం

ఈనాడు, హైదరాబాద్: ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సదస్సు నిర్వహించే బాధ్యత చేజారడం పట్ల పలు విద్యార్థి సంఘాలు ఆవేదనతో ఉన్నాయి. గతంలో ఎన్నడూ ఇలాంటి అనుభవం ఎదురుకాలేదని చెబుతున్నారు. వాస్తవానికి ఈనెల 3వ తేదీ నుంచి 7వరకు కార్యక్రమం జరగాల్సి ఉంది. సైన్స్ కాంగ్రెస్‌కు ఓయూ ఆతిథ్యం ఇచ్చి ఉంటే దాదాపు రూ.200 కోట్ల వరకు నిధులు సమకూరేవి. వివిధ రకాల ఏర్పాట్ల నిమిత్తం విశ్వవిద్యాలయం ఇప్పటికే సుమారు రూ.5-10 కోట్ల వరకు వెచ్చించింది. సదస్సు నేపథ్యంలో పలు పరీక్షలనూ వాయిదా వేసింది. వసతిగృహాలను ఖాళీ చేయించి మరమ్మతులు చేయించింది. విద్యార్థులు పలు ప్రాజెక్టులను సిద్ధం చేసుకున్నారు. అధ్యాపకులూ సన్నద్ధమయ్యారు. చివరి నిమిషంలో ఓయూలో తప్పించి మణిపూర్‌లో నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడంతో ఇప్పుడు వీరంతా నిరాశకు గురయ్యారు.

ఇప్పటికే చేసిన ఖర్చు సంగతో.. ఓయూలో పీజీ విద్యార్థి మురళి ఇటీవల ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఆ సంఘటన దరిమిలా జరిగిన ఆందోళనలు ప్రస్తుతం సద్దుమణిగాయి. ఇక కొన్ని రోజులుగా సమ్మెలు చేస్తున్న ఉద్యోగులూ విరమించారు. అయినా ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్(ఇస్కా) వారు సదస్సు అవకాశాన్ని ఉస్మానియాకు కల్పించకపోవడం పట్ల కొందరు విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఉస్మానియా చేసిన ఖర్చుల విషయంపై ఇస్కా భరోసా ఇవ్వకపోవడం ఓయూ అధికారులను ఆగ్రహానికి గురిచేసింది. విద్యార్థులూ ఆవేదనలో ఉన్నారు. ఈ విషయంలో పరిశోధక విద్యార్థులు సోమగాని కిరణ్‌కుమార్, పసుపుల విజయ్‌కుమార్‌లు హైకోర్టును ఆశ్రయించారు. సదస్సుకి సంబంధించి ఆధారాలు సమర్పించాలని, తదుపరి విచారణను జనవరి 23కి కోర్టు వాయిదా వేసింది.

ఆధారాలు సేకరించే పనిలో..: వందేళ్లు పూర్తి చేసుకున్న అరుదైన విశ్వవిద్యాలయాల్లో ఉస్మానియా ఒకటి. శతాబ్ది ఉత్సవాల తరుణంలోనే ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ నిర్వహించే అరుదైన అవకాశం దక్కింది. దాదాపు 20 ఏళ్ల తర్వాత దక్కిన ఈ అవకాశం ఇప్పుడు చేజారిపోవడం ఉస్మానియా ప్రతిష్ఠపైన, తదుపరి జరిగే కార్యక్రమాలపైనా పడుతుందని విద్యార్థులు అంటున్నారు. దీనిపై న్యాయపోరాటం చేస్తామని వివరిస్తున్నారు. సదస్సుకి సంబంధించి హైకోర్టు అడిగిన ఆధారాలు సేకరించే పనిలో విద్యార్థులు నిమగ్నమయ్యారు. మణిపూర్‌తో పోల్చితే అన్నింటిలో మెరుగ్గా ఉన్న ఉస్మానియాకు అవకాశం ఇవ్వాలని.. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు స్పందించాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

107 పోయె.. 3 రోజులు వచ్చే!

చకచకా పాస్‌పోర్టు ● సాంకేతికతతో తక్షణం పోలీస్ విచారణ పూర్తి

ఈనాడు, హైదరాబాద్

సాధారణంగా పాస్‌పోర్టు ప్రక్రియ పేరెత్తగానే అబ్బో! చాలా కష్టం.. పోలీసు విచారణ పూర్తయి అది చేతికి రావాలంటే నెలలు కరగాల్సిందే! అన్న అభిప్రాయం ఉండేది. కనీసం నెలన్నర పాటు ఆశ వదులుకోవాల్సి వచ్చేది. రాజధాని పోలీసులు ఎప్పుడైతే ఆ ప్రక్రియను సులభతరం చేశారో దరఖాస్తుదారులే అబ్బురపోయే రీతిలో పరిస్థితి మారిపోయింది. పాస్‌పోర్టు జారీలో కీలకమైన పోలీస్ విచారణ ప్రక్రియను కేవలం మూడు నుంచి నాలుగు రోజుల్లో పూర్తి చేస్తున్నారు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని చేతిలో ట్యాబ్‌లను పట్టుకొని విచారణను వేగవంతం చేయగలిగారు. గత ఏడాది ఏకంగా 2.76లక్షల దరఖాస్తుల విచారణను పూర్తి చేసి ప్రశంసలందుకున్నారు.


గతయేడాది 2.76లక్షల దరఖాస్తులకు మోక్షం

సైబరాబాద్‌లో బీజం

ప్రస్తుతం పాస్‌పోర్టు జారీకి పోలీస్ విచారణ ప్రక్రియ పూర్తి చేసేందుకు హైదరాబాద్ స్పెషల్ బ్రాంచ్ పోలీసులు 4 రోజుల సమయమే తీసుకుంటున్నారు. సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలో అయితే మరో రోజు తక్కువే. విచారణ చేసే క్షేత్రస్థాయి సిబ్బందికి హ్యాండ్ హెల్డ్ డివైజ్(పామ్‌టాప్)లు ఇవ్వడంతో పని సులువైంది. ఉమ్మడి సైబరాబాద్ కమిషనరేట్‌లో 2015లోనే అప్పటి కమిషనర్ సీవీ ఆనంద్ కృషితో ఇది సాధ్యమైంది. అప్పట్లో విచారణ సగటు సమయం 13 రోజులుగా ఉండగా మూడు రోజులకే తగ్గించే దిశగా ఆనంద్ చర్యలు తీసుకున్నారు. ఎస్బీ సిబ్బందికి పామ్‌టాప్‌లు అందజేశారు. 'వెరీఫాస్ట్' విధానంగా దీనికి నామకరణం చేశారు. దీంతో ఆశాజనక ఫలితాలు కనిపించాయి. హైదరాబాద్ కమిషనరేట్‌లోనూ ఇదే తరహా విచారణ ప్రక్రియను ప్రారంభించారు. ఇది కేంద్ర హోంశాఖ అధికారుల దృష్టిని ఆకర్షించింది. అప్పటి ప్రధాన పాస్‌పోర్టు అధికారి ముక్తేశ్ పరదేశీ సీవీ ఆనంద్‌తో భేటీ అయ్యారు. దేశమంతటా ఈ ప్రక్రియను అమలు చేసేలా అప్పటి నుంచే ప్రయత్నాలు మొదలయ్యాయి. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ లెక్కల ప్రకారం ప్రస్తుతం పాస్‌పోర్టు జారీకి పోలీస్ విచారణ ప్రక్రియను పూర్తిచేస్తున్న సగటు రోజులు 21. ఒకప్పుడు ఇది 107 రోజులుగా ఉండేది. ఇప్పుడు మరింతగా కుదించి 3 రోజులకే పూర్తిచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

పెరుగుతున్న దరఖాస్తులు

2014లో హైదరాబాద్‌లో 1,09,975, సైబరాబాద్‌లో 1,03,488 దరఖాస్తుల విచారణ పూర్తి చేశారు. తర్వాతి ఏడాది నుంచి పాస్‌పోర్టుల జారీ మరింత ఊపందుకుంది. 2017లో మూడు కమిషనరేట్ల పరిధిలో 2.76లక్షల దరఖాస్తుల విచారణ పూర్తయింది.



పారదర్శకతకు పెద్దపీట...

ఈ వేగిరం వల్ల దరఖాస్తుదారులకు సమయం కలిసిరావడంతో పాటు మరో అంశంలోనూ లాభించింది. ఒకప్పుడు విచారణకు వచ్చే సిబ్బందికి దరఖాస్తుదారు రూ.500-2000 వరకు ముట్టచెప్పాల్సి వచ్చేది. ఇదంతా అనధికారకమే అయినా ఇవ్వకపోతే ఎక్కడ కొర్రీలు పెడతారో అనే భయంతో ఉండేవారు. వెరీఫాస్ట్ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో 'సిటిజన్ ఫీడ్‌బ్యాక్ సెంటర్లు' (పౌర అభిప్రాయసేకరణ కేంద్రాలు) అందుబాటులోకి వచ్చాయి. వీటి సిబ్బంది ఎక్కువగా ఎస్బీ దరఖాస్తుల విచారణపైనే దృష్టి కేంద్రీకరిస్తున్నారు. దరఖాస్తుదారులకు నేరుగా ఫోన్ చేసి విచారణ సిబ్బంది డబ్బులేమైనా అడిగారా? అని ఆరా తీస్తున్నారు. దీని వల్ల ఎస్బీ సిబ్బంది అప్రమత్తంగా ఉండడంతోపాటు దరఖాస్తుదారులకూ కలిసివస్తోంది.

2017లో ఇలా	కమిషనరేట్ ఎస్బీ సిబ్బంది విచారించిన పాస్‌పోర్టు దరఖాస్తులు	హైదరాబాద్	సైబరాబాద్	రాచకొండ
		1.35లక్షలు	66,624	74,261



శివారులో 'గుట్కా'యనం!

● పొరుగు రాష్ట్రాల నుంచి రూ.కోట్లలో దిగుమతి
● నిఘా ఉంచినప్పుడే చిక్కుతున్న అక్రమార్కులు

ఈనాడు, హైదరాబాద్

శివారు ప్రాంతాల మీదుగా గుట్కా అక్రమ రవాణా దందా యథేచ్ఛగా సాగిపోతోంది. పోలీసులు నిఘా ఉంచి పట్టుకున్న కొన్ని సందర్భాల్లోనే అక్రమార్కుల బండారం బయటపడుతోంది. లేదంటే దొంగ దందా మూడు లారీలు.. ఆరు గుట్కా సంచులుగా ఉరుకులు పెడుతోంది. పొరుగు రాష్ట్రాల్లోనూ నిషేధం అమల్లో ఉన్నా నిఘా పటిష్ఠంగా లేకపోవడాన్ని ఆసరాగా చేసుకొని రూ.కోట్ల విలువైన సరకును ఇక్కడికి దిగుమతి చేస్తున్నారు. లారీల్లో సరకుల మాటున గుట్కా సంచుల్ని దొంగచాటుగా తీసుకొస్తూ రూ.లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు. కొందరైతే ఏకంగా శివార్లలో అడ్డాలు ఏర్పాటు చేసుకొని మరీ దందా నిర్వహిస్తున్న సంగతి ఇటీవల వెలుగు చూసింది. తాజాగా రెండు రోజుల క్రితం రూ.1.4 కోట్ల విలువైన సరకును శంషాబాద్ ఎస్వోటీ పోలీసులు పట్టుకోవడం చర్చనీయాంశమైంది.

రెండు మూడింతల కిరాయి

సాధారణంగా లారీల డ్రైవర్లు తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల నుంచి టమాటాలు, ఇతర కూరగాయల్ని మహారాష్ట్ర, కర్ణాటకలకు ఎగుమతి చేస్తుంటారు. తిరిగి వచ్చేటప్పుడు ఖాళీగా రావడం ఎందుకనుకొని ఇలా గుట్కా సంచుల్ని, గుట్కా తయారీకి వినియోగించే ముడిసామగ్రి తీసుకొస్తున్నారు. కొందరు డ్రైవర్లు యజమానుల ఒత్తిడి మేరకు ఈ దందా చేస్తుండగా.. మరికొందరు తమంతట తాముగా ఈ అడ్డదారిని ఎంచుకుంటున్నారు. తిరుగు ప్రయాణంలో సాధారణంగా ఇచ్చే కిరాయికి అదనంగా రెట్టింపు లేదంటే మూడింతలు వస్తుండటంతో మొగ్గు చూపుతున్నారు. ఒక్కో లారీ గుట్కాను రహస్యంగా దిగుమతి చేస్తే రూ.30-50 లక్షలు గిట్టుబాటు అవుతుండటంతో అక్రమార్కులు ఈ అడ్డగోలు సంపాదనకు రుచిమరిగారు. ఆ మధ్య మొయినాబాద్‌లో ఒకే లారీ కొన్ని రోజుల వ్యవధిలోనే రెండుసార్లు చిక్కడాన్ని బట్టి అక్రమార్కులు ఎలా తెగించారో అర్థం చేసుకోవచ్చు. తరచూ లారీల లోడులను తీసుకొస్తున్న కొందరు వికారాబాద్‌లో ఓ అడ్డాను ఏర్పాటు చేసుకొని దందా సాగించారు. కర్ణాటక, మహారాష్ట్ర నుంచి తీసుకొచ్చిన గుట్కాను తొలుత ఆ అడ్డాలో డంప్ చేయడం... తర్వాత కావాల్సిన ప్రాంతాలకు తరలించడం పరిపాటైంది. శంషాబాద్ ఎస్వోటీ పోలీసులు నిఘా ఉంచడంతో గత ఆదివారం రూ.కోటిన్నర విలువైన గుట్కా చిక్కింది. టమాటా లోడు లారీని కర్ణాటక తీసుకెళ్లిన డ్రైవర్ తిరిగి వచ్చేటప్పుడు ఈ సరకును తీసుకొచ్చాడు. పైన టమాటాలను ఉంచి లోపల గుట్కా దాచాడు. ఎస్వోటీ పోలీసులు ఈ అక్రమాన్ని వెలుగులోకి తీసుకురాగలిగారు.

గుట్కాకూ 'కోలార్'

కర్ణాటక, మహారాష్ట్రల్లో ఏ గోదాముల్లో గుట్కాను తయారు చేస్తున్నారు? నిల్వ ఉంచుతారు? అనేది ఇక్కడి లారీల డ్రైవర్లకు తెలియనివ్వడం లేదు. గుట్కా కావాలనుకుని అక్కడి ముఠాల్ని చరవాణిలో సంప్రదిస్తే చాలు గుట్టుగా దందా చక్కబెట్టేస్తుంటారు. ఇటీవల పోలీసుల నిఘాకు చిక్కిన లారీల డ్రైవర్లను విచారిస్తే కర్ణాటకలోని కోలార్ పరిసరాల్లో నుంచి గుట్కా తీసుకొచ్చినట్లు తేలింది. అక్కడి రహస్య స్థావరాల గురించి మాత్రం ఇక్కడి లారీ డ్రైవర్ల దగ్గర నుంచి సమాచారం లభించడం లేదని ఓ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. లారీలు కోలార్ శివారుల్లోకి వెళ్లాక అక్కడి ముఠాలకు సంబంధించిన వ్యక్తులే వాటిని స్వాధీనం చేసుకుంటున్నారు. అనంతరం రహస్య స్థావరాల దగ్గరకు తీసుకెళ్లి గుట్కా లోడుతో తీసుకొచ్చి తిరిగి ఊరి బయటే ఇక్కడి డ్రైవర్లకు అప్పగిస్తుంటారు. ఒకవేళ ఇక్కడ లారీ చిక్కినా తమ ఆనుపానులు తెలియకుండా ఉండేందుకు ఈ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఒక్కో లారీ లోడు సరకును పోలీసులకు చిక్కకుండా గమ్యస్థానం చేర్చగలిగితే దాదాపు రూ.అరకోటి వరకు గిట్టుబాటు అవుతుండటంతో వ్యాపారులు తెగించి చేస్తున్నారు. అక్కడ రూ.5కు లభించే గుట్కా సాచెట్లను ఇక్కడ రెట్టింపు/మూడింతల ధరకు విక్రయిస్తుండటంతో అక్రమార్జనకు మొగ్గు చూపుతున్నారు.

కాబట్టే.. ఆడాలి కబడ్డీ!

కూతతో ఊపిరికి ఊతం

కొవ్వు కరిగి.. కండ పెరిగే వ్యాయామం

ఈనాడు - హైదరాబాద్

కబడ్డీ కూత పెడితే.. ఊపిరికి ఊతమిచ్చినట్టే అని వ్యాయామ నిపుణులు చెబుతున్నారు. తెలుగువారి రాష్ట్ర క్రీడ అయిన కబడ్డీ ఎన్నో ఆటలకంటే భిన్నమైనది. ఇన్నాళ్లు కూతకీ సమయం విధించినా.. కూత ప్రారంభించినప్పుడు గుండె నిండా ఊపిరి పీల్చుకొని ప్రత్యర్థిని తాకి.. ఒక పాయింట్ తీసుకువచ్చే ఈ క్రీడలో ప్రత్యర్థి ఎత్తులను చిత్తు చేసి విజయం సాధించే క్రమంలో అటు బుద్ధి కుశలత, ఇటు శారీరక సామర్థ్యం ఒకేసారి సమకూరుతుంది. గ్రామీణ క్రీడగా పేరుగాంచి ఇప్పుడు ప్రోకబడ్డీగా మారి.. ఐపీఎల్‌తో పోటీపడి.. క్రికెట్‌కంటే ఎక్కువ పేరు సంపాదించిన క్రీడగా గుర్తింపు పొందుతోంది. యోగా, కుస్తీ, తాడు ఆటల సమ్మిళిత రూపమే కబడ్డీ అని కోచ్ చంద్రమోహన్ చెబుతున్నారు. ఈ ఆటలో పరుగెత్తడం, దూకటం ఎదుటి వారిని ఏమార్చి తప్పించుకోవడం రెప్పపాటులో వ్యూహాన్ని మార్చే నేర్పు ఉన్న ఆటగా ప్రసిద్ధి చెందింది.

శారీరక దారుఢ్యం..

కబడ్డీ ఆడాలంటే బోలెడంత ఉత్సాహం, శక్తి కావాలి. ఎదుటివారిని సవాలు చేయడంతో పాటు అందుకు తగిన రీతిలో తమ బలాన్ని నిరూపించుకోవాల్సి ఆట ఇది. కుస్తీ మాదిరిగానే ప్రత్యర్థిని ఒడుపుగా పట్టుకుని లాగడంతోబాటు అవసరమైతే ప్రత్యర్థుల పట్టును ఒడుపుగా వదిలించుకుని పోవాలి. ఈ ఆటలో కూత పెట్టడంతో ఊపిరితిత్తులకు ప్రాణం పోసినట్టవుతుందని డా.సుభాష్ తెలిపారు. ఊపిరి బిగబట్టడం.. గట్టిగా ఊపిరి పీల్చుకొని కూత మొదలుపెట్టడం ఇలా శరీరానికి కావాల్సిన వ్యాయామాలన్నీ తోడవుతాయి.

ఆలోచన.. ఆచరణ ఒకేసారి..

ఈ ఆటలో వేగం ఉంటుంది. పదునైన వ్యూహాన్ని ఆలోచించి.. ఆ క్షణంలోనే అమలు చేసే వేగం ఉండాలి. ఓవైపు ఊపిరి మీద దృష్టి సారించి కూతను కొనసాగిస్తూనే ప్రత్యర్థుల వ్యూహాన్ని గుర్తించి తగిన రీతిలో నిర్ణయం తీసుకోవాలి. వేగంగా తిరగటం వల్ల కండరాల మధ్య చక్కని సమన్వయం మెరుగుపడుతుంది. రెప్పపాటు కాలంలో కదులుతున్న దిశను మార్చటాన్నే లాఘవం అంటాం. ప్రత్యర్థుల నుంచి తప్పించుకుకోవడంతోపాటు వారిని కంగారు పెట్టి తుర్రుమనే క్రమంలో ఆటగాడు ఎక్కువ వేగంతో ఊహించని దిశగా కదులుతాడు. భంగిమ మార్చినప్పుడల్లా ఆ ప్రభావం తుంటి, మోకాలు, వెన్నుపూస, భుజాలు, మెడ తదితర భాగాల మీద ఉంటుంది. ఆటగాళ్ల మధ్య చక్కని సమన్వయం, చివరి వరకూ తమ పట్టును నిలుపుకొనేందుకు కావల్సిన సమతుల్యత రెండూ ఆట విజయంలో కీలకపాత్ర పోషిస్తాయి. దీనివల్ల ఆటగాళ్లకు నాయకత్వ లక్షణాలతోపాటు క్లిష్టమైన సమయంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలనే అంశంపై స్పష్టత వస్తుంది.



నిర్ణయాలు తీసుకోవడం అలవడుతుంది..

కూతకు వెళ్లిన ఆటగాడు 20 నుంచి 30 సెకన్లలో తిరిగి ఏదో ఒక ఫలితంగా తిరిగి రావాల్సి ఉంటుంది. అంటే క్షణ కాలంలో నిర్ణయం తీసుకోవాలి. దీంతో నిర్ణయం తీసుకునే వెసులుబాటు లభిస్తుంది. ఓవైపు ప్రత్యర్థిని తన చర్యలతో నిలువరిస్తూనే మరోవైపు ఏడుగురిని ఎదుర్కోవాలంటే ధైర్యం, నేర్పు, తగినంత శారీరక సామర్థ్యం కావాలి. అందుకే ఈ ఆటాడేవారికి ఆపత్కాలంలోనూ మేలైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం సిద్ధిస్తుంది. కబడ్డీ ఆటతో సగటున 120 నుంచి 160 సార్లు గుండె కొట్టుకోవటం వల్ల ఆట ముగిసే సమయానికి సుమారు 400 నుంచి 700 కేలరీలు ఖర్చవుతాయని ఓ క్రీడా సంస్థ జరిపిన సర్వేలో వెల్లడైంది.



ఒకసారి ఆడితే 300 క్యాలరీలు కరుగుతాయి..

కబడ్డీ ఆటపై ఎన్ఐఎన్ శాస్త్రీయ పరిశోధన చేసింది. అరగంటపాటు కబడ్డీ ఆడితే.. 300 క్యాలరీలు కరుగుతాయని ఎన్ఐఎన్ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఓపిగ్గా కూతను కొనసాగిస్తూనే ఎదుటివారిని తాకే అవకాశం కోసం అటూ ఇటూ చక్కర్లు కొట్టాలి. ఆ అంశాల వల్ల కబడ్డీ ఆటగాళ్లకు శ్వాసవేగం పెరుగుతుంది. దీనివల్ల ఊపిరితిత్తుల సామర్థ్యం రెట్టింపై తగినంత ప్రాణవాయువు అందుతుంది. లయబద్ధంగా సాగే కూత ఓరకంగా ప్రాణాయామంతో సమానమైన ఫలితాన్నిస్తుంది. కబడ్డీ ఆడేవారిలో బయటికి కనిపించే అవయవాలతోపాటు అంతర్గత అవయవాల పనితీరూ మెరుగుపడుతుందని పరిశోధకులు చెబుతున్నారు.

BANK EXAMS
REASONING

In the last few years reasoning section has seen major changes. The difficulty level in reasoning section has tremendously increased, and it has been increasing year on year by introducing new models. Earlier this section used to be considered as the scoring area where in students could easily score around 20 questions from these topics which were regular feature in the paper. (Coded inequalities (5), Coding decoding (5), Input and output (5), Syllogisms (5)).

ప్రతిభ

'yap lap map' would mean...?

After the introduction of prelims and mains, the regular models in the above said scoring topics were shifted to prelims. Very few questions, that too new and different questions from these topics were given in the mains. Thus making it very difficult for the students to score in this reasoning section. Today, let us discuss about the latest changes in the reasoning section.

CODED INEQUALITIES

(Old Pattern):

Model-I:

Some statements given followed by two or three conclusions. For example:

1. Statement: E > A = B ≥ C ≤ H > N

Conclusions: I. E > N II. C < E

Solution:

As two opposite symbols are there between E and N, no relation can be established between E and N. So, I does not follow. From the statements as E > C is true, obviously C < E also follows. So, only conclusion II follows.

Model-II:

In this model, the meanings for the symbols will be given. First we should convert the symbols according to their meanings and then start solving the questions.

For example:

A@B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A # B means 'A is neither greater nor smaller than B'

A $ B means 'A is not smaller than B'

A © B means 'A is neither smaller nor equal to B'

1. Statements: E$V, K#V, K©P, W@P, W#X

Conclusions: (i) X ★ V (ii) W # K

Solution:

Here @ stands for ≤, ★ stands for <, # stands for =, $ stands for ≥, © stands for >.

Statements: E ≥ V, K = V, K > P, W ≤ P, W = X.

Conclusions: (i) X < V (ii) W = K

By combining the above statements, we get

E ≥ V = K > P ≥ W = X

From this as V > X follows ⇒ X < V also follows

As K > W follows W = K does not follow.

New Pattern

Now let us discuss in detail about the new patterns in this topic. The major differences between the old pattern and new pattern is that in the old pattern we used to have a set of 5 questions but where as in the new pattern each question is of a different type and that to at the most only 2 or 3 questions used to be given.

For example:

1. Which of the following elements replace the question marks in that order in the given expressions to make the expressions A ≤ B and B > C definitely true?

? ≤ ? = ? < ? ≥ ? ≥ ?

1) D, A, C, E, B, F 2) F, B, E, C, A, D
3) C, D, E, B, F, A 4) D, C, B, E, A, F
5) D, C, E, F, B, A

Solution:

For these type of questions students should always go through each choice, making it time consuming.



Writer:
G.Shashi Kumar
Subject Expert

From Choice (1) A ≤ B is false as there are two opposite symbols between A and B it cannot be the answer.

Choice (2) if false, as two opposite symbols are there, no relation can be established.

Choice (3), C ≤ D = E < B ≥ F ≥ A, from this A ≤ B as well as B > C both follow.

Ans: Choice (3)

2. Which of the following symbols replace the question marks in that order in the given expressions to make expressions K < V and Z ≥ S definitely true?

U ? W ? S ? K ? Z ? V

1) >, ≥, =, <, ≤ 2) ≤, <, =, ≥, <
3) ≥, >, =, ≤, < 4) <, ≤, =, ≥, <
5) =, ≤, <, ≥, >

Solution:

From Choice (1), K < V is true but Z ≥ S is false.

From Choice (2) no relation can be established between K and V

From Choice (3), both the conclusions K < V and Z ≥ S are true.

Ans: Choice (3)

3. Which of the following set of symbols should replace the question marks in that order in the given expression in order to make the expressions X > S and A ≤ X are definitely false?

"T ≥ S ? V ≥ X; S = L ≤ D ? A"

1) >, = 2) ≥, > 3) <, ≥
4) ≥, = 5) None

Solution:

From Choice (1), we have

T ≥ S > V ≥ X, S = L ≤ D = A

Combining the two statements

X ≤ V < S = L ≤ D = A

From this both the conclusions X > S and A ≤ X are definitely false.

Ans: Choice (1)

Set - 1

This model is a combination of model-II of the old pattern and model-I of new pattern.

For example:

A @ B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A $ B means 'A is neither smaller than nor equal to B'

A % B means 'A is not smaller than B'

A # B means 'A is neither greater than nor smaller than B'

1. Which symbol should come in place of question mark (?) in the given expression so as to make the conclusion D ★ O definitely true?

N $ O % M ? P % D ★ Q

1) # 2) % 3) $ 4) ★ 5) @

Solution:

In this @ means ≤, ★ means <, $ means >, % means ≥ and # means =



First one should convert the statements according to the information given,

N ≥ O ≥ M ? P ≥ D < Q

D ★ O means D < O, in order to make D < O true the symbol that has to be replaced is $.

Ans: Choice (3)

2. In which of the following statements both the conclusions A $ D and F @ B definitely false?

1) B % M # F ★ A $ Q # D
2) D $ F # A $ L # K % B
3) M $ F @ D @ B # K ★ A
4) D % Q $ F # A @ B @ T
5) None of these

Solution:

The conclusions A > D and F ≤ B should be definitely false.

From (1), we have A > D is true. So (1) cannot be the answer.

From (2), we have A < D and F > B, hence the conclusions A > D and F ≤ B definitely false.

Ans: Choice (2)

CODING & DECODING

(Old Pattern):

In this topic one can witness huge variation from one exam to the next examination. Some surprise element is being introduced every time, let us have a glance through these changes.

Earlier this model used to be a regular feature in the bank exams where the students can rely upon this model for five marks.

For example:

According to a certain code,

	Sentences	Codes
1	focus on your goal	lap tap cap gap
2	successful people have goal	sap pap lap zap
3	people depends on happiness	gap sap yap map
4	your happiness have memories	pap nap tap yap

1. 'Focus have memories' would be written as

1) sap pap tap 2) cap lap yap
3) pap map cap 4) map zap nap
5) pap nap cap

Solution:

Comparing (1) & (2), the code for 'goal' is 'lap'. From (1) & (3), the code for 'on' is 'gap'. From (1) & (4) the code for 'your' is 'tap'. From (1) the code for 'focus' is 'cap'.

Similarly, we can find the codes for the other words. The codes for the remaining words is as follows: people-sap, have-pap, successful-zap, happiness-yap, depends-map, memories-nap.

The code for 'Focus have memories' is 'cap pap nap'.

Ans: Choice (5)

2. 'yap lap map' would mean

1) happiness on goal
2) people goal happiness
3) successful depends focus
4) goal depends happiness
5) None of these

Solution:

'yap lap map' is the code for 'happiness goal depends'.

Ans: Choice (4)

Condition based:

This model is frequently given in clerical examinations.

In this some elements will be given in row-I, and their corresponding codes in row-II.

Below this table some conditions will be given followed by questions.

Study the following information carefully and answer the questions given below it.

Digits in the numbers are to be coded as follows:

Digit	4	7	1	8	2	6	0	9	3	5
Code	W	R	Q	M	D	U	K	E	Z	I

Following conditions are to be observed:

(i) If the first digit is even and the last digit is odd-prime, they are to be coded as # and © respectively.

(ii) If the first digit is odd and the last digit is zero, then they are coded as & and @.

(iii) If '0' is preceeded by even and followed by prime then '0' is coded as ★ and the codes of first and last digits in the number will interchange.

(iv) If '0' is preceeded by odd (non-prime) and followed by even (non-prime) then '0' is coded as '$' and the codes of first and last digits in the number will interchange.

Note:

★ 0 (Zero) is not considered as either even or odd.

★ If no condition is being followed then the codes for the digits are according to the given table.

1. 20375826

1) #KZRIMD© 2) U★ZRIMDD
3) UKZRIMDD 4) D★ZRIMDU 5) None

Solution:

This satisfies condition (iii), hence the code for 20375826 is U★ZRIMDD.

Ans: Choice (2)

2. 35724910

1) ZIRDWEQ& 2) @IRDWEQ&
3) &IRDWEQ@ 4) &IRDWEQK 5) None

Solution:

This satisfies condition (ii), hence the code for 35724910 is &IRDWEQ@.

Ans: Choice (3)

(To be continued...)

టీఆర్‌టీ-2017

సోషల్ (చరిత్ర)

మొగలుల సామ్రాజ్యం

1. బాబర్‌కి, రాణా సంగ్రామ్‌సింగ్‌కి మధ్య జరిగిన యుద్ధం ఏది?
1) చందేరి యుద్ధం 2) మొదటి పానిపట్టు యుద్ధం
3) గోగ్రా యుద్ధం 4) కాణ్వా యుద్ధం

2. భారతదేశంలో మొగలుల పరిపాలనా కాలాన్ని గుర్తించండి.
1) క్రీ.శ. 1526-1857 2) క్రీ.శ. 1206-1526
3) క్రీ.శ. 1605- 1857 4) క్రీ.శ. 1556-1707

3. బాబర్‌ను భారతదేశంపై దండయాత్రకు ఆహ్వానించిన పంజాబ్ గవర్నర్ ఎవరు?
1) ఇబ్రహీం లోడి 2) మహ్మద్ లోడి
3) నస్రత్ షా 4) దౌలత్‌ఖాన్ లోడి

4. బాబరునామా గ్రంథ రచయిత?
1) అబ్దుల్ హమీద్ లహరీ 2) గుల్‌బదన్ బేగం
3) అబుల్ ఫజల్ 4) బాబర్

5. బాబర్ భారతదేశంపైకి దండెత్తేనాటికి దక్షిణ భారతదేశంలో ఉన్న గొప్ప హిందూ రాజ్యం ఏది?
1) విజయనగరం 2) యాదవ
3) రెడ్డి రాజులు 4) కాకతీయులు

6. హుమయూన్ జీవిత చరిత్ర 'హుమయూన్ నామా' గ్రంథ రచయిత?
1) అబ్దుల్ హమీద్ లహరీ 2) హుమయూన్
3) అబుల్ ఫజల్ 4) గుల్‌బదన్ బేగం

7. క్రీ.శ. 1526 లో బాబర్ భారతదేశంపై దండెత్తేనాటికి ఢిల్లీని పరిపాలిస్తున్న సుల్తాన్?
1) ఇబ్రహీంలోడి 2) మహ్మద్ లోడి
3) సికిందర్ లోడి 4) దౌలత్‌ఖాన్ లోడి

8. బాబర్ ఏ యుద్ధాన్ని జీహద్‌గా ప్రకటించాడు?
1) కాణ్వా యుద్ధం 2) మొదటి పానిపట్టు యుద్ధం
3) గోగ్రా యుద్ధం 4) చందేరి యుద్ధం

9. షేర్షా అసలు పేరు?
1) ఫరీద్ 2) జహీరుద్దీన్
3) ఘాజీమాలిక్ 4) జునాఖాన్

10. హుమాయూన్ అంటే..?
1) అదృష్టవంతుడు 2) పండితుడు
3) తెలివైనవాడు 4) గొప్పవీరుడు

11. క్రీ.శ. 1564 లో అక్బర్‌తో వీరోచితంగా పోరాటంచేసి మరణించిన గోండ్వానా పాలకురాలు?
1) రాణి దుర్గావతి 2) రాణి పద్మిని
3) రాణి భాయి 4) చాంద్‌బీబీ

12. షేర్షా క్రీ.శ 1545 లో ఏ దుర్గాన్ని ముట్టడించే యత్నంలో మరణించాడు?
1) కలింజర్ 2) గ్వాలియర్ 3) చౌసా 4) కనౌజ్

13. షేర్షా తన రాజ్యాన్ని ఏ విధంగా విభజించాడు?
1) సర్కార్ 2) ఇక్తా 3) మిజీలీ 4) సుభా

14. రైతులకు పట్టాలిచ్చి, రైతుల నుంచి కబూలియత్‌లను స్వీకరించిన ముస్లిం పాలకుడు?
1) హుమయూన్ 2) బాబర్
3) అక్బర్ 4) షేర్షా

15. పరిపాలనలో అక్బర్‌కి మార్గదర్శకుడు?
1) షేర్షా 2) బాబర్
3) రాజా బీర్బల్ 4) సముద్రగుప్తుడు

16. ప్రభుత్వ ఉద్యోగులను బదిలీ చేసే ఆచారాన్ని ప్రవేశపెట్టింది?
1) షేర్షా 2) అల్లావుద్దీన్ ఖిల్జీ
3) మహ్మద్ బీన్ తుగ్లక్ 4) అక్బర్

17. భారతదేశంలో పౌర పరిపాలన విధానానికి రూపకల్పన చేసిన తొలి భారతీయ ముస్లిం చక్రవర్తి?
1) అక్బర్ 2) బాబర్
3) షేర్షా 4) షాజహాన్

18. అక్బర్ తన తండ్రి హుమయూన్ మరణించే నాటికి ఏ ప్రాంతానికి గవర్నర్‌గా ఉన్నాడు?
1) పంజాబ్ 2) సింధు 3) దక్కన్ 4) బెంగాల్

19. అక్బర్ ఎవరిని 'ఖాన్ బాబా' అని ప్రేమగా పిలిచేవాడు?
1) షేర్ సలీం చిష్టి 2) సలీం
3) రాజా బీర్బల్ 4) బైరాంఖాన్

★ సిక్కు జాతి రాజ్య స్థాపకుడు?
1) రంజిత్ సింగ్ 2) అర్జున్ సింగ్
3) గోవింద్ సింగ్ 4) గురునానక్ **జవాబు: 4**

★ జహంగీర్ చేతిలో ప్రాణాలు పోగొట్టుకున్న సిక్కు మత గురువు?
1) తేజ్‌బహదూర్ 2) అర్జున్‌సింగ్
3) గోవిందసింగ్ 4) గురు అంగద్ **జవాబు: 2**

ప్రతిభ

అక్బర్ రూపొందించిన సైనిక విధానం ఏది..?



రచయిత
అమరనేని కృష్ణ
విషయ నిపుణులు

20. షేర్షా ప్రవేశపెట్టిన భూమిశిస్తు విధానం ఏది?
1) రైత్వారీ విధానం 2) జబ్తి పద్ధతి
3) మహల్వారీ విధానం 4) జమీందారీ విధానం

21. అక్బర్ కాలం నాటి సంగీత విద్వాంసుల్లో "మేఘ మల్హార్"లో గానం చేసి వర్షాలు కురిపించగల వ్యక్తి?
1) తాన్‌సేన్ 2) బాజ్ బహదూర్
3) అబ్దుల్ హమీద్ లహరీ 4) అమీర్ ఖుస్రూ

22. అక్బర్ రూపొందించిన సైనిక విధానం?
1) మున్సబ్‌దారీ 2) సుబేదారీ
3) జబ్తి పద్ధతి 4) బందోబస్తు విధానం

23. హిందువులపై జిజియా పన్నును అక్బర్ తొలగించిన సంవత్సరం?
1) 1563 2) 1562 3) 1564 4) 1565

24. అక్బర్ క్రీ.శ. 1582 లో దీన్ - ఇ - ఇలాహి అనే మతాన్ని స్థాపించి, దానికి ప్రధానాచార్యుడిగా ఎవరిని నియమించాడు?
1) అబుల్ ఫజల్ 2) అబ్దుల్ లతీఫ్
3) షేక్ ముబారక్ 4) అబుల్ ఫైజీ

25. రసగంగాధరం అనే అలంకార శాస్త్రాన్ని, గంగానదిని స్తుతిస్తూ గంగాలహరి అనే మహాకావ్యాన్ని రచించింది ఎవరు?
1) కవి ఆచార్య సరస్వతి 2) దారాషుకోవ్
3) సుందర దాస్ 4) జగన్నాథ పండితుడు

26. క్రీ.శ. 1611 లో మెహరున్నీసాను వివాహమాడిన జహంగీర్ ఆమెకు ఏమని పేరు పెట్టాడు?
1) నూర్జహాన్ 2) జోదాభాయ్
3) మన్‌బాయి 4) ముంతాజ్ బేగం

27. షాజహాన్ పరిపాలన కాలాన్ని స్వర్ణయుగంగా వర్ణించిన చరిత్రకారులు?
1) ఎలిఫెన్‌స్టన్ 2) హంటర్
3) 1, 2 4) వి.ఎ.స్మిత్

28. సింహాసనం అధిష్ఠించిన వెంటనే ప్రజలకు ఉపయోగపడే 12 రాజాజ్ఞలు జారీచేసి, ఆగ్రాలో న్యాయగంటను ఏర్పాటు చేసింది?
1) అక్బర్ 2) హుమయూన్
3) జహంగీర్ 4) షాజహాన్

29. షాజహాన్ కుమారుల్లో పారశీక, సంస్కృత భాషల్లో గొప్ప పాండిత్యం ఉన్న వ్యక్తి?
1) మురాద్ 2) దారాషుకోవ్
3) ఔరంగజేబ్ 4) షుజా

30. పరిశుద్ధ శాసనాలు జారీచేసిన నాణేలపై ఖలీమా ముద్రించి, జరోకా దర్శనాలను రద్దు చేసిన మొగల్ చక్రవర్తి?
1) బాబర్ 2) అక్బర్
3) ఔరంగజేబ్ 4) హుమయూన్

31. ప్రస్తుతం పాత ఢిల్లీగా పేర్కొంటున్న నగరాన్ని నిర్మించింది?
1) అక్బర్ 2) బాబర్
3) ఔరంగజేబ్ 4) షాజహాన్

32. విగ్రహారాధనకు ఆలవాలమైన భారతదేశాన్ని ముస్లిం రాజ్యంగా మార్చడమే తన విధానమని ప్రకటించిన మొగల్ చక్రవర్తి?
1) జహంగీర్ 2) బాబర్
3) హుమయూన్ 4) ఔరంగజేబ్

33. షాజహాన్ ఆస్థాన చరిత్రకారుడు?
1) ఇనాయత్ ఖాన్ 2) అబ్దుల్ హమీద్ లహరీ
3) 1, 2 4) అబుల్ హసన్

34. షాజహాన్ 22 సంవత్సరాలు శ్రమించి తాజ్‌మహల్ నిర్మాణాన్ని పూర్తి చేయించాడు. దీని ప్రధాన శిల్పి?



1) ఉస్తాద్ అహ్మద్
2) ఉస్తాద్ ఉమర్
3) ఉస్తాద్ రహమాన్ 4) ఉస్తాద్ షఫీ

35. ఔరంగజేబ్ సమాధి ఎక్కడ ఉంది?
1) ఔరంగాబాద్ 2) దౌలతాబాద్
3) కల్యాణి 4) బీజాపూర్

36. అక్బర్ సంరక్షకుడు ఎవరు?
1) దాదాజీ కొండదేవ్ 2) మాలిక్ కాఫర్
3) బైరాంఖాన్ 4) అబుల్ ఫజల్

37. ఔరంగజేబ్ మత విధానానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన రాజపుత్ర నాయకుడు?
1) దుర్గాదాసు 2) రాణా ప్రతాప్
3) రాజా జైసింగ్ 4) రాణా అమర్ సింగ్

38. శివాజీతో ఔరంగజేబ్ సేనాని రాజా జైసింగ్ చేసుకున్న ఒప్పందం?
1) పూనా ఒప్పందం 2) ఆగ్రా ఒప్పందం
3) సూరత్ సంధి 4) పురంధర్ సంధి

39. ఔరంగజేబ్ ఏ సిక్కు మత గురువును చంపించాడు?
1) గురుతేజ్ బహదూర్ 2) గురు అర్జున్‌సింగ్
3) గురునానక్ 4) గురుగోవింద్ సింగ్

40. షాజహాన్ అసలు పేరు?
1) ఖుర్రం 2) సలీం 3) ఫరీద్ 4) అలంగీర్

41. ఔరంగజేబ్‌కి వ్యతిరేకంగా పోరాడిన మహారాష్ట్రులకు నాయకత్వం వహించింది?
1) దుర్గాదాసు 2) శివాజీ
3) గీతాదాసు 4) రామదాసు

42. మొగలుల చరిత్రలో ఎవరి పాలనా కాలాన్ని స్వర్ణయుగంగా పేర్కొంటారు?
1) అక్బర్ కాలం 2) షాజహాన్ కాలం
3) హుమయూన్ కాలం 4) ఔరంగజేబ్ కాలం

43. మొగల్ చక్రవర్తుల వరుసక్రమం?
1) బాబర్, హుమయూన్, అక్బర్, జహంగీర్
2) బాబర్, అక్బర్, హుమయూన్, జహంగీర్,
3) బాబర్, హుమయూన్, జహంగీర్, అక్బర్
4) అక్బర్, బాబర్, హుమయూన్, జహంగీర్

44. ప్రజల నైతిక జీవనాన్ని గమనించడానికి 'ముతావాసిబ్' అనే అధికారులను నియమించింది ఎవరు?
1) షాజహాన్ 2) అక్బర్
3) ఔరంగజేబ్ 4) షేర్షా

45. భూమి శిస్తు విధాన రూపకల్పనలో అక్బర్‌కు సహాయపడింది?
1) రాజా మాన్‌సింగ్ 2) రాజా జైసింగ్
3) రాజా అమర్‌సింగ్ 4) రాజా తోడర్‌మల్

46. ఫతేపూర్ సిక్రీలో సర్వమతాల వారి కోసం నిర్మించిన ప్రార్థనా మందిరం ఏది?
1) పంచమహల్ 2) జోద్‌భాయ్ భవనం
3) బులంద్ దర్వాజా 4) ఇబాదత్ ఖానా

47. ఢిల్లీలో పురానా ఖిల్లా నిర్మాత?
1) హుమయూన్ 2) షేర్షా
3) ఔరంగజేబ్ 4) షాజహాన్

48. గ్రాండ్ ట్రంక్ రోడ్లను నిర్మించింది?
1) అక్బర్ 2) షేర్షా 3) ఔరంగజేబ్ 4) బాబర్

49. షేర్షా సమాధి ఎక్కడ ఉంది?
1) ఢిల్లీ 2) ఫతేపూర్ సిక్రీ
3) లాహోర్ 4) సస్రాం

50. షాజహాన్ ముంతాజ్ మహల్ జ్ఞాపకార్థం నిర్మించిన తాజ్‌మహల్ ఏ నది ఒడ్డున ఉంది?
1) యమునా 2) గంగా 3) సోన్ 4) సరస్వతి

51. మొగలుల కాలం నాటి పరిశ్రమ కేంద్రాల్లో సరైనవి గుర్తించండి.
1) రాగి పరిశ్రమ - ఢిల్లీ
2) ఇత్తడి పరిశ్రమ - బెనారస్
3) వస్త్ర పరిశ్రమ - ఢాకా, అహ్మదాబాద్
4) పైవన్నీ

52. మొగల్ కట్టడాల లక్షణాలు?
1) గుండ్రటి డోమ్‌లు, స్తంభాలు
2) ఇస్లాం మతస్థుల వాస్తు - హిందువుల శిల్పకళ
3) కట్టడం ముందు ఖాళీ స్థలాలు 4) పైవన్నీ

53. అక్బర్ హాల్దీఘాట్ యుద్ధంలో ఎవరిని ఓడించాడు?
1) రాణా సంగ్రామసింగ్ 2) రాణా ప్రతాప్‌సింగ్
3) రాణా అమర్‌సింగ్ 4) రాణా ఉదయ్‌సింగ్

54. నిరక్షరాస్యుడైన మొగల్ చక్రవర్తి?
1) అక్బర్ 2) బాబర్
3) ఔరంగజేబ్ 4) జహంగీర్

55. బాబర్‌కు సమకాలీనుడైన విజయనగర రాజు?
1) రెండో దేవరాయలు 2) మొదటి దేవరాయలు
3) అళియ రామరాయలు 4) శ్రీకృష్ణ దేవరాయలు

56. శివాజీ రాజ్యానికి ఏమని పేరు?
1) స్వరాజ్యం 2) మహారాష్ట్ర
3) మైదానం 4) మహారాజ్యం

57. జహంగీర్ అసలు పేరు?
1) ఫరీద్ 2) ఖుర్రం 3) ఖుస్రూ 4) సలీం

58. ఆగ్రా కోటలో ధర్మగంటను ఏర్పాటు చేసిన మొగల్ రాజు?
1) జహంగీర్ 2) షాజహాన్ 3) అక్బర్ 4) బాబర్

59. శివాజీ సమకాలీకుడైన మొగల్ చక్రవర్తి ఎవరు?
1) షాజహాన్ 2) అక్బర్
3) జహంగీర్ 4) ఔరంగజేబ్

60. శివాజీ ఏ దుర్గంపై తొలి దండయాత్ర చేశాడు?
1) తోరూ 2) పురంధర్ 3) కొంకణ 4) చకన్

61. శివాజీ మంత్రి మండలి పేరు?
1) అష్ట ప్రధానులు 2) అష్ట దిగ్గజాలు
3) అష్ట నాయకులు 4) అష్ట దివానులు

62. శివాజీ క్రీ.శ. 1674 లో ఛత్రపతిగా పట్టాభిషేకం చేసుకున్న ప్రదేశం?
1) రాయగఢ్ 2) పురంధర్
3) సింహగఢ్ 4) ప్రతాప్‌గఢ్

63. మరాఠీ భాష ద్వారా మహారాష్ట్రులను ఏకం చేసిన వారు?
1) తుకారాం, వామన్ పండిట్ 2) ఏక్‌నాథ్
3) నామదేవ్, సమర్థ రామదాసు 4) పై వారందరూ

జవాబులు


1-4	14-4	27-3	40-1	53-2
2-1	15-1	28-3	41-2	54-1
3-4	16-1	29-2	42-2	55-4
4-4	17-3	30-3	43-1	56-1
5-1	18-1	31-4	44-3	57-4
6-4	19-4	32-4	45-4	58-1
7-1	20-1	33-3	46-4	59-4
8-1	21-1	34-1	47-2	60-1
9-1	22-1	35-2	48-2	61-1
10-1	23-3	36-3	49-4	62-1
11-1	24-1	37-1	50-1	63-4
12-1	25-4	38-4	51-4	
13-1	26-1	39-1	52-4	

హాయ్! బుజ్జీ!!

నేర్చుకుందాం!


ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

honest - ఆనెస్ట్
honor - ఆనర్





ఈ చెట్లకు సిగ్గెక్కువ!



నేలపై నెర్రలు ఏర్పడటం చూశాం కానీ ఇదేంటీ చెట్ల మధ్య పగుళ్లు కనిపిస్తున్నాయి' అనుకుంటారు ఈ ఫొటోల్ని చూసినవారెవరైనా. దీనికి కారణం చెట్లకున్న ఓ గమ్మత్తయిన తీరు. దీన్ని 'క్రౌన్ షైనెస్' అని పిలుస్తారు.

✦ ఈ స్వభావం వల్లే చెట్లు ఒకదాన్నొకటి 'అంటను ముట్టను' అన్నట్లు భలేగా పెరుగుతాయి. గుబుర్లు గుబుర్లుగా, చెట్ల కొమ్మలన్నీ దట్టమైన ఆకులతో ఉన్నా పక్క చెట్టుకు తగలకుండా ఉంటాయి. అందుకే ఈ వృక్షాల పందిర్లపైన చివర్లో సన్నని కాలువల్లా ఖాళీ స్థలం కనిపించేస్తుంది. చూడ్డానికి ఎవరో గీసిన చిత్రలేఖనంలా గమ్మత్తుగా అనిపిస్తుంది. అందుకే ఫొటోగ్రాఫర్లు కూడా కింది నుంచి వీటి అందాల్ని కెమెరాల్లో బంధించడానికి ఆసక్తి చూపిస్తుంటారు.

✦ ఎక్కువగా మలేషియా, ఇండోనేషియా దేశాల్లోని అడవుల్లో డ్రయోబలనొప్స్, యూకలిప్టస్ వంటి కొన్ని రకాల జాతి చెట్లలో చూడొచ్చు ఈ తీరు.

✦ మొదటిసారిగా 1920లో చెట్లలోని ఈ క్రౌన్ షైనెస్ గురించి ప్రపంచానికి తెలిసింది.

✦ టచ్ మి నాట్ అన్నట్లు చెట్లలో ఈ వింతేంటో అన్న దానిపై భిన్నమైన కారణాలున్నాయి అంటూ చెబుతున్నారు పరిశోధకులు. ఒకటేమో... ఆకులు తినే ఓ రకమైన పురుగులు ఒక చెట్టు నుంచి మరో చెట్టుపైకి చేరకుండా ఉండటానికే ఈ చెట్లు ఇలా ఖాళీ స్థలాల్ని వదులుతూ పెరుగుతాయని. రెండోదేమో ఒక చెట్టు ఆకులు మరో చెట్టుకు తగలకుండా, చెట్ల కిరణజన్యసంయోగ క్రియకు అడ్డు రాకుండా ఉండటానికేనని.

✦ కారణం కచ్చితంగా తెలియకపోయినా ఈ స్వభావంతో అందర్నీ ఆకట్టుకుంటున్నాయీ చెట్లు.

సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్

కనుక్కోండి!


ఒకే దేశం ఉన్న ఏకైక ఖండం ఆస్ట్రేలియా మాత్రమే అని మనకు తెలుసు. ఇక్కడున్న మ్యాప్‌ను సరిగ్గా చూడండి. మన దేశం కింద శ్రీలంక ఎలా ఉంటుందో, సరిగ్గా ఆస్ట్రేలియా కింద కూడా ఓ భూభాగం ఉంది. అయితే ఇది ప్రత్యేక దేశం కాదు. ఆస్ట్రేలియాలోని ఓ రాష్ట్రం. అయితే దాని పేరేంటో చెప్పుకోండి?



పూర్తి చేస్తారా?

గడుల సాయంతో మిగతా బొమ్మని పూర్తి చేసి రంగులేయండి





స్కూల్ సవాల్

మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?

1. హరిత విప్లవ పితామహుడెవరు?
2. ఆర్య సమాజాన్ని స్థాపించిందెవరు?
3. మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?



- ఆకల శ్రీధాత్రి, తొమ్మిదో తరగతి



- ఎంఎస్‌విఐఆర్ ఉత్తేజ్, ఏడో తరగతి, కె.వి.ఎస్, విజయనగరం

జవాబులు: స్కూల్ సవాల్:
1. ఎంఎస్ స్వామినాథన్
2. స్వామి దయానంద సరస్వతి
3. ఆర్యభట్ట
సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్: టాస్మేనియా

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు ప్రధాన కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501512
email: hb.eenadu@gmail.com

ఆణిముత్యం

మన సుగుణం మనల్ని రాజును చేస్తే,
మన మూర్ఖత్వం మనల్ని బానిసల్ని చేస్తుంది
– ఆస్కార్ వైల్డ్

అవునా!



● హిప్పోలు మనిషికంటే వేగంగా పరిగెడతాయి.



● కప్పలు నీరు తాగవు. వాటి చర్మం నుంచే దాన్ని లోపలికి గ్రహిస్తాయి.



● అంత శరీర ఆకారంతో ఉండే ఏనుగులకు చిన్న తేనెటీగల్ని చూస్తే చెప్పలేనంత భయమట.

● కొన్ని ఉడుతలు పిల్లల్ని వదిలి పెట్టేస్తుంటాయి. అలాంటప్పుడు వేరే ఉడుత వాటి బాధ్యత తీసుకుంటుంది.





● సాలీళ్లు ఎగరలేవు, దూకుతాయంతే.


సమావేశంలో మాట్లాడుతున్న యాదగిరి, నేతలు

'అరెస్టు శోచనీయం'

వెల్దుర్తి: వర్గీకరణ కోసం శాంతియుతంగా పోరాటం చేస్తూ అన్ని వర్గాల సామాజిక న్యాయానికి పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను రాష్ట్ర ప్రభుత్వ అకారణంగా అరెస్టు చేయడం శోచనీయమని సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మాసాయిపేట యాదగిరి అన్నారు. గురువారం వెల్దుర్తిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చిన భాజపా ప్రభుత్వం మాట తప్పిందని విమర్శించారు. వర్గీకరణకు అనుకూలంగా శాసనసభలో తీర్మానం చేయించిన ముఖ్యమంత్రి కేసీఆర్ అఖిలపక్షం నాయకులను దిల్లీకి తీసుకెళ్తామని ఇచ్చిన హామీ పట్ల కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. వర్గీకరణ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడుతున్న నాటకాలను అందరూ గమనిస్తున్నారని, ఇలాగే ఉంటే ప్రభుత్వాలకు తగిన సమయంలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సంఘం జిల్లా కార్యదర్శి చెట్లపల్లి యాదగిరి, నాయకులు జాజల రత్నయ్య, సిద్ధయ్య, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

సిద్దిపేట అర్బన్: స్వామి వివేకానంద 155వ జయంతిని పురస్కరించుకొని ఏబీవీపీ ఆధ్వర్యంలో యువక్రాంతి యువజన వారోత్సవాలు నిర్వహిస్తున్నామని సంఘం నగర కార్యదర్శి గిరీశ్ తెలిపారు. సిద్దిపేటలో గురువారం సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సిద్దిపేటలోని డిగ్రీ కళాశాల మైదానంలో అన్ని డిగ్రీ కళాశాలల విద్యార్థులకు ఈ నెల 8న వాలీబాల్, వ్యాసరచన, రంగోలి పోటీలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: పనుల్లో ఆటంకాల నివారణకు గణపతిని ఎలా పూజించాలి? రైతులకు లాభాన్నిచ్చే వ్యవసాయ వాస్తు నియమాలు.. 8-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: లాహిరి లాహిరి లాహిరిలో.. (హరికృష్ణ, భానుప్రియ).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా ఆనపకాయకుర్మా', మీ చేతివంట 'సోయాకాజూకర్రీ', 'వెజ్ కోకోనట్ పలావు', జస్ట్ ఎ మినిట్ 'చిక్కుడు గింజల ఛాట్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: సైసై సయ్యారే (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: 100% కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 నేను..తను రిపీట్
01:15 ప్రేమిస్తే చుక్కలు చూపిస్తా రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామా
03:30 పటాస్ పంచెస్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామా
08:00 క్రాక్ కిడ్స్
09:00 పటాస్
09:30 ఢీజే
09:45 స్టే..పూలిష్
10:00 ఈ-జంక్షన్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస – (ఉ.6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా. 10:00)
- ★ అమృతం: తృణ ధాన్యాలు (ఉ.8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ. 01:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా ? (ఉ. 9:30)
- ★ హోమియో – మోనోపాజ్ కంటే ముందు నొప్పులు (మ.2:00, రా.7:00)
- ★ సుఖజీవనం (ఉ.10:00)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు – 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు – 1. పొడిబారిన కళ్ళు - తీసుకోవలసిన జాగ్రత్తలు, 2. మన శరీరం మీద మద్యం ప్రభావం, 3. అల్లం తీసుకోవడం ఎప్పుడు మంచిది కాదు (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవి – అజీర్తి సమస్యలు (ఉ.11:00)
- ★ డా. ఈటీవి – జనరల్ హెల్త్ (ఉ.11:15)
- ★ డా. ఈటీవి – శ్వాసకోశ సమస్యలు (మ.3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవి – ఎముక ఆరోగ్యం - కీళ్లవాతం (మ. 3:45, రా. 7:45).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ , 7-00: సన్‌రైజ్ సినిమా: మోసగాడు, (శోభన్‌బాబు, శ్రీదేవి) 10-00: మార్నింగ్ షో: భలే అబ్బాయిలు (కృష్ణ, కె.ఆర్.విజయ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ధర్మక్షేత్రం (బాలకృష్ణ, దివ్యభారతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ముసుగుదొంగ, (సుమన్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పెద్దకొడుకు (శోభన్‌బాబు, కాంచన), 10-00: సెకండ్ షో: 47 రోజులు (చిరంజీవి, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలి శెనగల పుదీనా బ్రౌన్ రైస్ & క్యారెట్ కీన్వా మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - మిక్స్డ్ గ్రీన్ ఓట్స్ కబాబ్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - పంచ్ ఖద్యా, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - రైస్ సేమ్యా చికెన్ బిర్యాని, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - స్వీట్ కార్న్ బంగాళదుంప బేల్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లేవర్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఎండురొయ్యల పొట్లకూర, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - తలకాయ కూర & షికమ్ పూరీ కబాబ్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - కోకోనట్ ఫింగర్స్, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - వెల్లుల్లి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: మా ఊరి రుచులు - గ్రీన్ చిల్లీ చికెన్ & బ్రెడ్ గులాబ్ జామున్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, చిట్టినగర్, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సంతోషిమాతా ఆలయం, సూర్యాపేట, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 05-01-2018

SVBC — ఉదయం: 05-30 తిరుప్పావై + గోదాస్తుతి, 06-30 తిరుప్పావై + గోదాస్తుతి + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు - (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 లైవ్ డయల్ యువర్ ఈ.ఓ., 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కళ్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జితబ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ శ్రీ పద్మావతి అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 04-00 శ్రీ లలితా సహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + లైవ్ ఎస్.డి. సేవ తిరుచానూరు, - తిరుచానూరు, 06-00 ఎస్.డి. సేవ - తిరుచానూరు, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం +శ్రీనివాస గద్యం + అలివేలుమంగ నామావళి 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు, భక్తుల అనుభవాలు, 08-30 మల్లిఖార్జున సుప్రభాతం - శ్రీ చాగంటి, 09-00 ఆలయదర్శనం, 09-30 శివమహాపురాణం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీలక్ష్మీ సహస్రం 6-30 శ్రీకనకధారస్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రీలలితా సహస్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతిస్వరూపా అయ్యప్ప 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధార స్తోత్రం, 05-30 శ్రీలలితాసహస్రం, 6-00 శ్రీ లక్ష్మీసహస్రం, **రాత్రి:** 7-00 భక్తి విశేషాలు 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగద్గీత 9-00 త్యాగయ్య (డాక్యుమెంటరీ), 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11.00 గోదామృతం.

ZEE తెలుగు — ఉదయం: 06-30 ఎంజాయ్ ఎవ్రీడే లైఫ్ 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: కొత్తబంగారులోకం, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం, 03-30 కల్యాణ వైభోగం, **సాయంత్రం:** 04-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా , 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా (రిపీట్).

maa — ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కోడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం (రిపీట్), 02-30 సినిమా: మల్లన్న, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 సినిమా: సింహా.

GEMINI — ఉదయం: 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 సినిమా: పెళ్లైన కొత్తలో, 11-30 నాగిని, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ 12-30 చక్రవాకం, 01-00 నందిని, 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: శంఖం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: పెళ్లైన కొత్తలో...

HBO — ఉదయం: 06-00 ది నేక్డ్ గన్ : ఫ్రం ద ఫైల్స్ ఆఫ్ పోలీస్ స్క్వాడ్, 07-01 ఇన్‌సెప్షన్, 09-42 జాక్ ద జయంట్ స్లేయర్, 11-46 మడగాస్కర్, **మధ్యాహ్నం:** 01-14 బ్యాట్‌మేన్ × సూపర్‌మేన్ : డాన్ ఆఫ్ జస్టిస్, 03-58 ది అకౌంటెంట్, **సాయంత్రం:** 06-11 ట్రాన్స్‌ఫార్మర్స్ : డార్క్ ఆఫ్ ది మూన్, **రాత్రి:** 09-00 స్నూక్స్: ది గ్రేటర్ గుడ్.

ఆధార్ ఉంటేనే ఎరువులు!

ఎరువులు, విత్తనాల కొనుగోలుకు ఇకనుండి ఆధార్ తప్పనిసరి. ఈపోస్ యంత్రంతోనే ఎరువులను విక్రయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జనవరి 2018 నుండి ఇది అమలులోకి వచ్చింది. అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు మెదక్ జిల్లా నర్సాపూర్ ఏడీఏ సురేఖ, మండల వ్యవసాయాధికారి వెంకటేష్ తెలిపారు. ఇందు కోసం సహకార సంఘాలు, ప్రవేటు దుకాణాల యజమానులకు ఈపోస్ యంత్రంపై శిక్షణ ఇచ్చి వాటిని ఎలా వాడాలో తెలిపారు. దీంతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని వారు తెలిపారు.

అధిక ధరలను నియంత్రించవచ్చు. రైతులకు ఇచ్చే రాయితీ విత్తనాలు ఎరువులు పక్కదారి పట్టకుండా కేవలం అర్హులకు మాత్రమే చేరుతాయి. రైతులు వరి, మొక్కజొన్న, జొన్న, చెరకు, వేరుశనగ, శనగ, పెసర, మినుము తదితర పంటలను సాగు చేస్తారు. కాని ఎరువుల కోసం దుకాణాల వద్దకు వెళితే కొందరు వ్యాపారులు కృత్రిమ కొరతను సృష్టించి రైతులను అనేక ఇబ్బందులు కలుగజేస్తున్నారు. దీంతో ప్రభుత్వం ఇచ్చే రాయితీ పక్కదారి పడుతోందని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం, ఆధార్‌కార్డు చూపించి కొనుగోలు చేయాలని నిర్ణయించింది. దీంతోపాటు రైతు పేరు ఈపోస్ యంత్రంలో నమోదు చేయాలి. అక్కడ రైతు వేలిముద్ర తప్పక వేయాల్సి ఉంటుంది. దీంతో చాలావరకు అవినీతిని నియంత్రించవచ్చు.


ఈపోస్ యంత్రంతో ఎరువులు కొనుగోలు చేస్తున్న యువరైతు

ఎరువులకు ఆధార్‌కార్డు అనుసంధానం తప్పని అయ్యింది. సహకార సంఘాలు, ప్రవేటు ఎరువుల దుకాణాలకు ఈపోస్ యంత్రాలు తప్పనిసరిగా ఉండాలి. రైతు ఎంత కొనుగోలు చేశారు. వాటిధరలు అన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. అధిక ధరలకు విక్రయించే ఎరువుల దుకాణదారుల ఆటలు సాగవు. రైతులకు సరఫరా చేసే డీఏపి, యూరియా రాయితీలు పక్కదారి పట్టవు. ఇప్పటికే ఎరువులు విక్రయించే దుకాణాలలో ఈపోస్ యంత్రాలను ఏర్పాటు చేసుకున్నారు.

– న్యూస్‌టుడే, నర్సాపూర్ రూరల్ (మెదక్ జిల్లా)

నువ్వు సాగులో జాగ్రత్తలు

వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ నీటి తడులతో సాగుచేసే పంటలలో నువ్వు పంట ప్రధానమైనది. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో నువ్వులను విత్తుకుని తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో అధిక రాబడి పొందేందుకు ఈ పంట ఉపకరిస్తుంది. కాగా నువ్వులో వచ్చే తెగుళ్లు, వాటి నివారణ పద్ధతులను వ్యవసాయ అధికారులు వివరించారు.

ఆకుమచ్చ తెగులు

గాలిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ తెగులు వ్యాపిస్తుంది. ఆల్టర్నేరియా అనే శిలీంద్రం వల్ల ఆకులు, కాండం, కాయల మీద గోధుమరంగు మచ్చలు కనిపిస్తాయి. ముదురు గోధుమరంగు చిన్న చిన్న వలయాకారపు మచ్చలు ఆకంతా వ్యాపించి ఆకులు ఎండి రాలిపోతాయి. దీని నివారణకు కిలో విత్తనాలకు 2 గ్రా. కార్బండిజంతో విత్తనశుద్ధి చేసుకుని విత్తుకోవాలి. పంట దశలో ఈ తెగులు కనిపిస్తే 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా ఒక గ్రాము కార్బండిజమ్‌ను లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో 2, 3 సార్లు పిచికారీ చేయాలి.

బూడిద తెగులు

ఈ తెగులు ఎరిసెఫె అనే శిలీంద్రం వల్ల సోకుతుంది. లేత ఆకులపై తెల్లటి బూడిదతో కూడిన మచ్చలు ఏర్పడతాయి. తెగులు ఆశించిన ఆకులు పసుపు వర్ణంలోకి మారి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం పొడి కలిపి ఆకులు తడిచేటట్లు పిచికారీ చేయాలి.

వెర్రి తెగులు: ఈ తెగులు పూత సమయంలో ఆశిస్తుంది. ఇది సోకిన మొక్కల్లో ఆకులు చిన్నవిగా మారి పువ్వులోని భాగాలన్నీ ఆకుల మాదిరిగా రాలిపోయి కాయలు ఏర్పడవు. దీపపు పురుగుల ద్వారా ఒక మొక్క నుంచి ఇంకొక మొక్కకు వ్యాధి వ్యాప్తి చెందుతుంది. నివారణకు తెగులును తట్టుకునే చందన, హిమ రకాలను ఎంపిక చేసుకోవాలి. తెగులు సోకిన మొక్కలను పీకి తగులబెట్టాలి. దీపపు పురుగుల నివారణకు లీటరు నీటికి 2 మి.లీ. డైమిథోయేట్ కలిపి పిచికారీ చేయాలి.

వేరు, కాండంకుళ్లు తెగులు

ఇది సోకిన మొక్కలు పసుపు వర్ణంలోకి మారి కాండం మీద నల్లని చారలు కనిపిస్తాయి. వేర్లు కూడా కుళ్లిపోతాయి. ఈ తెగులును కలుగచేసే శిలీంద్రం భూమిలో, విత్తనాలు, పంట అవశేషాలపై జీవిస్తుంది. నివారణకు పంటమార్పిడి పద్ధతి పాటించాలి. పంట అవశేషాలను కాల్చివేయాలి. కిలో విత్తనాలకు 3 గ్రా. కాప్టాన్, 3 గ్రా. మాంకోజెబ్ కలిపి శుద్ధిచేసి విత్తుకోవాలి. లీటరు నీటికి ఒక గ్రాము కార్బండిజమ్ కలిపి మొక్కల మొదళ్లు తడపాలి.





క్రీడలను ప్రారంభిస్తున్న మున్సిపల్ ఛైర్మన్, ఓఎస్డీ, జిల్లా బీసీ సంక్షేమ అధికారి, తదితరులు..., పరుగు పందెంలో బాలికలు

ఉప్పొంగి ఎగిసింది క్రీడావని

అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో ఎంపిక పోటీలు



షాట్‌పుట్ పోటీలో..

సిద్దిపేట టౌన్: జిల్లాలోని వివిధ ప్రాంతాల క్రీడాకారులతో సిద్దిపేట డిగ్రీ కళాశాల మైదానం సందడిగా మారింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల బాలబాలికల రాకతో నూతనోత్సాహం నెలకొంది. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కళాశాల మైదానంలో గురువారం జిల్లాస్థాయి సబ్ జూనియర్ అండర్-10, 12, 14 విభాగాల్లో ఎంపికలు, టోర్నీ చేపట్టారు. ఈ సందర్భంగా 60, 80, 100, 200, 300, 400, 600, 800 మీటర్ల పరుగుపందెం, లాంగ్‌జంప్, హైజంప్, షాట్‌పుట్ పోటీలు ఆసక్తిగా సాగాయి. సంఘం జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్ నేతృత్వంలో చేపట్టిన ఈ పోటీలను మున్సిపల్ ఛైర్మన్ రాజనర్సు, ఓఎస్డీ బాలరాజు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి రాంరెడ్డి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వెంకటస్వామి క్రీడా నివేదిక సమర్పించారు. వ్యాయామోపాధ్యాయులు రామేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు, ఉప్పలయ్య, అశోక్, రాంనర్సయ్య, మల్లేశం, రంగనాథ్ పర్యవేక్షించారు. దాదాపు 920 మంది బాలలు పాల్గొన్నారు.

ప్రథములు వీరే..

పరుగుపందెంలో జె.లోకేశ్, నితిన్, పూజిత, స్ఫూర్తి, నరేశ్, చందు, శ్రుతి, మనస్విని, దీక్షిత్‌రాజు, కె.శ్రీనివాస్, ఆర్.శ్రీనివాస్, నందిని, వైష్ణవి, వెన్నెల.. లాంగ్‌జంప్‌లో హర్షిత్‌బాబు, నరేశ్, స్వప్న, అరవింద్.. షాట్‌పుట్‌లో నరేశ్, వసుంధర, కె.శ్రీను, హర్షిత విజేతలుగా నిలిచారు. హైదరాబాద్ గచ్చిబౌలిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారు. ఈ నెల 8, 9 తేదీల్లో ఆ పోటీలు జరుగుతాయి.



హాజరైన క్రీడాకారులు

ఈనాడు-ఈటీవీ తెలంగాణ నిర్వహిస్తున్న
ముత్యాల ముగ్గుల పోటీ జనవరి, 3, 2018 విజేతలు

1. కె. శారద, హైదరాబాద్; 2. పరిణిత సాయి, ఖమ్మం; 3. తాళ్ల నర్మద, మంచిర్యాల; 4. ఎల్. మీనా, బిచ్కుంద; 5. డి. మల్లీశ్వరి, కొత్తగూడెం; 6. బి. లావణ్య, హైదరాబాద్; 7. ఈ. వాణి, మంచిర్యాల; 8. ఎన్. శారద, జన్నారం; 9. ఎ. హరిత, హైదరాబాద్; 10. అలేఖ్య, బెల్లంపల్లి, మంచిర్యాల. విజేతల వివరాలు ఈనాడు డాట్‌నెట్ చూడవచ్చు.

స్వయం ఉపాధి కల్పనకు కృషి



వస్త్రాన్ని పరిశీలిస్తున్న ఉప సభాపతి పద్మ, కౌన్సిలర్లు

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం మెదక్‌లో మహిళలకు స్వయం ఉపాధి కల్పనకు చర్యలు తీసుకోనున్నట్లు ఉప సభాపతి పద్మా దేవేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం మెదక్ మున్సిపల్ పాలకవర్గంతో కలిసి ఆమె హైదరాబాద్ గాజుల రామారంలోని అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యుయర్స్ ఆఫ్ ఇండియా (ఎలీప్) ఆధ్వర్యంలో కొనసాగుతున్న పలు ఉపాధి యూనిట్లను సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఉప సభాపతి మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, టీఎస్ ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వెంటనే అనుమతులు జారీ చేస్తోందని వివరించారు. మెదక్‌లో ఎలీప్ ఆధ్వర్యంలో కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఉప సభాపతి, సంస్థ నిర్వాహకురాలు రమాదేవిని కోరగా ఆమె అందుకు అంగీకరించారు. ఈ సందర్భంగా ఉప సభాపతి, పురపాలిక అధ్యక్షులు మల్లికార్జున్ గౌడ్, ఉపాధ్యక్షులు అశోక్, కౌన్సిలర్లు జె.గాయత్రి, చంద్రకళ, విజయలక్ష్మి, ఎ.గాయత్రి, యశోద, లక్ష్మి, రాధ, బి.సులోచన, వి.సులోచన, మల్లేశం, శ్రీనివాస్, నర్సింలు చీరలపై డిజైన్లు, జనపనార సంచులు, బిస్కట్లు, చిప్స్ తయారీ, కాగితాలతో సంచుల తయారీ యూనిట్లను సందర్శించారు. ఆయా యూనిట్లలో వాటి తయారీ విధానం, ఉపాధి ఏ మేరకు కల్పిస్తున్నారనే విషయాలను వారిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, పీఆర్పీ సునీత, తెరాస నాయకులు ఉన్నారు.

'గీతం'లో సంప్రదాయ దినోత్సవం



పటాన్‌చెరు, న్యూస్‌టుడే : పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం సంప్రదాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రాంగణంలో సంప్రదాయ వస్త్రాలు ధరించి ర్యాలీ జరిపారు. క్యాట్‌వాక్ ప్రదర్శించారు. యువతీ యువకులు పోటీపడి దుస్తులు ధరించినట్లు కనిపించింది. హైదరాబాద్ బిజినెస్ స్కూల్ విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామీణ వంటకాలతో విందులు చేశారు.



సంప్రదాయ దుస్తులతో విద్యార్థులు

స్వర్ణభారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శిక్షణ: హరీశ్‌రావు


సిద్దిపేట, న్యూస్‌టుడే: స్వర్ణభారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు హైదరాబాద్‌లో వివిధ స్వయం ఉపాధి పథకాల్లో ఉచిత శిక్షణ ఇప్పించనున్నట్లు రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్ నుంచి గురువారం 'న్యూస్‌టుడే'తో చరవాణిలో మాట్లాడుతూ శిక్షణ సందర్భంగా ఉచిత భోజన వసతి కల్పిస్తామన్నారు. కుట్టు పనిలో ఐదు రోజులు, దుస్తుల తయారీ, బ్యూటీషియన్ కోర్సుల్లో 45 రోజులు, కంప్యూటర్, ప్లంబింగ్, ఎలక్ట్రికల్, హౌజ్‌వైరింగ్, ఏసీ, రిఫ్రిజిరేటర్, నాలుగు చక్రాల వాహనం, సీసీ టీవీ, ఆప్టికల్ ఫైబర్ కమ్యూనికేషన్ తదితరాల్లో 90 రోజుల పాటు, భారీ వాహనాల డ్రైవింగ్‌లో 40 రోజుల పాటు శిక్షణ ఇస్తామన్నారు. విద్యార్హత ఆధారంగా ఆయా కోర్సుల్లో శిక్షణకు అవకాశం కల్పిస్తామనీ, కొన్ని విభాగాల్లో 18-25 ఏళ్ల వయసు, మరికొన్ని విభాగాల్లో 18-35 ఏళ్ల వయసున్న వారు అర్హులన్నారు. ఆసక్తి ఉన్న వారు సిద్దిపేటలోని మంత్రి నివాసంలో ఈ నెల 10వ తేదీలోగా దరఖాస్తులు అందించాలని తెలిపారు.



హలో ఇంట్లో ఎవరైనా ఉన్నారా.. కాస్త తినడానికి ఏమైనా పెట్టండి



అంతవరకు ఇందులో నా గురించి రాసినట్లుంది.. చదివేస్తా.



గుమ్మంలో గృహిణి పెట్టిన అన్నాన్ని తింటున్న వానరం

తినడానికి పెడితేనే తిరుగుముఖం..

న్యూస్‌టుడే, చిన్నశంకరంపేట

చేతికి అందింది ఎత్తుకెళ్లడం, పాడు చేయడం, తినేయడం, అడ్డుకుంటే తిరగ బడటం వానరాల సహజ లక్షణం. ఇందుకు భిన్నంగా చిన్నశంకరంపేటలో రెండు వానరాలు బుద్ధిమంతుల్లా వ్యవహరిస్తూ స్థానికులను ఆకట్టుకుంటున్నాయి. పట్టణంలో రోజురోజుకూ కోతుల బెడద తీవ్రమైంది. దగ్గర వేసి ఉన్న ఇంటి తలుపులను సైతం తెరుచుకుని లోనికి ప్రవేశించి తినడానికి ఏది లభిస్తే దాన్ని పట్టుకుని పరుగులు తీయడం, అడ్డుపడితే బెదిరించి దర్జాగా భవనాలు, చెట్లపైకి ఎక్కి ఆరగించడం చేస్తున్నాయి. అలాంటి చర్యలకు భిన్నంగా రెండు కోతులు వ్యవహరిస్తున్న తీరు స్థానికులను అబ్బుర పరుస్తోంది.

ఏమైనా పెట్టేవరకు గడప వెలుపలే ఉంటాయట..

గురువారం ఇందుకు భిన్నంగా పట్టణంలోని ఓ ఇంటిముందు మధ్యాహ్నం రెండు కోతులు కూర్చున్నాయి. అరుపులతో ఇంట్లో వారిని వెలుపలకు వచ్చేలా చేశాయి. అప్పటి వరకు గుమ్మం వద్ద చేతికి అందిన కాగితాలను తిరగేశాయి. కాగితాల్లో రాసింది చదవినట్లుగా ఓ కోతి వ్యవహరించిన తీరు ఆకట్టుకుంది. కోతుల అరుపులను విన్న ఇంటి మహిళ, కొంచెం అన్నం తెచ్చి మరో కాగితంలో పెట్టగా, ఆవురావురుమని తినేసి వెళ్లిపోయిన తీరు వారిలో ఆశ్చర్యం నింపింది. సాధారణంగా ఈ రెండు కోతులు ఇంటి ముందుకు వచ్చి గడప వెలుపలే వేచి ఉండి అరుస్తాయని ఆ మహిళ తెలిపారు. తినడానికి ఏదైనా పెట్టేవరకు అక్కడే వేచి ఉంటాయని, ఇలా నెలలో ఒకటి రెండు సార్లు మాత్రమే ఇవి వస్తాయని ఆమె చెప్పారు.

జాతీయస్థాయిలో సత్తా చాటిన రాములు

నారాయణఖేడ్: జాతీయస్థాయిలో జరిగిన కిక్‌బాక్సింగ్ పోటీల్లో మండలంలోని సిర్గాపూర్‌కు చెందిన రాములు ప్రతిభచూపారు. ఈ మేరకు కిక్‌బాక్సింగ్‌లో డిప్లొమా ధ్రువపత్రాన్ని పోటీల నిర్వాహక సంస్థ జాతీయ ఉపాధ్యక్షులు మహిపాల్ చేతుల మీదుగా ఆయన అందుకున్నారు. గతనెల 23, 24 తేదీల్లో జాతీయస్థాయి కిక్‌బాక్సింగ్ పోటీలు హైదరాబాద్‌లో నిర్వహించారు. రాములు గతంలో సైతం అమృత్‌సర్‌లో నిర్వహించిన పోటీల్లో ప్రతిభను కనబరిచి ధ్రువపత్రం సాధించారు. ఇటీవల రాష్ట్ర స్థాయిలోనూ నిర్వహించిన పోటీల్లో ప్రథమస్థానంలో నిలిచారు. జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన రాములును పలువురు అభినందించారు.

నర్సాపూర్

దమ్ము చక్రాలతో వెళ్తే కేసు

హత్నూర: రోడ్లపైన దమ్ము చక్రాలతో వెళ్తే కేసులు నమోదు చేస్తామని ఎస్‌ఐ రాజేష్ నాయక్ హెచ్చరించారు. మండలంలో ప్రస్తుతం యాసంగి వరినాట్ల పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పొలాలను దుక్కి చేయడానికి పొలాలకు దమ్ము చక్రాలతో రోడ్లపై వెళ్లకూడదన్నారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుని, వాహనాలను జప్తు చేస్తామన్నారు.

చివరి మజిలీ ద్వారం..వైకుంఠధామం

❖ శ్మశానవాటికలపై దృష్టి సారించిన ప్రభుత్వం

❖ ఒక్కో యూనిట్‌కు రూ.10 లక్షల విడుదల

న్యూస్‌టుడే, శివ్వంపేట

మనిషి చివరి మజిలీ.. అంత్యక్రియలు. పార్థివ దేహానికి సంప్రదాయబద్ధంగా దహనసంస్కారాలు జరిగితేనే ఆత్మ శాంతి స్తుందంటారు. కానీ గ్రామాల్లో శ్మశానవాటికలు లేక అంత్యక్రియలకు ఇబ్బందిపడుతున్నారు. కొన్నిచోట్ల స్థలం లేదు. ఉన్న చోట ముళ్లపొదలున్నాయి. శ్మశానవాటికల సమస్య తీవ్రంగా ఉండటంతో ప్రభుత్వం ఈ సమస్యపై దృష్టి పెట్టింది. వీటికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ వైకుంఠధామాలను నిర్మిస్తోంది. భూములు లేక ఉన్న స్థలాన్నే అన్ని వర్గాలు ఉపయోగించుకోవాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో ఉపాధి హామీ ద్వారా శ్మశానవాటికల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. శ్మశానవాటిక ఆవరణలో భౌతికకాయాలకు ప్రశాంత వాతావరణంలో దహనసంస్కారాలు నిర్వహించేలా మార్గదర్శకాలను విడుదల చేసింది. ప్రభుత్వ భూములు కొరతగా ఉన్న గ్రామాల్లో దాతలు ముందుకు వస్తే వైకుంఠధామాల అభివృద్ధికి ముందడుగు పడుతుంది. శివ్వంపేట మండలంలోని చాలా గ్రామాల్లో పనులు చురుకుగా సాగుతున్నాయి. పలుచోట్ల పనులు పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న నేపథ్యంలో 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.



దొంతిలో ప్రారంభానికి సిద్ధంగా వైకుంఠధామం



నిర్మాణం పూర్తయిన దహనవాటికలు

ఐదు గ్రామాల్లో పూర్తయిన పనులు

శివ్వంపేట మండల పరిషత్తు పరిధిలో 24 గ్రామపంచాయతీలున్నాయి. 19 గ్రామాలలో నిధులు మంజూరయ్యాయి. పలు గ్రామాలలో స్థలాలు సేకరించారు. దొంతి, పర్కిబండ, పోతారం, శభాష్‌పల్లి, చండిలో వైకుంఠధామాల నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఇవి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. మరికొన్ని గ్రామాల్లో పనులు వివిధ స్థాయిలో కొనసాగుతున్నాయి.

ఉపాధి హామీ పథకం ద్వారా

శ్మశానవాటికల్లో కనీస వసతులు కల్పించడానికి మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వం ఒక్కో యూనిట్‌కు రూ.10లక్షల నిధులు విడుదల చేసింది. స్థలంలో ఉన్న పొదలను తొలగించేందుకు, అంత్యక్రియల ఇతర కార్యక్రమాల నిర్వహణ కోసం, వసతులకు ఈ నిధులు వినియోగించాలి. వీటితో రెండు దహన వాటికలు, కార్యాలయం గది, బంధువుల కోసం షెడ్డు, స్త్రీ, పురుషులకు ప్రత్యేక శౌచాలయాలు, నీళ్ల ట్యాంకు, సౌర విద్యుత్తు దీపాలంకరణ, వైకుంఠధామానికి స్వాగత తోరణం తదితర పనులు చేపట్టారు.

అడ్డంకిగా మారిన స్థల సమస్య

మండలంలోని కొన్ని గ్రామాలలో సరైన స్థలం లేదు. భూ సమస్యతో ఇక్కడ పనులు ప్రారంభించలేదు. మరికొన్ని చోట్ల శ్మశానవాటిక స్థలాల కొరత ఉంది. కబ్జాకు గురవుతున్నాయి. శివ్వంపేట, కొత్తపేట, అల్లీపూర్, పిల్లుట్ల, సికింద్లాపూర్ గ్రామాలలో స్థల సమస్య ఉంది. ప్రతి గ్రామంలో శ్మశానవాటికలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని మండల ప్రజలు కోరుతున్నారు. స్థలాల సేకరణను బట్టి పనులు చేపట్టామని ఉపాధి హామీ ఏపీవో పుణ్యాదాస్ చెబుతున్నారు.

ఉపాధి హామీ సిబ్బంది చర్యలు చేపట్టారు

– కల్లూరి హరికృష్ణ, ఎంపీపీ, శివ్వంపేట



కొన్ని గ్రామాల్లో ఇప్పటికే వైకుంఠధామ నిర్మాణాలు పూర్తయ్యాయి. ఉపాధి హామీ సిబ్బంది పనులు చురుకుగా సాగించేలా చర్యలు చేపట్టారు. నాలుగు గ్రామాలలో పనులు ప్రారంభించాల్సి ఉంది. 14 గ్రామాలలో పనులు కొనసాగుతున్నాయి.

ప్రహరీ మంజూరు చేయాలి

– కొండోజి వినోద, సర్పంచి, చండి



చండి గ్రామంలో వైకుంఠధామం నిర్మాణ పనులు పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉంది. కానీ వైకుంఠధామం చుట్టూ ప్రహరీకి ప్రభుత్వం అదనపు నిధులు మంజూరు చేస్తే మరింత సౌకర్యంగా ఉంటుంది. దీన్ని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తాం. వైకుంఠధామాల అవసరం ప్రజలకు చాలా ఉంది.

స్థలం దొరికితే వెంటనే చర్యలు

– నవీన్‌కుమార్, ఎంపీడీవో



వైకుంఠధామం పనులు చురుకుగా సాగుతున్నాయి. పలు గ్రామాల్లో స్థల సమస్య ఉంది. స్థలం దొరికిన వెంటనే పనులు చేపట్టేందుకు చర్యలు చేపడతాం. కొన్నిచోట్ల శ్మశానవాటికలు పూర్తి కాగా మరికొన్ని చోట్ల వివిధ స్థాయిలో పనులు కొనసాగుతున్నాయి.

చోరీలపై గ్రామాల్లో అవగాహన



స్థానికులతో నిద్రిస్తున్న పోలీసులు

కొల్చారం: రాత్రి వేళల్లో చోరీలు జరుగుతుండడంతో కొల్చారం పోలీసులు అప్రమత్తమై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. బుధవారం రాత్రి మండల పరిధిలోని రాంపూర్‌లో దొంగతనాలు జరుగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ గస్తీదళం ఏర్పాటు చేసి యువకులు, పౌరులు రాత్రివేళల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ వెంకయ్య, కానిస్టేబుళ్లు మహేందర్, అశ్వక్, నర్సింలు గౌడ్, సర్పంచి యాదగిరి, గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.

ఉద్యానం ఏర్పాటుకు కృషి



కొడిపల్లిలో పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

కౌడిపల్లి: మినీట్యాంకు బండ పక్కనే రెండు ఎకరాల్లో ఉద్యానం ఏర్పాటు చేస్తామని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తెలిపారు. గురువారం కౌడిపల్లి గ్రామ శివారులోని పెద్ద చెరువు మినీట్యాంకు బండ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ చెరువు అలుగుకు సమీపంలో ఉద్యానం ఏర్పాటు చేస్తామన్నారు. పాదచారుల కోసం ప్రత్యేకంగా దారిని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. చెరువుకట్టపై చేపట్టవలసిన పనుల గురించి అక్కడే ఉన్న నాణ్యత విభాగం ఏఈ చాందీరామ్‌తో మాట్లాడారు. గ్రామ ఉపసర్పంచి వెంకటేశ్వర్‌రెడ్డి, తెరాస మండల అధ్యక్షుడు శివాజనేయులు, ముఖ్య నాయకులు నర్సింహారెడ్డి, కాంతారావు, కిషన్ తదితరులు ఉన్నారు. అనంతరం మండల పరిధిలోని బుజిరంపేట గ్రామ పంచాయతీ మనంతయపల్లి తండాకు చెందిన ముఖ్యనాయకుడు సూర్యానాయక్ మృతిచెందడంతో బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. మండల రైతు సమన్వయకర్త రామాగౌడ్ ఉన్నారు.

విద్యుత్తు తీగలు తగిలి ఎడ్ల బండి దగ్ధం

హత్నూర: గడ్డి తీసుకెళ్తున్న ఎడ్ల బండి కాలిపోయిన సంఘటన దౌల్తాబాద్ గ్రామ శివారులో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. మంగాపూర్ గ్రామానికి చెందిన రైతు మాదారం శ్రీనివాస్ తన పశువుల కోసం దౌల్తాబాద్‌లో పశుగ్రాసాన్ని వేసుకుని గ్రామానికి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గ్రామ శివారులో కిందికి వేలాడుతున్న విద్యుత్తు తీగలు గ్రాసానికి తగిలి మంటలు వ్యాపించాయి. దీంతో రైతు అప్రమత్తమై ఎడ్లను బండి నుంచి వేరు చేయడంతో మంటల్లో గ్రాసం, బండి పూర్తిగా కాలిపోయాయి. ఈ విషయాన్ని రెవెన్యూ, పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఎరువుల నమూనాల సేకరణ

వెల్దుర్తి: నాణ్యత పరీక్షల్లో భాగంగా గురువారం వెల్దుర్తి మండలంలోని ఎరువుల దుకాణాల్లో వ్యవసాయశాఖ మండల అధికారి రాజనారాయణ నమూనాలు సేకరించారు. యూరియా, 20:20:0:13, పొటాష్ ఎరువుల నమూనాలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సేకరించామన్నారు. సేకరించిన నమూనాలను పరీక్షల నిమిత్తం ఫర్టిలైజర్స్ కోడింగ్ కేంద్రం హైదరాబాద్‌లోని మలక్‌పేట కార్యాలయానికి పంపిస్తామన్నారు. 1985 ఫర్టిలైజర్స్ కంట్రోల్ ఆర్డర్ నిర్దేశించిన ప్రకారం ఎరువుల నాణ్యత ప్రమాణాల మేరకు ఉండాలని తెలిపారు. ఎరువుల్లో నత్రజని, భాస్వరం, పొటాష్ ప్రమాణాల మేరకు ఉన్నది లేనిది పరీక్షించనున్నట్లు చెప్పారు. రైతులు స్థానికంగా గుర్తింపు ఉన్న ఎరువుల దుకాణాల్లోనే కొనుగోలు చేయాలని, వేలి ముద్రలు, ఆధార్ నంబర్ నమోదు చేసి, రసీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. వాహనాల్లో వచ్చి విక్రయించేవారి వద్ద ఎట్టిపరిస్థితిలో ఎరువులు కొనుగోలు చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరణ



కౌడిపల్లిలో కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ

కౌడిపల్లి: ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) ఆధ్వర్యంలో గురువారం కౌడిపల్లి మండల వనరుల కేంద్రం వద్ద మండల పరిషత్ అధ్యక్షురాలు చిలుముల పద్మ, మండల విద్యాధికారి చంద్రశేఖర్ కాలమానిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, కార్యదర్శి గుండయ్య, కోశాధికారి కృష్ణ, సీనియర్ ఉపాధ్యాయుడు పరీద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెపై జిల్లా సదస్సు నేడు

శివ్వంపేట: ఈనెల 17న స్కీం వర్కర్ల దేశవ్యాప్త సమ్మెపై నేడు మెదక్‌లోని కేవల్ కిషన్ భవన్‌లో జిల్లా స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహేందర్‌రెడ్డి తెలిపారు. సీఐటీయూ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

సంఘం బలోపేతానికి కృషి



నియామక పత్రం అందజేస్తున్న వినోద్‌కుమార్‌నాయక్

కౌడిపల్లి: గిరిజన విద్యార్థి సంఘం కౌడిపల్లి మండల అధ్యక్షుడిగా మహ్మద్‌నగర్ గ్రామ పంచాయతీ సోంలాతండాకు చెందిన లక్ష్మణ్‌నాయక్‌ను నియమించినట్లుగా తెలుగు గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు వినోద్‌కుమార్‌నాయక్ తెలిపారు. గురువారం కౌడిపల్లి మండల కేంద్రంలోని నియామకానికి సంబంధించిన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్‌నాయక్ మాట్లాడుతూ తెలుగులోని అన్ని మండలాల్లో గిరిజన విద్యార్థి సంఘాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు. సంఘం నాయకులు శంకర్, గేమ్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట: టీవీఎస్ ఎమ్మార్పీఎస్ శివ్వంపేట మండల అధ్యక్షుడిగా ఉసిరికపల్లి గ్రామానికి చెందిన కుందనపల్లి సహదేవ్ ఎన్నికయ్యారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ ఆధ్వర్యంలో మెదక్‌లో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా యువసేన అధ్యక్షుడు హరిప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా సహదేవ్ మాట్లాడుతూ టీవీఎస్ ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.



ప్రత్యేక అలంకరణలో..

మండలంలోని గొల్లపల్లి గ్రామంలో వెలిసిన కేతకి భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ఉత్సవాలు ఘనంగా జరిగాయి. నిర్వాహకులు ఆలయ నిర్మాణదాత, రాష్ట్ర గౌడసంఘం ఉపాధ్యక్షుడు వాల్గాస్ రాధామల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో రుద్రయాగం చేపట్టారు. అనంతరం కనులపండువగా రథోత్సవం నిర్వహించారు.

– నర్సాపూర్ రూరల్



యాగంలో పాల్గొన్న నిర్వాహకులు

నర్సాపూర్

వసతిగృహం పనుల పరిశీలన

నర్సాపూర్: నర్సాపూర్‌లోని బీసీ బాలుర వసతిగృహంలో మరమ్మతు పనులను మండల ఏఈ స్వామిదాసు గురువారం పరిశీలించారు. రూ.2.5 లక్షలతో వసతిగృహంలో విద్యార్థుల సౌకర్యార్థం 16 శౌచాలయాల నిర్మాణం, బండలు వేయడం, తలుపులు బిగించడం, వంటగదికి రేకులు వంటి పనులు చేపడతున్నారు. రంగులు కూడా వేస్తుండగా పలు సూచనలు చేశారు.

భవనాలు నిరుపయోగం.. ప్రజాధనం వృథా..

✻ ఇతర శాఖలకు కేటాయిస్తే ప్రయోజనం ✻ నిధులు బూడిదలో పోసిన పన్నీరు

న్యూస్‌టుడే, హత్నూర

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయాంలో 2014 సంవత్సరంలో గృహ నిర్మాణ శాఖ అధికారులు సౌకర్యం కోసం మండల కేంద్రాలల్లో లక్షల వ్యయంతో నిర్మించిన సాంకేతిక పరిజ్ఞాన నమూనా భవనాలు అలంకార ప్రాయంగా మారాయి. ప్రారంభ సమయంలో కొద్ది రోజుల పాటు కార్యకలాపాల నిర్వహణకు ఉపయోగపడ్డాయి. ఆధునిక పద్ధతుల్లో నిర్మించిన భవనంలో సకల సదుపాయాలతో కూడిన విశాలమైన హాలు, వరండా ఏర్పాటు చేశారు. మూత్రశాలలు, మరుగుదొడ్లు, నీటి వసతి కల్పించారు. ఒక్కో భవనానికి రూ. లక్షలు ఖర్చు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తెరాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గృహ నిర్మాణ శాఖను శాశ్వతంగా రద్దు చేసి సిబ్బందిని ఇతర శాఖల్లోకి మార్చేసింది. దీంతో అప్పటి నుంచి సకల వసతులతో కూడిన భవనాలు నిరుపయోగంగా మారాయి. నిర్మాణాలకు వెచ్చించిన లక్షల నిధులు బూడిదలో పోసిన పన్నీరయ్యాయి. వృథాగా మారిన ఈ భవనాలను ఉపయోగంలోకి తేవాలని పలువురు కోరుతున్నారు.



హత్నూరలో నిరుపయోగంగా భవనం



వెల్దుర్తిలో అలంకారప్రాయంగా...



కొల్చారంలో గృహ నిర్మాణ భవనం

హత్నూర: ఎంపీపీ కార్యాలయం పక్కన నిర్మించిన గృహ నిర్మాణ శాఖ భవనం వృథాగా మారింది. కొద్ది రోజుల పాటు సేవలందించిన భవనం నాలుగేళ్లుగా నిరుపయోగంగా ఉంది. పక్కనే ఉన్న వ్యవసాయ కార్యాలయం భవనం పూర్తిగా శిథిలమై ప్రమాదకరంగా మారింది. సిబ్బంది అందులో ఉండటానికి భయపడుతున్నారు. నిరుపయోగంగా ఉన్న భవనాన్ని తమకు కేటాయించాలని ప్రజాప్రతినిధుల్ని, అధికారుల్ని కోరుతున్న పట్టించుకోవడం లేదని ఆ శాఖ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వెల్దుర్తి: వెల్దుర్తి మండల పరిషత్ కార్యాలయం మొదటి అంతస్తులో నిర్మించిన గృహ నిర్మాణ శాఖ సాంకేతిక పరిజ్ఞాన నమూనా భవనం చాలా కాలంగా నిరుపయోగంగా మారింది. విశాలమైన గదులు, సరైన సౌకర్యాలతో కూడిన ఆధునాతన పద్ధతిలో నిర్మించి భవనం ఎందుకూ పనికి రాకుండా పోయింది. ప్రారంభించినప్పటి నుంచి భవనం నిరుపయోగంగా ఉంది. ఏ ఒక్కరోజు కూడా అధికారులు అందులో విధులు నిర్వహించిన పాపాన పోలేదు. దీంతో నిధులు బూడిదలో పోసిన పన్నీరయ్యాయి. సొంత భవన సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్న పంచాయతీరాజ్ శాఖ అధికారులకు కేటాయించాలని పలువురు పేర్కొంటున్నారు.

కొల్చారం: గృహ నిర్మాణ శాఖ భవనాన్ని వ్యవసాయ శాఖ అధికారులు ఉపయోగించుకుంటున్నారు. వ్యవసాయ కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో ఆశాఖ అధికారులు చాలా రోజులుగా నిరుపయోగంగా ఉన్న భవనాన్ని తమకు కేటాయించాలని ఉన్నతాధికారులకు విన్నవించుకున్నారు. సిబ్బంది పడుతున్న ఇబ్బందుల్ని దృష్టి పెట్టుకుని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి వృథాగా మారిన భవనాన్ని వ్యవసాయ కార్యాలయానికి కేటాయించడంతో అధికారులు, రైతులకు ఉపయుక్తంగా మారింది.

నర్సాపూర్ రూరల్: నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్‌లో గృహ నిర్మాణ భవనం ఆర్డీవో కార్యాలయానికి ఉపయోగపడుతోంది. జిల్లా పునర్విభజన ప్రక్రియలో భాగంగా నర్సాపూర్ రెవెన్యూ డివిజన్‌గా ఏర్పడింది. సొంత భవనం లేక అధికారులు చాలా రోజులుగా కార్యాలయం నిర్వహించుకోవటానికి అనేక ఇబ్బందులు పడ్డారు. నిర్మించినప్పటి నుంచి వృథాగా ఉన్న గృహ నిర్మాణ భవనాన్ని ఆర్డీవో కార్యాలయం భవనంగా మార్చేశారు. రెండేళ్ల నుంచి ఆర్డీవో కార్యకలాపాలు అందులోనే కొనసాగుతున్నాయి.

కౌడిపల్లి: మూడేళ్లుగా నిరుపయోగంగా మారడంతో భవనం పూర్తిగా దుమ్ముపట్టింది. ప్రారంభించిన తర్వాత ఏడాది పాటు గృహ నిర్మాణ శాఖ అధికారులు ఉపయోగించుకున్నారు. ఆ తర్వాత శాఖను పూర్తిగా ఎత్తి వేయడంతో వృథాగా మారింది. తలుపులకు వేసిన తాళం వేసినట్లుగానే ఉంది. వసతి లేక ఇబ్బందులు పడుతున్న ఇతర శాఖలకు కేటాయిస్తే శాశ్వత ప్రయోజనం చేకూరుతుందని పేర్కొంటున్నారు.

సంఘాల నిర్వహణలో వీవోఏలే కీలకం



సమావేశంలో పాల్గొన్న వీవోఏలు

హత్నూర: స్వయం సహాయక సంఘాల నిర్వహణలో వీవోఏల పాత్ర కీలకమని డీపీఎం బాలరాజ్ అన్నారు. హత్నూర ఐకేపీ కార్యాలయంలో గురువారం సాయంత్రం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ప్రసంగించారు. గ్రామ స్థాయిలో పొదుపు సంఘాల పుస్తక నిర్వహణ సక్రమంగా చేపట్టాలని సూచించారు. సంఘం సభ్యుల లావాదేవీలను ఎప్పటికప్పుడు పుస్తకాలలో నమోదు చేయించాలని సూచించారు. స్త్రీ నిధి, బ్యాంకుల ద్వారా వచ్చే రుణాలను తిరిగి సక్రమంగా వసూలు చేయాలని తెలిపారు. ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం యాదయ్య, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష అట్టల పంపిణీ



అట్టలను పంపిణీ చేస్తున్న అశోక్‌గౌడ్

నర్సాపూర్: భారత వైమానికదళ అకాడమీలో విధులు నిర్వర్తిస్తూ ఆకస్మికంగా మృతి చెందిన నర్సాపూర్‌వాసి మ్యాదరి నవీన్‌కాంత్ జ్ఞాపకార్థం స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లోని పదోతరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలను తెరాస జిల్లా నాయకుడు అశోక్‌గౌడ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. గురువారం నవీన్‌కాంత్ ద్వితీయ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌గౌడ్ మాట్లాడుతూ.. నవీన్‌కాంత్‌ను ఆదర్శంగా తీసుకొని యువకులు దేశభక్తి పెంపొందించుకోవాలన్నారు. తల్లిదండ్రులు నాగమ్మ, యాదగిరి, సోదరుడు వినయ్, పట్టణ అధ్యక్షుడు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

గంగాయిపల్లిలో ముగిసిన ఉర్సు ఉత్సవాలు



భజనలో పాల్గొన్న భక్తులు

గంగాయిపల్లి, శివ్వంపేట, న్యూస్‌టుడే: మండలంలోని గంగాయిపల్లిలో ఫాజిల్ నగర్ అప్పగారి దర్గాలో 36వ వార్షికోత్సవాలు (ఉర్సు) గురువారం ముగిశాయి. ప్రతిఏటా మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు నిర్వహించడం సంప్రదాయంగా కొనసాగుతోంది. ఉత్సవాల్లో భాగంగా వేదాంత హారతి, ఖురాన్ పఠనం, ఖవ్వాలి భజనలు, అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. సిద్దిపేట పీఠాధిపతి హకీం షరీఫ్, సిద్దిపేట ఫాజిల్ అప్పగారి ఆశ్రమ భక్తులు, వట్టిపల్లి కాజా ఆశ్రమ భక్తులు ఉత్సవాల్లో పాల్గొన్నారు. నిర్వాహకులు నసిరోద్దీన్, నర్సింలు, షిష్టి ఆధ్వర్యంలో ఉత్సవాలు జరిగాయి.

6, 7 తేదీల్లో రాజకీయ శిక్షణా తరగతులు

శివ్వంపేట, న్యూస్‌టుడే: టీఎస్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 6, 7 తేదీల్లో నాగార్జున సాగర్‌లో రాజకీయ శిక్షణా తరగతులు జరగనున్నాయని జిల్లా ఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షుడు బాలసాయి హరిప్రసాద్, శివ్వంపేట మండల అధ్యక్షుడు సహదేవ్ తెలిపారు. గురువారం శిక్షణ తరగతుల గోడపత్రికలను మండలకేంద్రంలో విడుదల చేశారు.

ఎర్రోళ్ల శ్రీనివాస్ నియామకంపై హర్షం

నర్సాపూర్ రూరల్, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను నియమించడంపై హోళి యదాసరి హక్కుల పోరాట సమితి రాష్ట్ర సీనియర్ నాయకుడు శాఖమూరి యాదగిరి హర్షం వ్యక్తం చేశారు. కమిషన్ సభ్యులుగా సుంకపాక దేవయ్య, బోయిళ్ల విద్యాసాగర్, రాంబాల్ నాయక్, కుర్సం నీలాదేవి, చిలకమర్రి నర్సింహాంలను నియమించడంపై ఆ సంఘ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు శాఖమూరి వెంకటేశం, శాఖమూరి జగన్, గుంటిగోపి తదితరులు కృతజ్ఞతలు తెలిపిన వారిలో ఉన్నారు.

ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎంపీడీవో

హత్నూర: గ్రామీణ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ వైద్య సేవలందించాలని వైద్య సిబ్బందికి ఎంపీడీవో ప్రమీలానాయక్ సూచించారు. హత్నూర మండలం దౌల్తాబాద్, చింతల్‌చెరు, హత్నూరలో గురువారం వైద్య శిబిరాలు నిర్వహించారు. చింతల్‌చెరులో జరిగిన వైద్యశిబిరాన్ని సందర్శించిన ఎంపీడీవో బీపీ పరీక్ష చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైద్య సిబ్బంది తరుచూ గ్రామాలను సందర్శిస్తూ ప్రజలకు సంపూర్ణ వైద్య సేవలందించాలన్నారు. వైద్యులు విద్యాధరణి, నేత్రావతి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రతి మండలానికి రూ.20లక్షలు

కొల్చారం: ప్రతి మండలానికి రూ.20 లక్షల అభివృద్ధి నిధులను జడ్పీటీసీల ద్వారా వినియోగించేలా త్వరలో కేటాయింపులు చేస్తామని జిల్లాపరిషత్తు సీఈవో రవి అన్నారు. గురువారం స్థానిక మండల పరషత్తు కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల రికార్డులను పరిశీలించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి యూనిట్ పుస్తకాన్ని పరిశీలించారు. లబ్ధిదారులకు ఆసరా పింఛన్ల పంపిణీపై ఎంపీడీవోను అడిగి తెలుసుకున్నారు.

అసంక్రమిత వ్యాధుల నివారణకు చర్యలు



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నర్సాపూర్: అసంక్రమిత వ్యాధులను గుర్తించేందుకు నర్సాపూర్‌లోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రెడ్డిపల్లి పీహెచ్‌సి వైద్యులు విజయ్‌కుమార్ దీన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాత నియంత్రణ కార్యక్రమంలో భాగంగా దీన్ని చేపట్టామని చెప్పారు. 30 ఏళ్లు పైబడిన వారందరూ ఈ పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో నర్సాపూర్ సర్పంచి రమణారావు, తెరాస నాయకులు అశోక్‌గౌడ్, భిక్షపతి, రాకేశ్ గౌడ్, పంచాయతీ సభ్యుడు ఆంజనేయులుగౌడ్, భాజపా నాయకుడు శంకర్ తదితరులున్నారు.

నర్సాపూర్ రూరల్: గ్రామంలోని ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఎంపీహెచ్‌ఈవో రాజయ్య అన్నారు. మండలంలోని పెద్దచింతకుంటలో అసంక్రమిత వ్యాధులపై వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తపరీక్ష, రక్తపోటు, మధుమేహం వ్యాధుల పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ గంగాధర్, ఏఎన్ఎం మౌనిక, స్వరూప, శోభారాణి తదితరులున్నారు.



గ్రామస్థులకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

చిలప్‌చెడ్: అసంక్రమిత వ్యాధులపై తగిన జాగ్రత్తలు తీసుకోవడం శ్రేయస్కరమని ఉమ్మడి కౌడిపల్లి ఆరోగ్య పర్యవేక్షకురాలు మార్తా అన్నారు. మండలంలోని సోమక్కపేటలో గురువారం వివిధ రకాల రోగరుగ్మతలపై ఆమె ఆధ్వర్యంలో గ్రామస్థులు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 30 నుంచి 60 ఏళ్ల వయసున్న వారికి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, రక్తపోటు వంటి వ్యాధుల పరీక్షలను చేశామన్నారు. మరో రెండు రోజుల పాటు ఈ శిబిరం కొనసాగుతుందన్నారు. అందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి లక్ష్మణ్, ఆరోగ్యకర్తలు అనిత, మాదురి, పెంటమ్మ, పద్మ, సుజాత, శ్రీలత, గ్రామస్థులు శ్రీహరి, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.